ఆంధ్రజ్యోతి 20

అమరావతి ★★★★★ విజయవాడ

www.andhrajyothy.com | గురువారం 17 ఆగస్టు 2017 | Vijayawada

మన పోలీసు సామర్థ్యం

భేష్...



● ఏపీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ భవన సముదాయ ప్రారంభంలో సీఎం చంద్రబాబు

మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌లో అత్యంత ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన ఏపీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ భవన సముదాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ నవ్యాంధ్ర పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌ను అద్భుతంగా, చూడముచ్చటైన రీతిలో నిర్మించారని, రాజధాని అమరావతిలో ఏర్పాటుకానున్న మిగతా ప్రభుత్వ శాఖల కార్యాలయాలను కూడా ఇదే రీతిలో నిర్మించాలని ఆకాంక్షించారు. మరోవైపు రాజధాని ప్రాంతంలోని యర్రబాలెం గ్రామంలో ఇండో-యూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెడిసిటీకి భూమి పూజ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజయవాడ నుంచి రిమోట్ కంట్రోల్‌తో నిర్వహించారు.

6



● తెంపల్లిలో తల్లీకొడుకుల హత్య

● పడగ విప్పిన పాతకక్షలు

గ్రామోత్సవంలో విషాదం

ఆంధ్రజ్యోతి, విజయవాడ/గన్నవరం

55 ఎకరాల పొలం రెండు కుటుంబాల మధ్య వైరాన్ని పెంచింది. ఓ అనుమానం పగను పెంచింది. ఏళ్ల తరబడి సాగుతున్న వివాదం ఓ కుటుంబంలో రెండు నిండు ప్రాణాలను బలిగొంది. హుషారుగా ఆటపాటలతో సాగుతున్న గ్రామోత్సవంలో ఒక్కసారిగా అలజడి రేగింది. గన్నవరం మండలం తెంపల్లికి చెందిన పాల వ్యాపారి, వ్యవసాయదారుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు తండ్రి నాగేశ్వరరావుకు కోటేశ్వరరావు, వడ్డీకాసులు అనే ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. వీరికి గ్రామంలో 55 ఎకరాల పొలం ఉంది. దీన్ని ఈ ముగ్గురూ వాటాలు వేసుకోవాల్సి ఉంది. తగాదాల కారణంగా ఇది కోర్టులో ఉంది. ఇదే

- మిగతా 3లో...

గరుడ కష్టం..!

● సగానికి సగం హీనం...

ఆర్టీసీ అమ్ముల పొదిలోని అస్త్రాల్లో నమ్మకమైనవి అవి. భారీ మార్జిన్‌ను మిగిల్చి పెట్టే కల్పతరువులు.. సంస్థను నిలబెట్టడంలో వాటికి సాటిలేదు. కానీ, ఏం ప్రయోజనం? ప్రయాణిలకు మాత్రం అవి అసౌకర్యంగా మారుతున్నాయి. ఆదాయమే పరమావధిగా భావిస్తున్నారో ఏమో తెలియదు కానీ, ప్రయాణికులకు సౌకర్యవంతమైన బస్సులను అందించే విషయంలో ఏపీఎస్ఆర్టీసీ వెనుకబాటులోనే ఉంది. ప్రైవేటు పోటీని తట్టుకోవటానికి, సంస్థాగతంగా బలోపేతం చెందటానికి కొత్త బస్సుల అవసరాన్ని ఆర్టీసీ ఎందుకు గుర్తించటం లేదో అర్థం కావటం లేదు.

- వివరాలు 2లో...

- కాలం తీరిన బస్సులతో ఆర్టీసీ వ్యాపారం
- పాతవి తుక్కు... కొత్తవాటిలో సాంకేతిక సమస్యలు
- ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం
- ఆదాయం జాస్తి.. సౌకర్యాలు నాస్తి



గ్రూప్-1 పరీక్షలకు సర్వం సిద్ధం

● నేటి నుంచి ఆరు రోజుల పాటు..

- వివరాలు 8వ పేజీలో...

గరుడ కష్టం..!

- సగానికి సగం హీనం..
- కాలం తీరిన బస్సులతో ఆర్టీసీ వ్యాపారం
- పాతవి తుక్కు.. కొత్తవాటిలో సాంకేతిక సమస్యలు
- ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం
- ఆదాయం జాస్తి.. సౌకర్యాలు నాస్తి



(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

రాజధానికి ప్రధాన రవాణా కేంద్రం అయిన విజయవాడ నుంచి నడిచే ఆర్టీసీ 'గరుడ' శ్రేణి బస్సులు దైన్య స్థితిలో ఉన్నాయి. ఇప్పటికే కాలం తీరినవి, కాలం తీరటానికి సిద్ధంగా ఉన్నవి డజను బస్సులు ఉన్నాయి. ఈ బస్సుల్లోకి ఎక్కిన ప్రయాణికుడు అత్యధిక రేటు పెట్టి టికెట్ కొనుగోలు చేసిన ఆనందం క్షణం కూడా నిలవదు. దూర ప్రాంతాలకు ప్రయాణించే వారు బస్సు ఆహ్లాదంగా ఉండాలని కోరుకుంటారు. గరుడ బస్సులు దీనికి భిన్నంగా ఉంటున్నాయి. సీటింగ్ వ్యవస్థ బాగా పాడైపోవటంతో కూర్చోవటానికి సౌకర్యంగా ఉండటం లేదు. ఏసీ సదుపాయం అంతంత మాత్రమే. కొన్ని బస్సుల్లో పైన టాప్‌లో వైర్లు వేలాడుతూ కనిపిస్తాయి. కనీసం చార్జింగ్ పెట్టుకునే వ్యవస్థ కూడా పని చేయదు. లోపల కళావిహీనంగా ఉండటం, పారిశుధ్యం లోపంపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి. కాలం తీరినవి, తీరటానికి సిద్ధంగా ఉన్న బస్సులు కావటం చేత ఒకప్పుడు ఉన్నట్టుగా ఇంజిన్ స్థాయి కూడా ఉండదు. కుదుపుల్లేని ప్రయాణం కూడా గగనమే. ఇంటీరియర్ చెడిపోయి, ఎలక్ట్రానిక్ బోర్డులు పనిచేయక, సీటింగ్ వెనుక వాటర్ బాటిల్స్ పెట్టుకునే వెసులుబాట్లు లేక ఎన్నో రకాల ఇబ్బందులను ప్రయాణికులు ఎదుర్కొంటున్నారు. ఓవరాల్‌గా చూస్తే ఖరీదైన టిక్కెట్టుకు తగిన విధంగా గరుడ బస్సులు లేవన్నది ప్రయాణికుల ఫిర్యాదు.

● 'గరుడ'లో సాంకేతిక సమస్యలు

ఆర్టీసీ గరుడ శ్రేణిలో ఓల్వో, సెరిటా, ఇసూజూ, కరోనా కంపెనీలకు చెందిన బస్సులు ఉన్నాయి. ఓల్వో, సెరిటాలకు సంబంధించిన బస్సులు సాంకేతికంగా పెద్దగా ఆర్టీసీకి సమస్యాత్మకంగా లేకపోయినా.. ఆ తర్వాత వచ్చిన ఇసూజూ కంపెనీ బస్సుల్లో మాత్రం సాంకేతిక సమస్యలు వచ్చాయి. వీటిని ఎందుకు కొనుగోలు చేశామా అని ఆ తర్వాత ఆర్టీసీ అధికారులు మదన పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇటీవల కొత్తగా ఆర్టీసీ కొనుగోలు చేసిన కరోనా బస్సులు కూడా తరచూ సాంకేతిక సమస్యలను కలిగిస్తున్నాయి. బస్సుల్లో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతుండటం వల్ల అవి ఆగిపోవటంతో ప్రయాణికులకు అసౌకర్యంగా ఉంటోంది. గరుడ శ్రేణిలో హై ఎండ్ బస్సులను నడపాల్సి ఉంటుంది. ద్వితీయ శ్రేణిలో ఉండే కరోనా బస్సులను ఏసీ పేరు చెప్పి అంతే రేటు వసూలు చేయటం కూడా ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తోంది.

● సగానికి సగం డొక్కు బస్సులే !

ఆర్టీసీ అమ్ముల పొదిలోకి 'గరుడ' వచ్చి పది సంవత్సరాలు దాటింది. నాడు విజయవాడ సిటీ డివిజన్ పరిధిలో గరుడ శ్రేణి బస్సులను ప్రవేశపెట్టారు. అప్పట్లో ఓల్వో కంపెనీకి చెందిన బస్సులను ఆర్టీసీ కొనుగోలు చేసింది. గరుడ బస్సులు భారీ మార్జిన్‌ను తెచ్చి పెడుతుండటంతో.. క్రమేణా వీటిని పెంచుకుంటూ వస్తున్నారు. ప్రస్తుతం విజయవాడ సిటీ డివిజన్‌లో 32 గరుడ బస్సులు ఉన్నాయి. వీటిని 21 షెడ్యూల్స్‌గా నడుపుతున్నారు. మిగిలినవి స్పేర్‌లో ఉంటాయి. వాటిని రొటేషన్‌గా తిప్పుతుంటారు. మొత్తం మీద అన్ని బస్సులూ రోడ్డు మీదకు వస్తుంటాయి. ప్రస్తుతం ఉన్న మొత్తం 32 బస్సుల్లో 15 బస్సులు ఇటీవల కొత్తగా కొనుగోలు చేసినవి ఉన్నాయి. మిగిలినవన్నీ డొక్కు బస్సులే.

● చాలీచాలని బస్సులతో కాలక్షేపం :

గరుడ శ్రేణి బస్సులు ఆర్టీసీకి కల్పతరువు. విజయవాడ సిటీ డివిజన్ నుంచి గరుడ బస్సులు హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై, బెంగళూరు, తిరుపతి తదితర దూర ప్రాంతాలకు నడుస్తున్నాయి. ఈ బస్సుల్లో సగటు 80 శాతం ఆక్యుపెన్సీ నమోదవుతోంది. అంటే ఆర్టీసీకి భారీగా మార్జిన్ మిగులుతున్నట్టే లెక్క. ఇంతటి ఆదాయం ఉన్న బస్సులను మరిన్ని ప్రవేశపెట్టడం వల్ల సంస్థాగతంగా లాభాలు సాధించటం సాధ్యమవుతుంది. ప్రస్తుత అవసరాలను చూస్తే విజయవాడ నుంచి దూర ప్రాంతాలకు ప్రైవేటు బస్సులు 100 వరకు వెళుతున్నాయి. ఈ లెక్కన ప్రైవేటు పోటీని ఎదుర్కోవాలన్నా.. సంస్థాగతంగా మరింత సమర్థవంతంగా ముందుకు వెళ్ళాలన్నా మరో 70, 80 గరుడ స్థాయి బస్సులనైనా ఆర్టీసీ సమకూర్చుకోవాల్సిన అవసరం ఉంది. ఈ శ్రేణిని మినహాయిస్తే.. గరుడ ప్లస్ శ్రేణిలో ఎనిమిది బెంజ్ కంపెనీ బస్సులు తిరుగుతున్నాయి. వీటి విషయంలో వంక పెట్టే పరిస్థితి లేదు. అమరావతి శ్రేణిలో స్కానియా కంపెనీకి చెందిన 15 బస్సులు తిరుగుతున్నాయి. వీటి విషయంలో కూడా అభ్యంతరం పెట్టే అవకాశం లేదు. వెన్నెల స్లీపర్‌కు సంబంధించి ఏడు బస్సులు సౌకర్యవంతంగా ఉన్నాయి. ఎటొచ్చీ గరుడ బస్సులే ప్రయాణికులకు పరీక్ష పెడుతున్నాయి. ఆర్టీసీ యాజమాన్యం ఈ దిశగా ఆలోచించి. అధునాతన కొత్త బస్సులను కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంది.

లైన్‌లాస్‌లు తగ్గించేందుకు ప్రయత్నం

● ఏపీఎస్‌సీడీసీఎల్ విజయవాడ సర్కిల్ ఎస్ఈ ఎన్.వెంకటేశ్వర్లు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)



జిల్లాలో లైన్‌లాస్‌లను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేయడంపై పూర్తి దృష్టి పెట్టామని ఇటీవల ఏపీఎస్‌పీడీసీఎల్ విజయవాడ సర్కిల్ ఎస్ఈగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.వెంకటేశ్వర్లు చెప్పారు. ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలను ప్రస్తావించారు.

● ఇంటర్వ్యూ

? : ప్రభుత్వం లైన్‌లాస్‌లను తగ్గించాలని పిలుపునిచ్చింది కదా? జిల్లాలో చర్యలు తీసుకుంటున్నారా?

! : లైన్‌లాస్‌లను తగ్గించడంపై ప్రత్యేకంగా ఆన్‌లైన్ మానిటరింగ్ అమలులో ఉంది. ఇప్పటికే చాలా వరకు లైన్‌లాస్‌లను అదుపులోకి తీసుకువచ్చాం. ప్రభుత్వ సూచనల మేరకు మరింతగా దృష్టి పెడతాం...

? : కొత్తగా సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారా?

! : కొత్తగా ఎక్కడ కావాలన్నా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. తగిన స్థలం ఉన్నట్లయితే నిధులకు కూడా ఇబ్బంది లేదు. ఈ నెలాఖరుకు కృత్తివెన్ను, పెడన, మాగల్లు తదితర ప్రాంతాలలలోని సబ్‌స్టేషన్లను ఛార్జ్ చేయడానికి ప్రయత్నిస్తున్నాం. వెలగలేరు, చంద్రాల, ప్రొద్దుటూరు ప్రాంతాల్లో పనులు కొనసాగుతున్నాయి. సబ్‌స్టేషన్లను ఎక్కడికక్కడ ఏర్పాటు చేయడం వల్ల సరపరా సజావుగా సాగుతుంది. అంతరాయం ఉండదు.

? : ఎల్ఈడీ బల్బుల పంపిణీ ఇంకా ఎక్కడైనా జరగాలా?

! : మొదట కృష్ణాజిల్లాలోనే ప్రారంభించాం. మలి విడత కూడా పూర్తి చేశాం. ఇక ఎక్కడా ఇవ్వక్కర్లేదు..

? : వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల క్రమబద్ధీకరణ ఎంతవరకు వచ్చింది?

! : వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల క్రమబద్ధీకరణ కాదు. హెచ్‌విడిఎస్ అంటే హైఓల్టేజి డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్. ఇది రెండు సంవత్సరాల కార్యక్రమం. ఇప్పటికే 80 శాతం పూర్తి చేశాం. ఇంకొక 20 శాతం మాత్రమే పూర్తి చేయాల్సి ఉంది. త్వరలోనే ఈ లక్ష్యాన్నిపూర్తి చేస్తాం..

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 23 నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : అక్టోబర్ 16వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను గురువారం జారీ చేస్తారు.సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రభాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

- రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

బెల్టు పెట్టాల్సిందే..

- స్పీడు పెంచిన ట్రాఫిక్ 'కాప్స్'
- వాహనదారులకు కౌన్సెలింగ్
- నగరంలో విస్తృత తనిఖీలు
- వారం క్లాస్‌లు, తర్వాతే కేసులు



బందరు రోడ్డులో సీటు బెల్టు ఉపయోగంపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

(ఆంధ్రజ్యోతి - విజయవాడ)

నగరంలో లక్షలాది కారులు, వ్యాన్‌లు తిరుగుతున్నా డ్రైవర్లకు సీటు బెల్టు ఉండదు. చిన్నచిన్న ప్రమాదాల్లో తలకు గాయాలై ప్రాణాలు కోల్పోతున్నా హెల్మెట్ పెట్టుకోవడానికి చేతులు రావడం లేదు. బ్లాక్‌స్పాట్లను గుర్తించి, చిన్నచిన్న లోపాలను సరిచేసి, వ్యూహాత్మక ప్రణాళికలు అమలు చేసిన నగర ట్రాఫిక్ పోలీసులు మూడేళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదాల సంఖ్యను 20 శాతానికి తగ్గించారు. ఈ సంఖ్యను మరింతగా తగ్గించాలంటే వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ముఖ్యమని భావించారు. హైదరాబాద్‌తో పోల్చిచూస్తే నగర వాసులకు ట్రాఫిక్ నిబంధనల పట్టింపు ఏమాత్రం లేదన్న విమర్శ సర్వత్రా వినిపిస్తోంది. హైదారాబాద్‌లో ట్రాఫిక్ చిక్కులు ఉన్నప్పటికీ వాహనదారులు నిబంధనలు పక్కాగా పాటిస్తారు. విభజన తర్వాత విజయవాడకు మకాం మార్చిన ఉద్యోగులు, వ్యాపారులు, ఇతర వర్గాలు ఇక్కడి ట్రాఫిక్ నిబంధనలను చూసి విస్తుపోతున్నారు. రెడ్ సిగ్నల్ పడినా వాహనాలు ఆగవు. గ్రీన్ సిగ్నల్ వైపు నుంచి ట్రాఫిక్ కదులుతున్నా దారి ఇవ్వరు. లెక్క లేనంత వేగం. వన్‌వేలకు వ్యతిరేక మార్గంలో ప్రయాణం. ఇదీ నగర పరిస్థితి. దీని నుంచి వాహనదారులను బయట పడేయడానికి ట్రాఫిక్ పోలీసులు రంగం సిద్ధం చేశారు.

అవగాహనతో అడుగులు..

రోడ్డు ప్రమాదాల తగ్గింపునకు మద్యం మత్తు తనిఖీలు విస్తృతంగా చేయడంతోపాటు వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ముందుగా కారులు, మినీ వ్యాన్లు నడిపే వారికి సీట్ బెల్టుపై అవగాహన కల్పించడానికి కాప్స్ రోడ్డెక్కారు. బుధవారం నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నగరంలోని మొత్తం పన్నెండు ప్రదేశాల్లో కారులు, వ్యాన్‌లను నిలుపుదల చేసి డ్రైవర్లకు అవగాహన కల్పించారు. సత్యనారాయణపురంలోని ఫుడ్ జంక్షన్, మహానాడురోడ్డు, రామవరప్పాడు, సీతమ్మవారి పాదాలు, ప్రకాశం బ్యారేజ్, వారధి, ఆర్టీఏ జంక్షన్, రమేశ్ ఆస్పత్రి, వీఆర్ సిద్ధార్థ, ఎనికేపాడు, సీతన్నగేటు, చుట్టుగుంట ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

వారం రోజుల పాటు డ్రైవర్లకు సీట్ బెల్టు ధారణపై అవగాహన కల్పించిన అనంతరం కేసులు నమోదు చేయాలని నిర్ణయించారు. సీట్ బెల్టు ధారణ ఒక దారిలోకి వచ్చాక హెల్మెట్ ధారణపై దృష్టి కేంద్రీకరిస్తామని పోలీసు ఉన్నతాధికారులు చెప్పారు.

గుండెపోటుతో వృద్ధుడి మృతి

పోరంకి (పెనమలూరు) : ప్రయాణికులతో రద్దీగా ఉన్న ఆర్టీసీ బస్సు ఎక్కిన వృద్ధుడు ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురై బస్సులోనే కుప్పకూలిపోయి ప్రాణాలు విడిచిన సంఘటన పోరంకిలో బుధవారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం విజయవాడ నుంచి గుడివాడ వెళుతున్న ఆర్టీసీ బస్సులో బుధవారం ఉదయం ఆటోనగర్ టెర్మినల్ వద్ద గుర్తుతెలియని వృద్ధుడు బస్సు ఎక్కాడు. కంకిపాడు మండలం మానికొండకి టికెట్టు తీసుకొన్నాడు. కండక్టర్ జి.రాజకుమారి వృద్ధుడికి టికెట్టు ఇచ్చిన కొద్ది సేపటికే వృద్ధుడు గుండెపోటుకు గురై పెద్దగా కేకలు వేయడంతో ఆర్టీసీ బస్సు నిలిపివేశారు. పరిస్థితి గమనించి 108కి ఫోన్ చేసే సమయానికే వృద్ధుడు ప్రాణాలు వదిలేశాడు. అయితే అతని పేరు, వివరాలు తెలియకపోవడంతో పోలీసులు మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు.

పినతల్లి, కూతురు అదృశ్యం

ఉంగుటూరు: ఓ మహిళతోపాటు బాలిక అదృశ్యమైన సంఘటనపై ఉంగుటూరు పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద అవుటపల్లికి చెందిన మల్లంపల్లి రాజశేఖర్ కుమార్తె తేజప్రియ(13) ఎనిమిదవ తరగతి చదువుతుంది. ఈ నెల 13న తేజప్రియ తన పినతల్లి మౌనికతో కలసి ఇంటి నుంచి బయటకు వెళ్లారు. ఇంటికి రాకపోవడంతో బంధువులను, పరిసర ప్రాంతాల్లో విచారించారు. ఫలితం లేకపోవడంతో బుధవారం ఉంగుటూరు పోలీస్ స్టేషన్‌లో రాజశేఖర్ ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై సుబ్రమణ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

ముదినేపల్లి : ముదినేపల్లి మండలం వణుదుర్రు శివారు కొత్తపల్లిలో గత ఆదివారం రాత్రి జరిగిన సంఘటనలో తండ్రిని విచక్షణా రహితంగా కొట్టడంతో చనిపోయిన కేసులో నిందితుడైన మల్లేశ్వరరావును బుధవారం గుడివాడ సిఐ దుర్గారావు అరెస్టు చేశారు. మల్లేశ్వరరావు భార్య చల్లమ్మ తన మామ నారేసు ఇంటిలో తరచూ బియ్యం దొంగతనానికి పాల్పడేది. ఆదివారం రాత్రి పట్టుబడగా ఆమెను నారేసు పట్టుకొని కొట్టాడు. దీంతో మల్లేశ్వరావు తన తండ్రి నారేసును కొట్టడంతో మృతి చెందాడు.

గ్రామోత్సవంలో విషాదం

(మొదటిపేజీ తరువాయి)

ఈ కుటుంబాల మధ్య వైరాన్ని తారాస్థాయికి తీసుకెళ్లింది. కోటేశ్వరరావు కుమారుడు, వడ్డీకాసులు కలిసి శ్రీనివాసరావు కుటుంబాన్ని హత్య చేయడానికి కుట్ర పన్నారని తెలుస్తోంది. శ్రీనివాసరావును గ్రామోత్సవంలోను, భార్యాపిల్లలను ఇంటి వద్ద చంపేయాలని నిర్ణయించుకున్నారని తెలుస్తోంది. దీనికోసం రెండు నెలలుగా ప్లాన్‌లు వేసినట్టు సమాచారం. వీధి దీపాలు అంతంతమాత్రంగా వెలుగుతున్నాయి. దీన్ని గమనించిన నిందితులు ఇళ్లలోనూ కరెంటు లేకుండా చేశారు. ఉత్సవం చూద్దామని ఉత్సాహంగా వీధిలోకి వచ్చిన తల్లీ కొడుకులను హతమార్చారు. ముగ్గురు వ్యక్తులు హత్యలో పాల్గొనగా, మరో ఇద్దరు విద్యుత్ తీసేసే పనిలో ఉన్నారని తెలుస్తోంది. జనమంతా ఉత్సవంలో ఆట, పాటల్లో నిమగ్నమై ఉండగా, నిందితులు కసాయిల్లా వ్యవహరించారు. పసివాడి ప్రాణాలనూ తీసేశారు. కరెంటు వచ్చే సరికి చూడగా శ్రీనివాస్ భార్య నాగలక్ష్మి(30), బిడ్డ ఆకాష్(6) రక్తపు మడుగులో పడి ఉన్నారు. చుట్టుపక్కల వారంతా ఆ దృశ్యం చూసి భీతావహులయ్యారు. అక్కడి నుంచి పరుగులు తీశారు. గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

చిరు వ్యాపారికి టోకరా

సత్యనారాయణపురం : ఉదయం నుంచి సైకిల్‌పైన పళ్లుపెట్టుకొని అమ్ముకుంటున్న వ్యక్తిని మోసం చేసి రూ.వెయ్యి కాజేశాడు ఓ గుర్తుతెలియని వ్యక్తి. రామలింగేశ్వరపేటకు చెందిన ఆంజనేయులు ఎన్నార్పీరోడ్డులో బొప్పాయిలు అమ్ముతుంటాడు.బుధవారం అతని వద్దకు ఒక వ్యక్తి బైక్‌పైన వచ్చి ఫంక్షన్ ఉంది 50 కాయలు కావాలన్నాడు. వ్యాపారి సరే అన్నాడు. అతను రామమందిరం రోడ్డులో ఉన్న స్వీట్‌షాపుకు వెళ్లాడు. వారితో ఎదో మాట్లాడాడు. వచ్చి రెండు వేలకు షాపులో చిల్లర ఇవ్వడం లేదని ఆంజనేయులతో చెప్పాడు. దీంతో తన వద్ద ఉన్న రూ.వెయ్యి ఇచ్చాడు. పక్కనే పెరుగు బకెట్లు తీసుకొని వస్తా అని ఉడాయించాడు. వ్యాపారి లబోదిబోమన్నాడు.

కార్పొరేట్ పాఠశాలలో అగ్నిప్రమాదం

- షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిన ఏసీ, ఫర్నిచర్
- రాత్రి కావడంతో విద్యార్థులకు తప్పిన ముప్పు

(మొగల్రాజపురం)

మొగల్రాజపురం మధు జంక్షన్‌లోని ఓ కార్పొరేట్ పాఠశాల్లో బుధవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. రాత్రి 9.30 గంటల సమయంలో ప్రమాదం జరగడంతో విద్యార్థులు లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పినట్లైంది. స్థానికుల వివరాల ప్రకారం రాత్రి 9.15 గంటలకు పాఠశాల రోడ్డు వైపు ఉన్న షట్టర్ కింద నుంచి పొగలు వస్తుండటం ఆ పక్కనే రోడ్డుమీద తోపుడు బండ్లమీద పండ్లు విక్రయించే వ్యాపారులు గమనించారు. వెంటనే మరోక వైపు ఉన్న వాచ్‌మెన్‌ను వారు అప్రమత్తం చేశారు. వెంటనే రెండో మార్గంలో ఉన్న షట్టర్ లేపి కరెంట్ మెయిన్ ఆపడంతో ప్రమాదం తప్పింది. కాని అప్పటికే కింద గదిలో ఉన్న ఏసీ, ఫర్నిచర్ ఆగ్నికి అహుతి అయింది. విషయం తెలిసి సంఘటనా స్థలానికి వచ్చిన ఎస్ఎఫ్ఐ నేత నూరుద్దీన్, కుల వివక్షపోరాట సమితి నగర ఉపాధ్యక్షుడు క్రాంతికుమార్ అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలల్లో ఎక్కడో ఒక చోట ఎదో ఒక రూపేణ ప్రమాదం జరుగుతూనే ఉందని కొన్ని చోట్ల విద్యార్థులు చనిపోతుంటే మరి కొన్ని చోట్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాని దీని మీద తాము పోరాటాలు చేసినా ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు. అగ్నిమాపక శాఖ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం అగ్ని నిరోధక వ్యవస్థ ఉండాలని ఇక్కడ కూడా ఉందని కాని పని చేస్తుందో లేదో తెలియదని పరిశీలించాల్సి ఉందని చెప్పారు. ప్రమాద ఘటనను ఫోటోలు తీస్తున్న పత్రికా ఫోటోగ్రాఫర్‌ల మీద పాఠశాల సిబ్బంది నోరు పారేసుకోవడంతో వివాదం రేగింది. ఘటనా స్థలానికి వచ్చిన మాచవరం పోలీసులు ఘర్షణకు దిగిన సిబ్బందిని స్టేషన్‌కు తరలించారు.



ఏసీ షార్ట్ సర్క్యూట్ జరిగిన గది, దగ్ధమైన పరికరాలు

దివ్యాంగులకు ఫిజియోథెరపీ

రెడ్డిగూడెం: దివ్యాంగులకు క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేయడం వలన వారి వికలాంగత్వం నుంచి కొంతమేర విముక్తి పొందవచ్చని ఫిజియోథెరపిస్ట్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో బుధవారం దివ్యాంగులకు ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహించారు. శిబిరంలో 12 మంది విద్యార్థులకు ఫిజియోథెరపీ చేసినట్లు శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీ రవీంద్ర, ఉషారాణి పాల్గొన్నారు.

సినిమాలు

(మైలవరం)
సంఘమిత్ర: లై
నారాయణ : నేనే రాజు నేనే మంత్రి

అందరి సలహాలు తీసుకుంటాం

జి.కొండూరు: ప్రజా పంపిణీ విధానం సవ్యంగా అమలయ్యేందుకు, ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు సభ్యులు అవసరమైన సలహాలు సూచనలిస్తే స్వీకరిస్తామని తహసీల్దార్ కె.సుధారాణి పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆహార సలహా సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు గ్యాస్ ఏజెన్సీల పనితీరుపై ఫిర్యాదు చేశారు. వారిచ్చే ఫోన్ నెంబర్లు పని చేయకపోవడంతో గ్యాస్ వినియోగదార్లు పలు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జి.కొండూరులో రైతు బజారు ఏర్పాటు చేయాలని కోరుతున్నా స్థల సమస్యల వల్ల అది నెరవేరడం లేదని త్వరలోనే ప్రభుత్వ స్థలం ఉంటే గుర్తిస్తామన్నారు. సమావేశంలో ఎంపీడీవో బి.ఎం లక్ష్మీకుమారి, ఆర్ఐ షీమా, ఏవో రాంకుమార్, పలు పార్టీల నాయకులు బూర్సు శివ, బుడ్డి రమేష్, వేములకొండ రామారావు, పజ్జూరు తిరుపతిరావు, డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మనుగడ కోసమే వైసీపీ రెచ్చగొట్టే ప్రసంగాలు

రెడ్డిగూడెం: నంద్యాలలో వైసీపీ నాయకులు వాస్తవాలు చెప్పకుండా రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్నారని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.విజయబాబు పేర్కొన్నారు. పార్టీ స్థానిక కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ మనుగడ కోసం వైసీపీ నాయకులు రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారన్నారు. జాతీయ వార్త పత్రికలు జగన్ మాట్లాడే విధానాన్ని తప్పుగా చెబుతున్నాయన్నారు. ఇప్పటికైనా వారు అసత్య ప్రచారాలను మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుప్పిరెడ్డి అశోక్‌రెడ్డి, పామర్తి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ అంజిరెడ్డి

రెడ్డిగూడెం: మండల కేంద్రమైన రెడ్డిగూడెంలోని పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి సర్పంచ్ ఉయ్యూరు అంజిరెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరడంతో ప్రభుత్వం రూ.15 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, ఉపసర్పంచ్ చాట్ల చందా, కోఆప్షన్ సభ్యులు షేక్ గాలిసాహెబ్, భాస్కరరావు, గుండ్రు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన



దక్షిణ భారతదేశ ప్రభుత్వేతర స్వచ్ఛంద సేవాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక నెం.4 యూపీ స్కూల్లో విద్యార్థులకు చేతులు కడగటంపై బుధవారం శిక్షణనిచ్చారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలన్నారు. కార్యక్రమంలో జయరాం, కోయ సుధ, అన్నపురెడ్డి జమలయ్య తదితరులు సభ్యులు పాల్గొన్నారు. - మైలవరం

బిల్లులు చెల్లించండి మహాప్రభో

- అప్పులు తెచ్చి పనులు నిర్వహించిన వైనం
- వడ్డీలు చెల్లించలేకపోతున్నామంటూ గుత్తేదారుల ఆందోళన

జి.కొండూరు: పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో పలు పనులు చేసిన గుత్తేదారులకు ఏడాది నుంచి ఒక్క బిల్లు కూడా కావడం లేదు. దీంతో గుత్తేదార్లు అటు అధికారుల్ని అడగలేక, ఎవరికీ చెప్పుకోలేక సతమతమవుతున్నారు. కక్కలేక మింగలేక అన్న చందాన ఉంది గుత్తేదారుల పరిస్థితి. ఒక్క జి.కొండూరు మండలంలోనే సుమారు ఒక కోటి రూపాయలకు పైగా బిల్లులు ఆగిపోయినట్లు విశ్వసనీయంగా తెలిసింది. దీంతో అసలు పనులు ఎందుకు చేశాంరా దేవుడా అంటు పలువురు వాపోతున్నారు. చేతిలో సొమ్ములు లేకపోయిన అందిన కాడికి అప్పులు తెచ్చి సకాలంలో పనులు చేసినా బిల్లులు మాత్రం కాకపోవడంతో, కాంట్రాక్టుల సొమ్ములు మిగలకపోగా వడ్డీల రూపంలో చేతి చమురు వదులుతుందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే బిల్లులు చేయించాలని పలువురు కోరుతున్నారు.

జలవనరులశాఖలో కూడా...

జలవనరులశాఖలోను ఇదే పరిస్థితి ఉంది. గత ఏడాది బుడమేరులో పూడిక తీసిన ఇదే పరిస్థితి తెలుగు తమ్ముళ్లకు బిల్లుల గుబులు పట్టుకుంది. మైలవరం నుంచి జి.కొండూరు మండలంలోని వెలగలేరు వరకు బుడమేరులో పూడిక తీత పనులు చేశారు. అయితే నేటికి ఆ బిల్లులు కాలేదు. దీంతో వారు ఎవరినీ అడుగలేక, ఎవరికీ తమ బాధలు చెప్పులేక అవస్థలు పడుతున్నారు. కొందరైతే రూ.3 వడ్డీకి అప్పులు తెచ్చి మరీ పనులు చేశారు. ఇప్పటి వరకు బిల్లులు కాకపోవడంతో పనులు చేయడం వల్ల మిగిలేది దేవుడేరుగు అసలుకు ఎసరు రాకుండా ఉంటే అదే పదివేలని వాపోతున్నారు.

గురుకుల కళాశాలలో తనిఖీ

జి.కొండూరు: మండలంలోని కుంటముక్కల గురుకుల పాఠశాల, కళాశాలను ఎంపీడీవో బి.ఎం.లక్ష్మికుమారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. వసతుల ఏర్పాటుపై ఆరా తీశారు. వసతుల కల్పనపై విద్యార్థుల భోజనంపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లలితకుమారి, కార్యదర్శి వై.బసవలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో లక్ష్మికుమారి

వసతిగృహాల్లో మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న రఘుబాబు తదితరులు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు చంద్రబాబు యువసేన మెరుగైన మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టిందని చంద్రబాబు రాష్ట్ర యువసేన జాతీయ అధ్యక్షుడు చెన్నోజు రఘుబాబు తెలిపారు. కొండపల్లి బీసీ బాలికల వసతి గృహాన్ని బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఫ్యాన్లు, చాపలు, పెన్నులు, పుస్తక సామాగ్రిని విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా రఘుబాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్టు అనుబంధ సంస్థ పేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎఫ్‌సీఎస్ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సూర్యప్రసాద్, బ్రాంచి మేనేజర్ నల్లూరి వెంకటకృష్ణ పాల్గొన్నారు.

మీ ఇంటికి-మీ భూమితో భూ సమస్యలకు పరిష్కారం

మైలవరం: మీ ఇంటికి-మీ భూమి రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కరిస్తామని తహసీల్దార్ కె.వి శివయ్య పేర్కొన్నారు. మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమాన్ని మండల పరిధిలోని జంగాలపల్లిలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ముందుగా 1బీ ఫారాలు పంపిణీ చేయడంతో రైతులు సదస్సుకు విచ్చేసి సమస్యలను నివృత్తి చేసుకున్నారన్నారు. మొత్తం 52 అర్జీలు వచ్చాయన్నారు. జంగాలపల్లి రెవిన్యూ సదస్సులో 10 మందికి పాస్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యాల పద్మ, టీడీపీ మండలాధ్యక్షుడు తాతా పోతురాజు పాల్గొన్నారు.

జి.కొండూరులో మండలంలోని చెర్వుమాధవరం గ్రామంలో బుధవారం నిర్వహించిన మీ ఇంటికి -మీ భూమి గ్రామ సభలో 30 మంది రైతులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీలు పెట్టుకున్నారు. రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.సుధారాణి, ఆర్ఐ షీమా, సర్పంచ్ బత్తుల ప్రసాద్, ఏవో రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే మీ ఇంటికి-మీ భూమి అని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.విజయబాబు పేర్కొన్నారు. మండలంలోని నాగులూరు



నాగులూరులో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు విజయబాబు



జంగాలపల్లిలో పాస్ పుస్తకం అందజేస్తున్న తహసీల్దార్ శివయ్య



చెర్వుమాధవరంలో పాస్ పుస్తకం అందిస్తున్న తహసీల్దార్ సుధారాణి

గ్రామంలో బుధవారం మీ ఇంటికి-మీ భూమి గ్రామసభ నిర్వహించారు. సమస్యల పరిష్కారం కోరుతూ 45 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివకుమార్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు దయాకర్, ఆర్ఐ కరీముల్లా, వీఆర్వోలు కాశీ, చెన్నారావు, రవీంద్ర, పార్థసారథి పాల్గొన్నారు.

జి.కొండూరులో కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు 18 నుంచి

జి.కొండూరు: 2017-18లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల కింద సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి శుక్రవారం నుంచి మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బి.ఎం.లక్ష్మికుమారి బుధవారం తెలిపారు. 18న ఎస్సీ, ఎస్టీలకు, 22న బీసీ, మైనార్టీలకు, 23న కాపు కార్పొరేషన్ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

కలగాలి.. కనువిప్పు

- మైలవరంలో పారిశుధ్యం అధ్వానం
- జ్వరాల విజృంభణ
- అధికారుల సమన్వయ లోపం

మైలవరం: వ్యాధులు చాప కింద నీరులా వ్యాపిస్తున్నాయి. మండలంలో విజృంభిస్తున్న జ్వరాలపై అధికారులు దృష్టి పెట్టాలి. ఈ మేరకు జ్వరాల వ్యాప్తి, పారిశుధ్యంపై గత వారం చంద్రాల పీహెచ్‌సీ వైద్యుడు జి.ప్రతాప్ కార్యదర్శులు, వైద్యసిబ్బందితో సమావేశం నిర్వహించారు. చెత్తా చెదారం నిల్వలు, పేడ దిబ్బలను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. అయినా అధికారుల్లో చలనం లేకపోవడం విశేషం. గత ఏడాది డెంగ్యూ, మలేరియా వ్యాధులు దాదాపు 20 మందికి సోకగా ఇద్దరు విద్యార్థులు, మరో నలుగురు పెద్దలు మృత్యువాతపడిన వైనం విదితమే. డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు సోకకుండా ఇప్పటికే తగిన చర్యలు చేపట్టాల్సి ఉంది. పంచాయతీ, వైద్యశాఖల మధ్య సమన్వయలోపం కారణంగా పారిశుధ్యం మచ్చుకైనా కన్పించడం లేదు. మండలంలోని పది గ్రామ పంచాయతీల్లో కేవలం నలుగురు కార్యదర్శులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. వైద్యసిబ్బంది ఎమ్మార్ వ్యాక్సిన్లు వేసే కార్యక్రమంలో నిమగ్నమవ్వడం వల్ల పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకున్న నాథుడే కరవయ్యాడు. పంచాయతీ, వైద్య సిబ్బంది తగినంతగా లేని కారణంగా పారిశుధ్య నిర్వహణ చేపట్టకపోవడంతో ప్రజారోగ్యం ఆటకెక్కుతోంది. దోమల నివారణకు చేపట్టిన చర్యలు శూన్యం. ఫాగింగ్ మెషీన్లు మండలం మొత్తానికి రెండే ఉన్నా వాటిని వినియోగించే వారు లేరు. మైలవరం పట్టణ పరిధిలోని బైపాస్ ఎన్‌హెచ్-30 రోడ్డును చెత్తతో నింపుతున్నారు. రోడ్లపై చెత్త వేస్తే జరిమానా వేయాల్సిన పంచాయతీ అధికారులే టన్నుల కొద్దీ చెత్తను నిత్యం బైపాస్ రోడ్డుకు తరలిస్తున్నారు. తిరువూరు రోడ్డులోని కొండవాగును చెత్తతో నింపేశారు. వాన నీటిలో చెత్త కుళ్లి దుర్గంధం వెదజల్లుతోంది. దోమల ఉధృతికి కొండవాగు, బైపాస్ రోడ్డులే కారణమవుతున్నాయని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. ప్రభుత్వాసుపత్రి ఓపీలో 30 శాతం జ్వర పీడితులే ఉండటం గమనార్హం. ప్రైవేట్ ఆసుపత్రులు, ఆర్ఎంపీల వద్ద నానాటికీ రోగుల సంఖ్య పెరుగుతోంది. మైలవరంలో చెత్త నిల్వలకు పరిష్కారం లేకుండా పోయింది. గత ఏడాది మైలవరం ప్రాంతంలో సంభవించిన డెంగ్యూ మరణాలు, విషజ్వరాలు సోకడంపై అధికార యంత్రాంగం కళ్లు తెరవాల్సి ఉంది. పంచాయతీ, వైద్యఆరోగ్య శాఖ సమన్వయంతో వ్యవహరించి వ్యాధుల్ని అదుపులో ఉంచాల్సిందిగా పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఈ శాఖల సిబ్బందికి తగిన శిక్షణనిచ్చి డెంగ్యూ, విషజ్వరాలు, మలేరియా వ్యాధులు సంక్రమించకుండా తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



కొండవాగులో పడేసిన చెత్తాచెదారం

రాజధానికి గొల్లపూడి గేట్ వే



భూమి పూజ చేస్తున్న మంత్రి దేవినేని ఉమా

గొల్లపూడి: నూతన రాజధాని అమరావతికి గేట్ వేగా గొల్లపూడి అవతరించబోతోందని మంత్రి దేవినేని ఉమా పేర్కొన్నారు. స్థానిక వన్‌సెంటర్ దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఓ వెంచర్‌కు బుధవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్లపూడి హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలా మారుతుందని ఇది వరకే చెప్పానని, అది ఇప్పుడు నెరవేరుతుందని తెలిపారు. అన్ని వసతులకు గొల్లపూడి అనువైన ప్రాంతం అని తెలిపారు. విజయవాడ మహానగరంకు ఆహ్వానం పలుకుతూ గొల్లపూడి దినదినాభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో జవ్వాజి నాగభూషణం, బిల్డర్ చింతల రాంబాబు, ఎంపీపీ వడ్లమూడి జగన్మోహన్‌రావు, సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరమ్మ, దుర్గగుడి పాలకమండలి సభ్యుడు గూడపాటి పద్మశేఖర్, స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.

జడ్పీ పాఠశాలకు సరస్వతి విగ్రహం బహుకరణ



సరస్వతీదేవి విగ్రహానికి పూలమాల వేస్తున్న హెచ్‌ఎం, పక్కన దాతలు

కట్టుబడిపాలెం(జి.కొండూరు): మండలంలోని కట్టుబడిపాలెం జడ్పీ పాఠశాలకు మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నేత బసవబోయిన నాగేశ్వరరావు సరస్వతిదేవి విగ్రహాన్ని వితరణగా అందజేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన విగ్రహానికి బుధవారం హెచ్.ఎం బి.ఉషారాణితో పాటు దాతలు పూలమాల వేసి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్.ఎం మాట్లాడుతూ సరస్వతి విగ్రహమే కాకుండా నాగేశ్వరరావు సుమారు రూ.7 వేలు విలువ గల బీరువాను అందజేశారన్నారు. బుస్సు వెంకట శ్రీనివాసరావు సుమారు రూ.20 వేల విలువ గల టీవిని బహుకరించారన్నారు. ఇలా పలువురు దాతలు స్కూలు అభివృద్ధికి విరాళాలు అందజేశారన్నారు. కార్యక్రమంలో పోతనబోయిన పూర్ణచంద్రరావు, చెన్నూరు సుబ్బారావు, దొంతాల పూర్ణచంద్రరావు, చెన్నూరు సుబ్బారావులు, టీడీపీ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు బస్సు ఏడుకొండలు, కావిటి వెంకట్రావ్, ఎస్టీ సెల్ మండల నేత బాణావతు కృష్ణ, దాసరి ఆదాం, ఉప సర్పంచ్ చెన్నూరు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆదినారాయణరెడ్డిని పదవి నుంచి తొలగించాలి

మైలవరం: మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి వర్గం నుంచి తొలగించాలని వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సగ్గుర్తి గంగులు డిమాండ్ చేశారు. స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో బుధవారం నిర్వహించిన వైసీపీ ఎస్సీ సెల్ నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో రాజకీయ అనుభవం ఉన్న నాయకుడిగా గొప్పలు చెప్పుకునే సీఎం చంద్రబాబు ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులకు క్రమశిక్షణ నేర్పాలన్నారు. దళితులపై స్వాతంత్ర్యం వచ్చిన రోజునే అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని పార్టీ నుంచి పదవి నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొడ్డపాటి రాజారావు, ఏసుబాబు, ఇంకొల్లు జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ సంఘాల ఆగ్రహం

ఎన్టీటీపీఎస్(ఇబ్రహీంపట్నం): మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై చేసిన వ్యాఖ్యలను ఎన్టీటీపీఎస్ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రతినిధిగా వ్యహరిస్తున్న మంత్రి చట్టాన్ని ఉల్లంఘించి దురహంకారంతో కుల వివక్షత ప్రదర్శించటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో అధ్యక్షుడు వై.కళ్యాణ్ కుమార్, ఎం.ఉమా విజయ్‌చంద్, కె.వి.రమణ ఉన్నారు.

రెడ్డిగూడెంలో దళితులు చదువుకోరు, శుభ్రంగా ఉండరు అందుకే అంటురోగాల బారిన పడుతున్నారంటూ విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసిన టీడీపీ మంత్రి ఆదినారాయణరెడ్డిని వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని వైసీపీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ వీరమళ్ల సుధాకర్ పేర్కొన్నారు. రెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైసీపీ నాయకులు కాంతారావు, ఆదియ్య, ఆశీర్వాదం, సంజీవరావు, ఎంపీటీసీ సభ్యుడు రాబర్టు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు

జి.కొండూరు: మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై డి.రాజేష్ హెచ్చరించారు. రెండు రోజులుగా జి.కొండూరు-చెవుటూరు బైపాస్ రోడ్డు ప్రారంభంలో వాహనదారులకు బ్రీతింగ్ ఎనలైజర్ టెస్టులు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల్లో 16 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించామన్నారు. వారిపై మోటార్ వెహికల్ చట్టం 185 కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నిబంధనలు పాటించని వారికి జరిమానా విధించినట్లు తెలిపారు.



బ్రీతింగ్ ఎనలైజర్‌తో టెస్ట్ చేస్తున్న ఎస్సై రాజేష్

విద్యార్థులకు బహుమతులు అందజేత

జి.కొండూరు: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో విజేతలైన వెల్లటూరు ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులకు బుధవారం పంచాయతీ కార్యదర్శి వై.బసవలింగేశ్వరరావు బహుమతులు అందించారు. సుమారు 40 మందికి బహుమతులు అందించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వేల్పూరి సుజానమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బహుమతి అందిస్తున్న కార్యదర్శి బసవలింగేశ్వరరావు

పురుగు మందుల మోతాదు మించకూడదు



పత్తి పంటలో పురుగు మందుల స్ప్రేను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

మూలపాడు(ఇబ్రహీంపట్నం): పత్తి పంట తొలి దశలో పురుగు మందుల వాడకం మోతాదుకు మించకూడదని మండల వ్యవసాయ అధికారి డి.శైలజ తెలిపారు. పొలం-పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మూలపాడు, కాచవరం గ్రామాల్లో పత్తి పంటలను పరిశీలించి రైతులకు సూచనలిచ్చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి పంట వేసి 60 రోజులు కావస్తున్నందున రసం పీల్చే పురుగు నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 1:20 నిష్పత్తిలో 200 లీటర్లలో కలిపి పిచకారి చేయాలన్నారు. రసం పీల్చే నివారణకు పసుపు రంగు డబ్బాలకు జిగురు పూసి పంటలో ఉంచాలని సూచించారు. తెల్లదోమ ఆశించినపుడు లీటరు నీటికి 2మిలీ ట్రైజోఫాస్, లేదా పోఫెనోఫాస్, 5మిల్లీ లీటర్ల వేపనూనె కలిపి ఆకు అడుగు భాగాన పడేటట్లు స్ప్రే చేయాలన్నారన్నారు. కార్యక్రమంలో బహుళ ప్రయోజనాల విస్తరణా అధికారి ఎం.కళ్యాణ్, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఫెర్రి ప్రాథమిక పాఠశాలలోని 70 మంది పేద విద్యార్థులకు సీమకుర్తి చక్రవర్తి, ఆయన కుమార్తె నన్యశ్రీలు ప్లేట్లు, గ్లాసులు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రాయపూడి వెంకట్రావు, చింతా నరసింహారావు, అద్దేపల్లి మల్లి, జగదీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.రెడ్‌స్టార్ తదితరులు పాల్గొన్నారు. - ఫెర్రి(ఇబ్రహీంపట్నం)



పూజలు నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు





కార్యాలయాన్ని పరిశీలిస్తూ..



పోలీస్ హెడ్‌క్వార్టర్స్ c/o మంగళగిరి

మంగళగిరి: మంగళగిరి ప్రసిద్ధి పరంపరలో మరో ప్రత్యేకత వచ్చిచేరింది. ఇకనుంచి మంగళగిరి కేంద్రంగా పోలీస్ బాస్ కార్యాలయం పనిచేయనుంది. రాజధాని అమరావతి నగరానికి స్పష్టమైన రూపురేఖలు వచ్చేంతవరకు మంగళగిరే పోలీస్‌హెడ్ క్వార్టర్స్‌గా రాజిల్లనుంది. ఇక్కడి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ ప్రాంగణంలో రూ.40 కోట్ల వ్యయంతో ఏర్పాటైన ఏపీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ భవన సముదాయాన్ని బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. రాష్ట్ర విభజన ప్రకటనతోనే మంగళగిరి ఆరో బెటాలియన్ రాష్ట్ర పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌గా ఆవిర్భవించగలదని భావించారు. అందుకు తగినట్టుగనే మూడేళ్ల ఆలస్యంగా ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు స్థానం కల్పించింది. ఈనాటి ఈ పరిణామానికి 1971లోనే పునాది పడినట్టుగా భావించాలి. అప్పట్లో రిజర్వుడ్ అటవీ ప్రాంతంగా వున్న ఈ కొండ తీరప్రాంతంలో సుమారు 147 ఎకరాల విస్తీర్ణంలో డీ ఫారెస్టు చేసి అందులో ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌ను ఏర్పాటుచేశారు. అప్పట్లో ముందుచూపును కనబరుస్తూ ఇంత పెద్ద విస్తీర్ణంలో పోలీసు బెటాలియన్‌ను ఏర్పాటు చేయబట్టే నేడు ఇక్కడ పోలీసుహెడ్ క్వార్టర్స్‌తో పాటు టెక్ టవర్, పోలీసు ఆయుధాగారం వంటి ప్రధాన విభాగాల ఏర్పాటుకు వీలు కుదిరింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఏపీ పోలీస్ యంత్రాంగం మొత్తం ఇక్కడే కొలువుదీరింది. దేశంలో ఏ రాష్ట్రంలో, ఎక్కడాలేని విధంగా ప్రధాన పోలీసు విభాగాలన్నీ ఒకేచోట కొలువుదీరి వుండడం బహుశా ఇక్కడే కావొచ్చునేమో!

రాష్ట్ర విభజనానంతరం విజయవాడలోని ఓ భవనంలో డీజీపీ కార్యాలయాన్ని ఏర్పాటుచేసుకుని సర్దుకుపోతున్న తరుణంలో, డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన నండూరి సాంబశివరావు మాత్రం ఏపీకి ప్రత్యేకంగా పోలీసు హెడ్‌క్వార్టర్స్ వుండి తీరాలని పట్టుబట్టారు. డీజీపీ నండూరి పట్టుదలకు కాలం కలిసొచ్చిందనే చెప్పాలి. రాష్ట్రవిభజనతో ఏపీ పోలీసు విభాగానికి కొన్ని నిధులు రావడం... అందరికీ అనుకూలమైన ప్రాంతంగా మంగళగిరి పోలీసు బెటాలియన్‌లోని సువిశాలమైన ఖాళీస్థలం అందుబాటులో కనిపించడంతో ఆయన ఆలోచనలు వెంటనే కార్యరూపంలోకి వచ్చేశాయి.

కేవలం పది మాసాల వ్యవధిలో ఇంచుమించు రూ.40 కోట్ల ఖర్చుతో ప్రకృతి సోయగాల నడుమ కార్పొరేట్ కార్యాలయాన్ని తలదన్నే రీతిలో ఏపీ పోలీసు హెడ్‌క్వార్టర్స్ ఆవిర్భవించింది. జీ+4 భవన సముదాయంగా రూపుదిద్దుకున్న ఈ అధునాతన సాంకేతిక భవనంలో గ్రౌండ్‌ఫ్లోర్, ఒకటవ అంతస్తును సీఐడీకి, రెండో అంతస్తును పీ అండ్ ఎల్‌కు, మూడో అంతస్తును పోలీసు నియామక విభాగానికి, నాలుగో అంతస్తును శాంతిభద్రతల ఏడీజీ కార్యాలయానికి, అయిదవ అంతస్తును డీజీపీ కార్యాలయం నిమిత్తం కేటాయించారు.

పోలీసు హెడ్‌క్వార్టర్స్ భవన సముదాయాన్ని రికార్డు సమయంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించడం వెనుక డీజీపీ నండూరి సాంబశివరావు పట్టుదల ప్రధానంగా వుంది. ఇంచుమించు ప్రతి రోజూ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఆయన ఒత్తిడి మేరకు ఏపీ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు కూడా రోజులో ఎక్కువ సమయాన్ని ఇక్కడే కేటాయించి నిర్మాణ పనులను అతివేగంగా జరిపించారు. నిర్మాణ పనుల్లో ఎంతయితే వేగాన్ని చూపించారో దాని నాణ్యత, ఆకర్షణీయమైన డిజైన్ల విషయంలో రాజీపడకుండా అంతేస్థాయిలో జాగ్రత్తలు తీసుకున్నారు. నిజానికి భవన ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ భవనాన్ని తిలకించి సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. ప్రకృతి ఒడిలో పొదిగిన అద్దాల మహల్‌గా కనిపిస్తున్న ఈ భవనంలో అడుగడునా వినియోగించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని గమనించి సీఎం ఫిదా అయిపోయారు. అమరావతిలో నిర్మించబోయే ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి ఈ భవనం ఆదర్శంగా వుండాలని సీఎం ఈ సందర్భంగా చెప్పడం విశేషం!. మొత్తంగా మంగళగిరి ప్రసిద్ధి పరంపర వరుసలో పోలీస్ హెడ్‌క్వార్టర్స్ కూడా వచ్చి చేరింది. మంగళగిరి ఓ సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం...పెద్ద చేనేత కేంద్రం...అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లకు ఆతిథ్యమివ్వబోతున్న క్రీడానగరం...ప్రతిష్టాత్మక ఎయిమ్స్ ఆసుపత్రికి స్థానమిచ్చిన పట్టణం.... మరికొద్ది రోజుల్లో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసుకోనున్న ప్రసిద్ధ పట్టణంగా ప్రపంచ మ్యాపులో ప్రత్యేకతను చాటుకోనుంది.





సభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబునాయుడు, పాల్గొన్న పోలీసులు

కార్యాలయాన్ని పరిశీలిస్తూ..





కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు



అధికారులకు జ్ఞాపికను అందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు

విజ్ఞాన ఖని

● యర్రబాలెంలో హెల్త్‌సిటీకి భూమిపూజ
● విజయవాడ నుంచి రిమోట్ కంట్రోల్‌తో సీఎం ప్రారంభోత్సవం



భూమిపూజ చేస్తున్న డాక్టర్ అజయ్‌రాజన్ గుప్తా తదితరులు

మంగళగిరి రూరల్: రాజధాని అమరావతిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మాణం కానున్న కింగ్స్ కాలేజ్, హాస్పటల్, ఇండోయూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెడిసిటీకి నవులూరు రెవెన్యూ పరిధిలోని యర్రబాలెం గ్రామంలో బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఆ సంస్థ ముఖ్యకార్యనిర్వహణాధికారి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అజయ్‌రాజన్ గుప్తా, పలువురు ప్రతినిధులు భూమిపూజ నిర్వహించారు. అనంతరం సంస్థ ప్రతినిధులు విజయవాడలో ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు చేతులమీదుగా రిమోట్ కంట్రోల్ ద్వారా ఆవిష్కరించనున్న శిలాఫలక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లారు. భూమిపూజ స్థలం వద్ద ఏర్పాటు చేసిన సభకు సీఆర్‌డీఏ ల్యాండ్స్ డైరెక్టర్ చెన్నకేశవరావు అధ్యక్షోపన్యాసం చేశారు. రాజధాని అమరావతి విజ్ఞానఖనిలా మారనుందని చెప్పారు. ఈ ప్రాంతానికి పలు విద్యాసంస్థలు తరలిరావడంతో మేధోసంపత్తి అభివృద్ధితోపాటు, ఉపాధి అవకాశాలు విస్తృతమవుతాయన్నారు. కింగ్స్ కాలేజ్ హాస్పటల్ వారికి మొదటి దశలో 50ఎకరాలు ఇచ్చామని, రూ. 5 కోట్లు విలువైన భవన నిర్మాణాలను పూర్తిచేయాల్సి వుందని తెలిపారు. 2018నాటికి మొదటి దశ పనులు పూర్తి చేస్తారని చెప్పారు.

రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు కృషి: జయసత్య

మంగళగిరి జడ్పీటీసీ సభ్యురాలు ఆకుల జయసత్య మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలూ కష్టపడుతున్నారని, నూతన రాజధానిని సర్వాంగ సుందరంగా ప్రపంచస్థాయికి తగ్గట్టుగా రూపొందించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఆర్థిక కష్టాలు ఉన్నా ప్రజలకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న చంద్రబాబుకు అండగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. స్థానిక నాయకుడు వెలిమిచెర్ల శ్రీమన్నారాయణ మాట్లాడుతూ పలు సంస్థలు రాకతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందడం ఆనందంగా ఉందన్నారు. విజయవాడలో సీఎం చంద్రబాబు జ్యోతిప్రజ్వలన చేసి రిమోట్ కంట్రోల్ ద్వారా ప్రారంభించగా యర్రబాలెంలో భూమిపూజ వేదిక వద్ద జడ్పీటీసీ జయసత్య శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో యర్రబాలెం సీఆర్‌డీఏ డీసీ లలిత, టీడీపీ నాయకుడు ఆకుల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులు రాకపోవడంతో వెలవెల

యర్రబాలెంలో ఏర్పాటు చేసిన భూమిపూజ కార్యక్రమానికి ఈప్రాంత ప్రజాప్రతినిధులు, రైతులు రాక పోవడంతో కార్యక్రమం వెలవెలబోయిందని ఆ ప్రాంతవాసులు, గ్రామస్థులు తెలిపారు. బుధవారం తెల్లవారుజామున వర్షం కురవడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు బురదమయమైంది. దీంతో వాహనాలను ట్రంక్ రోడ్డుపై పార్కు చేసుకొని 1.5కి.మీ బురదరోడ్డుపైనే నడుచుకుంటూ కొందరు వేదిక వద్దకు చేరుకున్నారు. ప్రోటోకాల్ పాటించలేదని, ప్రజాప్రతినిధుల పేర్లు ఎక్కడా కానరావడం లేదని సీఆర్‌డీఏ అధికారి దృష్టికి తీసుకువెళ్లగా, ఇది ప్రైవేటు కార్యక్రమమని చెప్పినట్లు జడ్పీటీసీ సభ్యురాలు జయసత్య తెలిపారు.



సభా వేదికపై ప్రసంగిస్తున్న చెన్నకేశ్వరరావు, పక్కన జడ్పీటీసీ జయసత్య

ఇండిగో.. వస్తోంది..!

● మూడు ఏటీఆర్ విమానాల కొనుగోలు
● సెప్టెంబర్ నాటికి ఇండిగో చేతికి ఎయిర్‌క్రాఫ్ట్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): దేశీయ దిగ్గజ ప్రైవేటు విమానయాన సంస్థ ఇండిగో .. నవ్యాంధ్రప్రదేశ్ అమరావతి రాజధానికి తలమానికమైన విజయవాడ ఎయిర్‌పోర్టులో అడుగిడటానికి సన్నాహాలు చేసుకుంటోంది. అంతర్గతంగా ఇండిగో విమానయాన సంస్థ సన్నాహక కార్యక్రమాలు చేపడుతోంది. ఇండిగో విమానయాన సంస్థ విజయవాడ విమానాశ్రయానికి వచ్చి పరిశీలించి వెళ్లిన తర్వాత తన ఆపరే



షన్స్‌కు సంబంధించి సమాచారాన్ని తెలుపుతుందని విజయవాడ విమానాశ్రయ అధికారులు భావించారు. ఇండిగో నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన విడుదల కాకున్నా ఆ సంస్థ తెరవెనుక సమాయత్తమవుతున్న తీరుచూస్తే భారీ స్థాయిలో ఇక్కడి నుంచి ఆపరేషన్స్ నడపటానికి శ్రీకారం చుడుతున్నట్టు తెలుస్తోంది. విజయవాడ విమానాశ్రయానికి వచ్చి పరిశీలించిన తర్వాత ఇండిగో సంస్థ ప్రత్యేకంగా ఏటీఆర్ విమానాల కొనుగోలుకు ఆర్డర్ ఇవ్వటం గమనార్హం! విజయవాడ ఎయిర్‌పోర్టు నుంచి దేశంలోని ప్రధాన ప్రాంతాలన్నింటికీ ఈ ఏటీఆర్ విమానాలు నడపాలని ఇండిగో సంస్థ భావిస్తున్నట్టు తెలుస్తోంది. నూతన ఏటీఆర్ విమానాలు సెప్టెంబర్‌లో అందుబాటులోకి వస్తాయని సమాచారం. ఈ ఏటీఆర్ విమానాలు వచ్చాక షెడ్యూల్స్‌ను ప్రకటించే అవకాశం ఉందని అంటున్నారు. ఇండిగో సంస్థ ఇటీవల నగరంలో భారీగా రిక్రూట్‌మెంట్ చేపట్టింది. దేశ వ్యాప్తంగా విమానాలు నడపటానికి పైలట్లు, ఎయిర్‌హోస్టెస్, సాంకేతిక సిబ్బందిని భర్తీ చేసుకుంది. అయితే విజయవాడను దృష్టిలో ఉంచుకుని కూడా నియామకాలు చేపట్టినట్టు సమాచారం. ఇటీవల ఇండిగో సంస్థ జరిపిన రిక్రూట్‌మెంట్‌లో ఓ సంస్థ సిబ్బందిని కూడా తీసుకున్నారు. వీరికి ప్రస్తుతం హైదరాబాద్‌లో పోస్టింగ్ ఇచ్చారు. వీరందరికీ త్వరలో విజయవాడ నుంచి ఆపరేషన్స్ ప్రారంభిస్తామని, అక్కడ ప్రారంభించిన తర్వాత విజయవాడకు ట్రాన్స్‌ఫర్ చేస్తామని హామీ ఇచ్చినట్టు సమాచారం. దీంతో ఇండిగో రాక ఖాయమని తెలుస్తోంది. ఇండిగో అన్ని ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ తన రాకకు సంబంధించి ఎలాంటి సమాచారం ఇవ్వకపోవటంతో అధికారులు మదన పడుతున్నారు. వాస్తవానికి అన్ని ఏర్పాట్లను పూర్తిచేసుకున్న తర్వాతనే సమాచారం ఇవ్వాలని ఆ సంస్థ భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇండిగో విమానయాన సంస్థ ప్రతినిధులకు విజయవాడ ఎయిర్‌పోర్టు డైరెక్టర్ గిరి మధుసూదనరావు పలు దఫాలు ఫోన్లు చేసినా వారు స్పందించటం లేదని తెలిసింది.

జెట్ ఎయిర్‌వేస్ కోసం ఎదురుచూపులు :

జెట్ ఎయిర్‌వేస్ సంస్థ విజయవాడ నుంచి కార్యకలాపాలు ప్రారంభించటానికి మరికొద్ది రోజుల సమయం తప్పటం లేదు. జెట్ ఎయిర్‌వేస్ సంస్థ ఇటీవలే నూతన ఎయిర్‌క్రాఫ్ట్‌లకు ఆర్డర్ ఇచ్చింది. ఇంకా ఆ సంస్థకు నూతన ఎయిర్‌క్రాఫ్ట్ సమకూరకపోవటంతో ఆపరేషన్స్ జాప్యమౌతున్నాయి.

ముంబయికి ఎయిర్ ఇండియా :

ఎయిర్ ఇండియా సంస్థ ముంబయికి విమాన సర్వీసును నడపాలని భావిస్తోంది. అయితే దీనికి సంబంధించి డీజీసీఏ నుంచి ఆ సంస్థ అనుమతులు కూడా తీసుకున్నట్టు సమాచారం. ఈ నూతన సర్వీసుకు సంబంధించి ఇంకా ఇక్కడి అధికారులకు సమాచారం అందించలేదు.

రేపటి నుంచి జనరల్ సర్జన్ల రాష్ట్ర సదస్సు

● జింకానా ఆడిటోరియంలో నిర్వహణ

గుంటూరు(మెడికల్): అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా(ఏఎస్ఐ) ఆంధ్రప్రదేశ్ చాప్టర్ సదస్సు ఈ నెల 18,19,20 తేదీల్లో జింకానా ఆడిటోరియంలో జరుగుతుందని సదస్సు ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్, ప్రభుత్వాస్పత్రి సర్జరీ విభాగాధిపతి డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు తెలిపారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం సదస్సు ప్రారంభోత్సవానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ హాజరౌతారని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి 800 మంది 1000 మంది వైద్యులు హాజరౌతారన్నారు. జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందిన పలువురు సర్జన్లు నూతన శస్త్ర చికిత్స పద్ధతులను వివరిస్తారని తెలిపారు. 20న లైవ్ సర్జికల్ వర్క్‌షాప్ జరుగుతుందన్నారు. ఎపాసికాన్ -2017 పేరిట నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ఏపీ మెడికల్ కౌన్సిల్ 6 సీఎంఈ క్రెడిట్ అవర్స్ కేటాయించినట్లు తెలిపారు. కౌన్సిల్ తరపున పరిశీలకులుగా డాక్టర్ పట్టాభిరామ్ హాజరౌతారని తెలిపారు. సదస్సు సైంటిఫిక్ కమిటీ చైర్మన్ డాక్టర్ ధూళిపాళ్ల మురళీ మాట్లాడుతూ పొదిల ప్రసాద్ బ్లాక్‌లోని మాడ్యులార్ ఆపరేషన్ థియేటర్లలో నిర్వహించే శస్త్రచికిత్సలను జింకానా ఆడిటోరియంలో ప్రత్యక్ష ప్రసారం చేస్తామన్నారు. 15 నుంచి 20 రకాల ఆపరేషన్లు ఈ లైవ్ వర్క్‌షాప్‌లో చేస్తామని చెప్పారు. జాతీయ స్థాయిలో ప్రసిద్ధులైన 55 మంది వైద్యనిపుణులు సదస్సులో వివిధ అంశాలపై ప్రసంగిస్తారని తెలిపారు. 40 సైంటిఫిక్ పేపర్లతో పాటు 85 పోస్టర్ ప్రజెంటేషన్లు ఉంటాయన్నారు. ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి డాక్టర్ నూతలపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత జనరల్ సర్జన్ల రాష్ట్ర సదస్సుకు గుంటూరు ఆతిథ్యం ఇస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో డాక్టర్ టీ వాసుకిషోర్, డాక్టర్ అత్తోట సతీష్, డాక్టర్ ఉమాశంకర్, డాక్టర్ వివేక్, డాక్టర్ నరేష్‌కుమార్, డాక్టర్ గోపీకృష్ణ, డాక్టర్ సాయికృష్ణ, డాక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు.



సదస్సు వివరాలు వెల్లడిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు, ఇతర వైద్యనిపుణులు

29, 30 తేదీల్లో సీఆర్డీఏ ప్రజా వేదికలు

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధాని సమగ్ర అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా అందులోని ప్రాధాన్య మౌలిక వసతుల కల్పనకు రుణం అందజేయనున్న ప్రపంచబ్యాంకు నిబంధనల మేరకు వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన నివేదికలను సీఆర్డీయే వెబ్‌సైట్‌లో ప్రజా పరిశీలనార్థం ఉంచినట్లు సీఆర్‌డీఏ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ తెలిపారు. అమరావతిలోని 10 ప్రాధాన్య రహదారులు, వరద నియంత్రణ పనులకు చెందిన పర్యావరణ, సామాజిక నిర్వహణ, పునరావాస విధాన నియమాలతో కూడిన ఈ నివేదికలను తమ అధికారిక వెబ్‌సైట్‌లో 'అమరావతి క్యాపిటల్ సిటీ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ సెక్షన్ కింద ప్రజలు చూసేందుకు వీలుగా ఉంచినట్లు వివరించారు. పునరావాస కార్యాచరణ ప్రణాళిక, పర్యావరణ మదింపు, పర్యావరణ నిర్వహణ వంటి సబ్ ప్రాజెక్టుల నిబంధనలతో కూడిన నివేదికలను సైతం అదే వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపారు. ఈ అంశాలపై ప్రజలతో చర్చించేందుకు ఈ నెల 29న తుళ్లూరు, నీరుకొండల్లో, 30న అనంతవరం, వెంకటపాలెంలో ప్రజావేదికలను నిర్వహించనున్నట్లు శ్రీధర్ తెలిపారు. పెద్దసంఖ్యలో రైతులు, ఇతర వర్గాల ప్రజలు పాల్గొని తమ సలహాలు, సూచనలను అందించాలని సీఆర్‌డీఏ కమిషనర్ కోరారు.

జీఎస్టీ సందేహాలను నివృత్తి చేయాలి



సమావేశంలో అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

బెంజిసర్కిల్: వస్తు సేవల పన్ను(జీఎస్టీ)పై ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం వాణిజ్య పన్నుల శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో జీఎస్టీపై గ్రామ సభలు నిర్వహించాలన్నారు. జీఎస్టీతో చిన్న వ్యాపారస్తులకు నష్టపోతారంటూ అనేక ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. 20 లక్షల కరపత్రాలు ముద్రించి గ్రామస్థాయి నుంచి పంపిణీ చేయాలన్నారు. సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్లు వై.కిరణ్‌కుమార్, వి.రఘునాథ్, టెక్స్‌టైల్స్, ఫార్మాసుటికల్స్, ఎలక్ట్రికల్, గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆక్వాలో నిషేధిత మందుల వాడకాన్ని నియంత్రించాలి

ఆక్వాలో నిషేధిత మందుల వాడకాన్ని నియంత్రించాలని కలెక్టర్ బి. లక్ష్మీకాంతం పేర్కొన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆక్వా జోన్స్, నిషేధిత మందుల వాడకం, పెండింగ్ అనుమతులపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా ఆక్వా రంగం రాష్ట్రంలో గణనీయమైన ప్రగతి సాధిస్తోందన్నారు. రెండేళ్లుగా జిల్లా నుంచి 11 వేల కోట్ల ఉత్పత్తులను ఎగుమతి చేసి స్థూల జాతీయోత్పత్తిలో 18 శాతం వృద్ధిని సాధిస్తున్నామన్నారు. జిల్లాలో నీటి లభ్యత, భూసారం ఆధారంగా వ్యవసాయానికి పనికిరాని భూములను గుర్తించి నివేదిక రూపొందించాలన్నారు. జిల్లాను నాలుగు జోన్లుగా విభజిస్తూ ఉప్పు, మంచినీటి చెరువుల్లో చేపల పెంపకానికి అనుకూలమైన భూముల వివరాలతో నివేదిక రూపొందించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గందం చంద్రుడు, డీఆర్‌డీవో ఎం. వేణుగోపాలరెడ్డి, మత్స్యశాఖ జేడీ యాకూల్ భాషా, డిప్యూటీ డైరెక్టరు శ్రీహరి, అసిస్టెంట్ డైరెక్టరు పి. సురేష్, స్టేట్ ఫిషరీస్ ఎడ్వజరీ ఎం. సీతారామరాజు, ఆక్వా రైతు సత్యనారాయణ, పర్యావరణ వేత్త జి. నరసింహారావు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు జిల్లా జట్లు ఎంపిక

లబ్బీపేట స్పోర్ట్స్: వైఎస్సార్ కడప జిల్లాలో ఈ నెల 19 నుంచి 21 వరకు నిర్వహించే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌కు జిల్లా బాలబాలికల జట్లను జిల్లా కార్యదర్శి ఎ.రాఘవేంద్రరావు బుధవారం ప్రకటించారు. జట్లను ఆంధ్రా లయోలా కళాశాలలో ఎంపిక చేశామన్నారు. జట్లకు కోచ్‌గా డి.వి.వి. వినాయక్‌ప్రసాద్, మేనేజర్‌గా పీడీ జి.గురునాథం వ్యవహరిస్తారన్నారు.

అండర్-14 బాలుర జట్టు: ఆయుష్‌రాజ్, ఎ.వెంకటేష్, వై.జశ్వంత్‌సాయి, ఎం.రవితేజ, ఆర్.ఎస్.శ్రీనివాస్, **బాలికల జట్టు:** ఇ.రితిక, ఎం.జ్యోతిక, ఎం.హారిక, త్రివేని, ఎస్.నాగధాత్రి, ఆర్.భాగ్యలక్ష్మి **అండర్-16 బాలుర జట్టు:** బి.భరత్, బి.దుర్గారావు, వి.కె.విశాల్, వి.ఆదిత్యసాయి, కె.గోపాలకృష్ణా, కె.వెంకట్రావు, ఆర్.వెంకటేష్, ఆర్‌వైబిఎస్ అంకారావు, సిహెచ్.దయావర్ధన్, టి.ఎల్.గురునాథం, పి.గోపి, ఎం.సాయి **బాలికల జట్టు**: మౌనిక, విజయలక్ష్మి, ఎం.బిందులత, ఎం.తేజశ్రీ, కె.సంగీత, ఎం.సాయి హర్షితా, బి.గాయత్రి, టి.లిఖితా, బి.సృజనా, ఎం.నాగమణి, యు.సుష్మా, ఎన్.థెరిస్సా, ఎం.అనూషా, పి.లోకేశ్వరమ్మ, జి.త్రివేణి, మేఘన **అండర్-10 బాలుర జట్టు:** ఎస్ఎస్‌వి రోహిత్, సిహెచ్.అశోక్‌కుమార్, నవీన్‌బాబు, జి.రవిచంద్, డి.వి.సుబ్బారెడ్డి, ఎ.మునీంద్రకుమార్, బి.గోపి, ఎం.పవన్‌కళ్యాణ్, డి.సాయికుషల్, డి.వికాస్, రహీమ్ భాజీ, జి.శివాజీ, పి.మురళీకృష్ణ, ఎం.నాగభూషణ్, కె.కిషోర్, ఎ.ఏడుకొండలు, డి.శ్రీకాంత్, అర్జున్, బి.రాహుల్‌కుమార్ ఎంపికయ్యారు.

బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షుడిగా వెంకటనారాయణ

ఆంధ్రజ్యోతి, విజయవాడ: బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షుడిగా స్వర్ణ వెంకటనారాయణ ఎన్నికయ్యారు. గవర్నరుపేటలోని సొసైటీ హాల్లో బుధవారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2017-2018 వార్షిక కాలానికి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా టి.మనోహరనాయుడు (విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్), కార్యదర్శిగా కె.లక్ష్మయ్య (ప్రజాశక్తి బుక్‌హౌస్), సహాయ కార్యదర్శిగా ఐఎన్‌వి సంతోష్‌చక్రవర్తి(అక్షయ బుక్‌కార్నర్), కోశాధికారిగా కె.రవి (నవసాహితి బుక్‌హౌస్) ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా బెల్లపు బాబ్జీ, ఎ.భాస్కరరావు, కెవి. చౌదరి, బి.రవికుమార్, ఎన్.రామ్‌ప్రసాద్, డి.తిరుమలేష్‌కుమార్, ఎం.విశ్వేశ్వరరావు, ఎన్.ఎస్ నాగిరెడ్డి, ఎ.రాము, ఎబిఎస్ సాయిరామ్, జి.రమేష్, కొల్లూరి జంపాకృష్ణ, కిషోర్‌లను ఎన్నుకున్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంవీ నారాయణ, కె.శ్రీనివాస్, సలహాదారులుగా విక్రం రామస్వామి, ఎం.రామారావులను నియమించారు. నవ్యాంధ్రపుస్తక సంబరాల నిర్వహణకు వేరొక ఉపకమిటీకి గౌరవాధ్యక్షుడిగా డి.అశోక్‌కుమార్, సమన్వయకర్తగా ఎమెస్కో అధినేత డి.విజయకుమార్ వ్యవహరించనున్నారు.

గ్రూప్-1 పరీక్షలకు సర్వం సిద్ధం

● నేటి నుంచి ఆరు రోజుల పాటు..

ఆంధ్రజ్యోతి, విజయవాడ: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభంకానున్నాయి. జిల్లాలోని నాలుగు పరీక్షా కేంద్రాల్లో ఆరు రోజుల పాటు నిర్వహించనున్న పరీక్షల్లో 1359 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు జరిగే పరీక్షలకు జిల్లా యంత్రాంగం క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లు చేసింది. పరీక్షల నిర్వహణ నిమిత్తం ఇద్దరు లైజన్ అధికారులు, నలుగురు అసిస్టెంట్ లైజన్ అధికారులను కేటాయించారు. ఈ సందర్భంగా అధికారులు, అభ్యర్థులు పాటించాల్సిన అంశాలపై జిల్లా యంత్రాంగం కొన్ని సూచనలు చేసింది.

- అభ్యర్థులను ఉదయం 9 గంటల నుంచి 9.45 వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. తదుపరి వచ్చేవారికి అనుమతి ఉండదు.
- హాల్ టికెట్‌పై అభ్యర్థులు పాటించాల్సిన అన్ని విషయాలు పొందుపరిచారు. కాబట్టి అభ్యర్థులు ఆ సూచనలను తప్పనిసరిగా పాటించాల్సిందిగా సూచించారు.
- అభ్యర్థులు పరీక్ష పూర్తయ్యేదాకా తప్పనిసరిగా పరీక్ష కేంద్రంలోనే ఉండాలి. బయటకు వెళ్లకూడదు.
- అభ్యర్థులు ఎలాంటి సెల్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు తమ వెంట తీసుకువెళ్లకూడదు.
- చీఫ్ సూపరింటెండెంట్స్ అందరూ పరీక్ష కేంద్రాల్లో కేంద్రం కోడ్, పరీక్ష సమయం, తదితర వివరాలతో కూడిన బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలి. పరీక్ష సమయంలో అభ్యర్థులకు కేటాయించిన రూంలు, హాల్ టికెట్ నెంబర్ల వివరాలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలి.
- అభ్యర్థుల కోసం తాగునీటి సదుపాయం, టాయిలెట్స్, లైటింగ్ తదితర ఏర్పాట్లు చేయాలి.
- లైజన్ అధికారులు పరీక్ష కేంద్రాలను ముందుగా తనిఖీ చేసి, సిటింగ్ ఏర్పాట్లు మొదలైనవి పరిశీలించాలి.
- జిల్లా వైద్య శాఖాధికారి అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రాథమిక చికిత్స కోసం సిబ్బందిని నియమించడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో ఉంచేలా చూడాలని ఆదేశించారు.
- అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి పంపే ముందు హాల్ టికెట్స్, గుర్తింపు కార్డులు పరిశీలించాలి.

పరీక్ష తేది	పేపర్	సమయం
17.8.17(గురువారం)	జనరల్ ఇంగ్లీషు	10 గంటల నుంచి 1 వరకు
19.8.17(శనివారం)	పేపర్-1	10 గంటల నుంచి 1 వరకు
21.8.17(సోమవారం)	పేపర్-2	10 గంటల నుంచి 1 వరకు
23.8.17(బుధవారం)	పేపర్-3	10 గంటల నుంచి 1 వరకు
26.8.17(శనివారం)	పేపర్-4	10 గంటల నుంచి 1 వరకు
28.8.17(సోమవారం)	పేపర్-5	10 గంటల నుంచి 1 వరకు

ఆదినారాయణరెడ్డిని అరెస్ట్ చేయాలి

● మంత్రి వ్యాఖ్యలపై భగ్గుమన్న దళిత సంఘాలు

విజయవాడ సెంట్రల్: దళితులను కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన మార్కెటింగ్‌శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డిని తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలని, ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం అరెస్ట్ చేయాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ఫ్రాన్సిస్ రాజు ఆధ్వర్యంలో బుధవారం తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నేతలు ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు నటరాజ్, ఎస్సీ, ఎస్టీ హక్కుల సంఘం కార్యదర్శి బందెల కిరణ్‌రాజు, సాధన ఎడిటర్ దిలీప్‌కుమార్, ఏఐఏయుఎస్ అధ్యక్షుడు సంతోష్‌కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు విఠల్ పాల్గొన్నారు.

మంత్రి పదవి నుంచి తొలగించాలి.. దళిత హక్కుల పోరాట సమితి

దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి మండలి నుంచి తొలగించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు ముఖ్యమంత్రి చంద్రబాబును డిమాండ్ చేశారు దళితులను కించపరిచిన మంత్రిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

మంత్రి వ్యాఖల్ని ఖండించిన ఏపీసీసీ

దళితులపై వివాదస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలను ఏపీ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ కొరివి వినయ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. మంత్రి మాటలు సరికావని, మంత్రి హుందాగా ప్రవర్తించాలని హితవు పలికారు.

దళితులకు క్షమాపణ చెప్పాలి: సీపీఎం

మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులకు క్షమాపణ చెప్పాలని సీపీఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలపై సిఎం స్పందించలేదన్నారు. మంత్రిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న దళిత సంఘాలు

కేసు నమోదు చేయాలి: బీఎస్పీ

విజయవాడ: మంత్రి పదవి నుంచి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షుడు రవి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులను కించపరిచే విధంగా మాట్లాడారన్నారు. వారికి చదువు రాదు, శుభ్రంగా ఉండరు వంటి వ్యాఖ్యలు చేశారన్నారు. గతంలో సీఎం చంద్రబాబు కూడా దళితులుగా పుట్టాలని ఎవరు అనుకోరంటూ చేసిన వ్యాఖ్యలే ఇప్పుడు మంత్రివర్గంలోని కొందరు మాట్లాడుతున్నారన్నారు.

అర్చకులకు బయోమెట్రిక్ తొలగించాలి

● దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ అనురాధకు వినతిపత్రం అందజేసిన రాష్ట్ర అర్చక సమాఖ్య

గొల్లపూడి: దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులకు బయోమెట్రిక్ విధానాన్ని తొలగించాలంటూ ఏపీ అర్చక సమాఖ్య రాష్ట్ర నాయకులు బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ అనురాధను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ దేవస్థానాల్లో పని చేస్తున్న అర్చకులకు బయోమెట్రిక్ విధానం అమలు చేయాలంటూ కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయన్నారు. అర్చకులు విధులు నిర్వహించడానికి నిర్ణీత సమయమంటూ ఉండదని, భక్తుల రద్దీని బట్టీ సేవలందిస్తామని తెలిపారు. పర్వదినాలు అనగా కార్తీకమాసం, శరన్నవరాత్రులు, బ్రహ్మోత్సవాల సమయంలో కనీసం 18 గంటలకు పైగా పని చేయవల్సివస్తుందన్నారు. బయోమెట్రిక్ విధానం వల్ల అర్చకులు ఇబ్బందులకు గురవుతారని పేర్కొన్నారు. దీనిపై చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరినట్లు తెలిపారు. ఆమె సమస్యను అర్థం చేసుకున్నారని సానుకూలంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

కొందరు ప్రభుత్వంపై బురద జల్లుతున్నారు....


రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పూర్వ వైభవం తీసుకొస్తుంటే కొందరు ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ఏపీ అర్చక సమైక్య సభ్యులు తెలిపారు. అర్చకులకు నెలకు రూ.పది వేలు ఇవ్వడానికి కమిషనర్ అనురాధ నిర్ణయం తీసుకొన్నారని, ఇప్పటికే కొంత మందికి రూ.10 వేలు అందిస్తున్నారని తెలిపారు. అయితే కొంత మంది అర్చకులకు జీతాలు ఇవ్వడం లేదని దుష్ప్రచారం చేస్తున్నారని, జీతాలు రాని అర్చకులకు జీతాలు ఇవ్వనున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకంఠం నందీశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరి కె.వి.ఎస్.ఆర్.ఆచార్యులు, ఉపాధ్యక్షుడు కళ్లేపల్లి ఫణికుమార్, ఎం.శేషాచార్యులు, ప్రధాన కార్యదర్శి అగ్నిహోత్రం ఆత్రేయబాబు, ఫణి గోపాల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల లక్ష్మినరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త డిజైన్లు సిద్ధం

- 24, 25 తేదీల్లో నార్మన్ ఫోస్టర్ ఆకృతుల సమర్పణ
- సీఎం సూచనలకు అనుగుణంగా మార్పుచేర్పులతో శాసనసభ, హైకోర్టు డిజైన్లు
- పరిపాలనా నగరపు మాస్టర్ ప్లాన్ సైతం అప్పటికి తయార్
- సెప్టెంబర్ 30న నిర్మాణ పనులకు శ్రీకారం
- పోలీస్ హెడ్‌క్వార్టర్స్ మాదిరిగా అన్ని భవనాలూ విలక్షణంగా ఉండాలన్న సీఎం
- కనకదుర్గమ్మ వారధి కూడలిలో సాండ్‌స్టోన్‌తో 27 అడుగుల ఎత్తయిన 'బుద్ధ చక్ర'
- ప్రహరీ గోడల్లేని శాఖమూరు పార్కు, ఐకానిక్ బ్రిడ్జి నమూనాల పరిశీలన
- రాజధాని అందాన్ని ద్విగుణీకృతం చేసేలా మొత్తం 5 ఐకానిక్ వంతెనల నిర్మాణం
- ఏపీ సీఆర్డీఏపై సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

(ఆంధ్రజ్యోతి, అమరావతి) రాజధానిలో ఐకానిక్ కట్టడాలుగా నిర్మించదలచిన శాసనసభ, హైకోర్టులకు గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన సూచనలకు అనుగుణంగా కొత్త డిజైన్లను సిద్ధం చేసినట్లు మాస్టర్ ఆర్కిటెక్ట్ నార్మన్ ఫోస్టర్ ప్లస్ పార్ట్‌నర్స్ ప్రతినిధులు తెలిపారు. ఇటీవలి సమావేశాల్లో సీఎం సూచించిన ప్రకారం అసెంబ్లీ భవనాన్ని ప్రఖ్యాత కోహినూర్ వజ్రాకారంలో, హైకోర్టు భవంతిని బౌద్ధ స్థూపాకారంలో మార్చి, ఈ నూతన ఆకృతులను రూపొందించినట్లు ఆ బృందం ప్రతినిధి క్రిష్ చెప్పారు. బుధవారం రాత్రి వెలగపూడిలోని సచివాలయం నుంచి సీఎం మాస్టర్ ఆర్కిటెక్ట్ ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ నెల 24, 25 తేదీల్లో అసెంబ్లీ, హైకోర్టుల ఫైనల్ డిజైన్లతోపాటు అమరావతి పరిపాలనానగరానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌పై రూపొందించిన సుమారు 400 పేజీల నివేదికను కూడా సమర్పిస్తామని క్రిష్ సీఎంకు తెలిపారు. హైకోర్టు భవంతికి సంబంధించిన నిర్మాణ, విస్తరణ ప్రతిపాదనలు, వినియోగించాల్సిన నిర్మాణ సామగ్రి గురించి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మంగళగిరి వద్ద నూతనంగా నిర్మించిన రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయ భవంతుల గురించి ప్రస్తావించి, అవి తమకెంతో నచ్చాయన్నారు. చుట్టూ చక్కటి పచ్చదనంతో, ఆహ్లాదకర వాతావరణం మధ్య ఐకానిక్ కట్టడాల మాదిరిగా వాటిని తీర్చిదిద్దారని ప్రశంసిస్తూ, రాజధానిలోని ప్రతి భవనాన్ని అదేవిధంగా విలక్షణంగా నిర్మించాలని సూచించారు. తాము సూచించినవిధంగా నిర్మాణాలు చేపట్టడంలో ఏమైనా పరిమితులు, ఇబ్బందులు ఎదురయ్యే పక్షంలో నిస్సంకోచంగా తెలియజేయాలని కోరారు. ముందస్తుగా మరికొన్ని ప్రత్యామ్నాయ ఆకృతులను సిద్ధంచేసి, ఉంచుకోవాలన్నారు. అంతిమంగా అమరావతిలో నిర్మించనున్న శాసనసభ, హైకోర్టు భవంతులు ప్రపంచంలోనే అత్యుత్తమమైనవిగా పేరు తెచ్చుకోవాలన్నదే తమ ఉద్దేశంగా పేర్కొన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 30న నిర్మాణ పనులు ప్రారంభించాలని నిర్ణయించుకున్నామని, ఆ లోగా ఫైనల్ డిజైన్లు, సవివర ప్రణాళికలు సిద్ధమయ్యేలా కార్యాచరణ రూపొందించుకున్నామని ఏపీ సీఆర్డీఏ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ సీఎంకు తెలిపారు. కాగా.. విజయవాడలోని కనకదుర్గమ్మ వారధి కూడలిలో ప్రతిపాదించిన 'బుద్ధ చక్ర'పై అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) సినీ కళాదర్శకుడు ఆనందసాయి ఆధ్వర్యంలో రూపొందింపజేసిన కొన్ని ఆకృతులను సమావేశంలో ప్రదర్శించగా, వాటిని సీఎం ఆమోదించారు. ఆ ప్రకారం 27 అడుగుల ఎత్తయిన బుద్ధ చక్రను ఆ ప్రదేశంలో నిర్మించనున్నారు. పీఠంతో కలుపుకుని, దీని మొత్తం ఎత్తు 40 అడుగులు ఉంటుంది. పూర్తిగా సాండ్‌స్టోన్‌తో, ప్రత్యేక యంత్రసామగ్రి సాయంతో నిర్మించే బుద్ధచక్ర తయారీ 4 నెలల్లో పూర్తవుతుంది. కేవలం రాతి నిర్మాణానికే సుమారు రూ.9 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. 2018, జనవరి నాటికల్లా మొత్తం కట్టడాన్ని పూర్తి చేస్తామని ఏడీసీ సీఎండీ డి.లక్ష్మీపార్థసారథి తెలిపారు. రాజధానిలోని శాఖమూరు వద్ద 241 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న రీజియనల్ పార్క్‌ను ప్రహరీ గోడల్లేకుండా నిర్మించాలంటూ గతంలో ముఖ్యమంత్రి చేసిన సూచనను అనుసరించి ఏడీసీ కొన్ని ప్రతిపాదనలను సిద్ధంచేసి, సమర్పించింది. రాజధానిలోని ఏ నిర్మాణానికీ ప్రహరీ అవసరం లేని రీతిలో, అందమైన ప్రవేశద్వారాలతో తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. అమరావతి పరిపాలనా నగరం నుంచి కృష్ణా జిల్లాలోని ఇబ్రహీంపట్నం వద్ద ఉన్న పవిత్ర సంగమం వరకు కృష్ణానదిపై నిర్మించదలచిన ఐకానిక్ బ్రిడ్జికి సంబంధించిన కొన్ని డిజైన్లను కూడా ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి చూపారు. రాజధాని సౌందర్యాన్ని ఇనుమడింపజేసేలా మొత్తం 5 ఐకానిక్ వంతెనలను నిర్మించబోతున్నట్లు సీఎం ఈ సందర్భంగా అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి, సీఆర్డీఏ ఉపాధ్యక్షుడు పి.నారాయణ, సీఆర్డీఏ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్, సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీశ్‌చంద్ర, అదనపు కార్యదర్శి ఏవీ రాజమౌళి తదితరులు కూడా పాల్గొన్నారు.

రూ.పది కోట్లతో ఇస్కాన్‌లో అభివృద్ధి పనులు



తాడేపల్లి: సుమారు రూ. పది కోట్ల వ్యయంతో ఉండవల్లి కరకట్ట వద్ద గల ఇస్కాన్ శ్రీకృష్ణమందిరం ప్రాంగణంలో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్టు ఇస్కాన్ ప్రతినిధి రామ్‌మురారీదాస్ చెప్పారు. ఇస్కాన్‌లోని రాధేశ్యామ్ మందిరానికి సంబంధించి విస్తరణపనుల్లో భాగంగా ప్రతిరోజూ ప్రార్ధనల కోసం ప్రార్ధనా మందిరం, ప్రహరీ నిర్మాణ పనులు నిర్వహిస్తున్నామన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా మందిరాన్ని విస్తరిస్తున్నామని ఆయన అన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయి సదుపాయాలతో చేపట్టిన ఈ పనులు వచ్చే ఏడాది కల్లా పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జిల్లాలో కొండవీడు కోట వద్ద వేగవంతంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, కొండవీడు ప్రపంచ ప్రఖ్యాత ప్రాంతంగా పేరొందుతుందని ఇస్కాన్ ప్రతినిధి రామ్‌మురారీదాస్ అన్నారు.

మూడు రోజులుగా ఉండవల్లి కరకట్ట వద్ద వున్న ఇస్కాన్ కృష్ణ మందిరంలో జరుగుతున్న కృష్ణాష్టమి వేడుకలు బుధవారంతో ముగిశాయి. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నరసరావుపేటలో క్రీడల శిక్షణ కేంద్రం

- నేడు అకాడమీని ప్రారంభించనున్న స్పీకర్ కోడెల, మంత్రి రవీంద్ర
- తైక్వాండో, వెయిట్ లిఫ్టింగ్ క్రీడల్లో శిక్షణ
- 40 మందికి ప్రవేశం



స్టేడియంలోని ఇండోర్ తైక్వాండో కోర్టు

నరసరావుపేట: నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడాప్రాంగణం క్రీడలకు శిక్షణ కేంద్రంగా రూపాంతరం చెందుతున్నది. ఈ ప్రాంగణంలో స్పోర్ట్స్ అకాడమీని శాప్ ఏర్పాటుచేస్తున్నది. ఈ శిక్షణ కేంద్రాన్ని గురువారం శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు, క్రీడలశాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి శాప్ ఏర్పాట్లు చేస్తోం ది. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాపోటీల నిర్వ హణకు ఇప్పటికే ఈ స్టేడియం వేదికగా నిలిచింది. క్రీడా శిక్షణ కేంద్రాన్ని కూడా శాప్ ఏర్పాటు చేస్తుండటంతో ఈ ప్రాంతంలో ఉత్తమ క్రీడాకారులు తయారవ్వటానికి స్టేడి యం దోహద పడనుంది. శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు విశేష కృషితో స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటవుతోంది.

స్టేడియంలో ప్రారంభం కానున్న స్పోర్ట్స్ అకాడమీలో రెండు క్రీడలకు శిక్షణ ఇస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా ఆరు స్పోర్ట్స్ అకాడమీలను ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్నది. దీనిలో భాగంగా ఇక్కడ ఏర్పాటు చేసే శిక్షణ కేంద్రాన్ని శాప్ రెండు క్రీడలను కేటా యించింది. తైక్వాండో, వెయిట్ లిఫ్టింగ్ క్రీడల్లో స్టేడియంలో శిక్షణఇస్తారు. ఒక్కొక్క విభాగంలో 20మంది క్రీడాకారులకు ప్రవేశం కల్పిస్తారు. జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి ఆయా క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడా కారులను ఎంపికచేసి ఈ అకాడమీలో శిక్షణ ఇస్తారు. అకాడమీకి ఎంపికయ్యే క్రీడా కారులకు భోజనం, వసతి కల్పిస్తారు. 15నుంచి 18 ఏళ్ళలోపు బాలురను శిక్షణ కేంద్రానికి ఎంపిక చేస్తారు. త్వరలో రాష్ట్రస్థాయిలో జరగనున్న తైక్వాండో, వెయిట్ లిఫ్టింగ్ సెలక్షన్స్‌లో అకాడమీకి క్రీడా కారులను ఎంపిక చేస్తారు.

అకాడమీలో సదరు క్రీడాంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ విధానాన్ని అమలుచేస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఒకే ఏజెన్సీకి అకాడమీల్లో క్రీడాకారుల శిక్షణ బాధ్యతలను ప్రభుత్వం అప్పగిస్తున్నది. ఈ ఏజెన్సీ ఒక్కొక్క క్రీడకు సంబంధించి ఇద్దరు కోచ్‌లను నియమిస్తుంది. ప్రతి రోజూ శిక్షణ ఇస్తారు. సదరు విద్యార్థులకు స్థానిక స్కూల్స్, కళాశాలల్లో విద్యనభ్యసించే అవకాశాన్ని కూడా ఏజెన్సీ కల్పిస్తుంది. ఇక్కడ శిక్షణపొందే క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జరిగే పోటీల్లో పాల్గొంటారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్పీకర్ డాక్టర్ కోడె, క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇన్‌చార్జి మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి నక్కా ఆనందబాబు, పలువురు ఎమ్మెల్యేలు, ఎం పీలు, శాప్ ఎండీ బంగార్రాజు, క్రీడల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం హాజర వుతున్నట్టు స్టేడియం కమిటీ కన్వీనర్ మందాడి రవికుమార్ తెలిపారు. క్రీడాభిమానులు, క్రీడాకారులు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

సచివాలయంలో కేంద్రమంత్రి





కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియాపాటిల్ బుధవారం రాజధాని అమరావతికి విచ్చేశారు. ఇండోయూకే హెల్త్‌సిటీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు కేంద్రమంత్రి విజయవాడ వచ్చారు. అక్కడ నుంచి మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, విజయవాడ ఎంపీ కేశినేని నానిలతో కలసి వెలగపూడి వచ్చారు. తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ, శాసనమండలి భవనాలను తిలకించారు. కేంద్రమంత్రి అనుప్రియాపాటిల్‌కు మంత్రి నారాయణ, ఎంపీ నాని సచివాలయం, అసెంబ్లీ నిర్మాణాల గురించి వివరించారు. వారితోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

- విజయవాడ

పిల్లల ఆటల ప్రపంచం

పిల్లలది ఓ ప్రత్యేక ప్రపంచం. ఆ ప్రపంచంలోకి పెద్దవాళ్ల ప్రవేశాన్ని అంతగా ఇష్టపడరు. తోడుగా అక్కచెల్లెళ్లనో, అన్నదమ్ముల్నో, స్నేహితుల్నో, చుట్టుపక్కల పిల్లల్నో పోగేసుకుని ఆడటానికి ఇష్టపడతారు. వెనకటి రోజుల్లో ఇళ్లు రకరకాల గదులు, వరండాలతో సువిశాలంగా ఉండేవి. పిల్లలు ఏదో మూలకు చేరి ఆడుకునేవారు. లేకుంటే పెరట్లోని చెట్లో, వంట పాకలో, పశువుల పాకలనో ఆటస్థలాలుగా మలచుకునేవారు. నేటి తరం పిల్లలకు అలాంటి అవకాశమే ఉండటం లేదు. ఇంటిలోనే ఆడుకోవాలి. పల్లెల్లో సైతం అలాంటి వాతావరణమే ఉంటోంది. ఈ క్రమంలోనే నగరంలోని కొంత మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు అలనాటి ఆటలు అనుభవంలోకి వచ్చేలా ఇంటిలోనే ఏర్పాట్లు చేస్తున్నారు. వారి అభిరుచిని దృష్టిలో ఉంచుకుని నగరంలోని కొన్ని దుకాణాల్లో ప్లేటెంట్స్‌ను వైవిధ్యభరితంగా అందుబాటులోకి తెస్తున్నారు. కొత్త బొమ్మలు, పజిల్స్, కథల పుస్తకాలు, కామిక్ స్టోరీలు.. ఇలా ఎన్ని కొనిచ్చినా ఇంకా ఏదో కావాలని మారాం చేసే పిల్లలకు సరికొత్త ప్లేటెంట్స్ తెగనచ్చేశాయి. హద్దుల్లేని వారి సంతోషం చూసి పేరెంట్స్ తెగ మురిసిపోతున్నారు.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్

● ఆటల పందిళ్లు వచ్చేశాయి. ● దాగుడుమూతలు, దొంగా పోలీస్ వాటిలోనే... ● బుడతల ప్రైవసీకి వేదికలుగా ప్లేటెంట్స్ ● ఆటాడుకుందాం రా. ● స్నేహితులకు సాదరంగా ఆహ్వానం ● చిన్నారులకు కావాల్సినంత వినోదం, వికాసం

● ఆటల పందిళ్లతో ఎలక్ట్రానిక్ గాడ్జెట్లకు దూరం

ఇంటా బయటా కూడా ప్లేటెంట్లలో హాయిగా ఆడుకోగలగడం సౌకర్యంగా ఉంటుంది. ఆటల పందిళ్లు వారి ఆటలకు హద్దులే కానీ, ఆనందానికి కాదు. వాటిని కొనివ్వడం వలన చిన్నారులు స్నేహితులను తమ చిన్న సామ్రాజ్యంలోకి సాదరంగా ఆహ్వానిస్తూ ఆడుకుంటున్నారు. ప్లేటెంట్లు అందుబాటులోకి వచ్చిన చోట పిల్లలు టీవీలు, సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్లకు దూరంగా ఉంటున్నట్లు కొందరి అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రైవసీ కోరుకునే గడుగ్గాయిలు మాత్రం ఆటలకే కాకుండా పడుకోవడానికి, చదువులకు, పెయింటింగ్, ఇతర హాబీలకు కూడా వాటినే వాడుతున్నారు. అలిగితే ఇవే వారి అలకపాన్పులవుతున్నాయి.







● బెడ్‌రూమ్‌లకు అందం

ప్లేటెంట్లలో బోలెడు రకాలున్నాయి. పెంకుటింటినో, ఓ పెద్ద భవంతినో, రాజభవనాన్నో, రాణిగారి అంతఃపురాన్నో, పొదరింటినో తలపించేవి కొన్నయితే, కెఫేలు, హోటళ్లలా ఉండేవి మరికొన్ని. రైలు, కారు, బస్సు.. వంటి వాహనాలు, జంతువుల ఆకారాల్లో ఉండేవి ఇంకొన్ని మొత్తమ్మీద పిల్లలు మెచ్చేవిగానే ఉంటున్నాయి. దాగుడుమూతలు ఆడుకునేందుకు వీలుగా పొడవాటి పైప్‌లైన్ల మాదిరిగానూ కొన్ని టెంట్‌లు ఉంటున్నాయి. వీటిని ఇంటిలోనే కాదు ఆరుబయట స్థలం ఉన్నవాళ్లు లాన్‌ల్లోనూ వేసుకోవచ్చు. లేదంటే ఏ పార్క్‌కో వెళ్లినప్పుడు అక్కడ వాళ్లు హాయిగా ఆడుకునేందుకు వెంట తీసుకెళ్లవచ్చు. కాస్త పెద్ద పిల్లల కోసం వాళ్ల బెడ్‌రూమ్‌లోనే శాశ్వతంగా ఉండేలా మందపాటి క్లాత్ టెంట్‌ను కూడా ఏర్పాటు చేయవచ్చు. దీనివల్ల గదికో వినూత్నమైన లుక్ కూడా వస్తుంది. ఎంత పెద్దవాళ్లయినా ఒక్కో సందర్భంలో టెంట్‌ల్లో గడపడమంటే భలే సరదాగా ఉంటుంది. పిల్లల సంగతి ఇక చెప్పక్కర్లేదు. పిల్లల పుట్టిన రోజులకు ఇచ్చేందుకు ప్లేటెంట్‌లు చక్కని బహుమతులుగా మారుతున్నాయి. పైగా వాటిలో ఆడే చిన్ననాటి ఆటలన్నీ చిరు మనస్సుల్లో ఎప్పటికీ మధురస్మృతులుగానే మిగిలిపోతాయి మరి..!

● ఆడుకుని మడత పెట్టేసుకునే సౌలభ్యం

ఆకర్షణీయమైన రంగుల్లో వైవిధ్యభరితమైన డిజైన్లలో ప్లేటెంట్‌లు రెడీమేడ్ మార్కెట్‌లో దొరుకుతున్నాయి. వీటిని ఎలా మడవాలి? ఎలా తెరవాలి? అనే విషయాలన్నీ వాటితో పాటు వచ్చే యూజర్స్ మాన్యువల్‌లో ఉంటాయి. కాటన్ కాన్వాస్, పాలియెస్టర్ టఫీటా... వంటి రకరకాల మెటీరియల్స్‌లో అవి లభిస్తున్నాయి. పిల్లలే స్వయంగా టెంట్ వేసుకునే సౌలభ్యమూ ఉంటుంది. మరీ చిన్న పిల్లలైతే పెద్దల సాయంతో వేసుకోవచ్చు. రాడ్‌లు, కట్టెలు, తాళ్లూ, క్లాత్‌లు అన్నీ ఒకే ప్యాకెట్‌లో వస్తాయి. ఎలా వేయాలో క్యాటలాగ్‌లో పొందుపరుస్తారు. అవసరమైనప్పుడు వేసుకుని తరువాత మళ్లీ మడతపెట్టేయవచ్చు.

ప్రతి మొక్క ప్రత్యేకం

● రాష్ట్ర స్థాయి ప్రథమ సేంద్రీయ, నర్సరీ ఎక్స్‌పోలో ఆకట్టుకుంటున్న ఉద్యాన ఉత్పత్తులు



ఒక్క చిన్న మొక్క రూ.35 వేలు, ల్యాండ్ స్కేపింగ్‌కు ఉపకరించే రెడీమేడ్ వృక్షం రూ.40వేలు, ఆకర్షణ మొక్కలైతే రూ.20వేల పైమాటే, లక్కీ ప్లాంట్‌లు రూ.15 వేలకు పైగానే ఉన్నాయి. చిట్టి మహావృక్షాలుగా పిలువబడే బోన్సాయి మొక్క రూ.10వేలకు పైగానే ఉంది. ఇవి నమూనా మాత్రమే. ఇంకా ఆకర్షణీమైన మొక్కలు, పూల వనాలు చాలానే ఎక్స్‌పోలో కొలువుదీరాయి. నేలతల్లిని నమ్ముకుని సిరులు పండించిన ఆదర్శరైతుల అనుభవాలు ఎక్స్‌పోలో ప్రదర్శితమై అందరిలోనూ స్ఫూర్తిని నింపాయి. పుడమితల్లి పరవశించేలా పుష్పాలు, ఇతర అలంకరణ మొక్కల స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఎక్స్‌పోను వీక్షించడానికి సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆయా స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన మొక్కలు, పూల కుండీల వద్ద సందర్శకులు సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు. కడియపు లంక నర్సరీ పూల మొక్కలు అదరహో అనిపించాయి. అమృతకుమారి ప్రదర్శించిన బోన్సాయ్ మొక్కల అందాలు కట్టిపడేశాయి. గోఆధారిత సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్, ఏపీ రైతు సాధికారిత సంస్థ ఏర్పాటు చేసిన సేంద్రీయ వ్యవసాయ ప్రదర్శన పచ్చదనపు సిరులను కళ్లకు కట్టాయి. మైక్రో ఇరిగేషన్‌లో భాగంగా డ్రిప్, స్ప్రింక్లర్‌లతో వివిధ రకాల పంటలకు తడులు ఇచ్చే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ యాంత్రీకరణకు అవసరమైన సకల ఉత్పత్తులు ప్రదర్శనలో కొలువుదీరాయి. ఈ సందర్భంగా ఎక్స్‌పోకు విచ్చేసిన రైతులు, శాస్త్రవేత్తలు, నిపుణులు ఆంధ్రజ్యోతితో తమ అనుభవాలు పంచుకున్నారు. వారేమన్నారంటే...

ఏటా కొత్త రకాలు సృష్టిస్తుంటాం.



పల్ల వెంకటేష్, ఎస్.ఎస్.ఎన్ గ్రీన్స్, కడియపులంక

మా తాత వెంకన్న వికలాంగుడు. ఆయనే ఈ నర్సరీ స్థాపించారు. నర్సరీ పర్యవేక్షణకు నేనే బయోటెక్నాలజీలో బీటెక్ చేశాను. అలంకరణ మొక్కలకు యూరోప్‌లో మంచి మార్కెట్ ఉంది. ఢిల్లీ, ముంబయి, చెన్నైలలో సంపన్నులు మా వద్దకు వచ్చి మొక్కలు తీసుకువెళ్తుంటారు.

పసిపిల్లల మాదిరి చూసుకోవాలి



పి.విజయలక్ష్మి, ఆదర్శ ఉద్యానరైతు, అనంతపురం

40 ఏళ్లుగా పండ్ల తోటలు వేస్తున్నాను. జాతీయ స్థాయిలో ఉత్తమ ఉద్యాన రైతుగా పురస్కారాలు పొందాను. పండ్ల తోటలను పసిపిల్లల కన్నా మిన్నగా చూసుకుంటే అవి ఆర్థికంగా ఆదుకుంటాయి. పీజీ చేశాను. ఎన్నో ఉద్యోగావకాశాలు వచ్చాయి. పండ్ల తోటలపై మమకారంతో ఆ వైపు చూడలేదు.

ప్రపంచ వ్యవసాయంలో సేంద్రీయం వాటా ఒక్క శాతమే



డాక్టర్ పి.వి.ఎస్.ఎం.గౌరి, అపెడా పూర్వ సలహాదారు

ప్రపంచ వ్యవసాయ భూమిలో కేవలం ఒక్క శాతం మాత్రమే సేంద్రీయ భూమి ఉంది. సేంద్రీయ వ్యవసాయంలో సహజ పురుగుమందులు, సేంద్రియ ఎరువులు వాడి మంచి దిగుబడులు సాధించవచ్చు.

గుర్తింపు పొందడం ఇలా..



నారాయణ్ ఉపాధ్యాయ్, సేంద్రీయ వ్యవసాయం ధ్రువీకరణ నిపుణుడు

దేశంలో 26 అక్రెడిటెడ్ ఏజెన్సీలు మాత్రమే సేంద్రీయ వ్యవసాయానికి గుర్తింపు ఇస్తాయి. మినిస్ట్రీ ఆఫ్ ఫార్మర్స్ అండ్ ఇండస్ట్రీ రూపొందించిన ఫార్మ్‌సెంట్ సాఫ్ట్‌వేర్ ద్వారా సర్టిఫికేషన్ పొందవచ్చు. సేంద్రీయ వ్యవసాయంలో అనుసరించే వ్యవసాయ ప్రణాళిక, వాడే పదార్థాలు, దరఖాస్తులో పొందుపర్చాల్సి ఉంటుంది.

వచ్చే ఏడాది విదేశాలకు ఎగుమతి చేస్తాం



ఎ.పద్మ, కొత్తూరు తాడేపల్లి, ఉద్యాన రైతు.

ఇంటి పక్కనే మాకు మూడు ఎకరాల తోట ఉంది. అన్ని రకాల కూరగాయలు, పండ్లు, పూలను సేంద్రీయ పద్ధతుల్లోనే పండిస్తాము. మా తోటలో పండే మామిడి కాయలు స్థానికంగానే అమ్ముడవుతాయి. విదేశాలకు ఎగుమతి చేసే అవకాశం రావాలంటే సేంద్రీయ సాగుకు ధ్రువీకరణ తీసుకోవాలని ఎక్స్‌పోకు వచ్చా.

రైతులకు మార్కెట్‌కు అనుసంధానం



ఎస్.బిందు, సేంద్రీయ వ్యవసాయ రంగ నిపుణురాలు

ఒక రైతు తన ఉత్పత్తులను విదేశీ మార్కెట్‌లకు ఎగుమతి చేయాలనుకుంటే సేంద్రీయ సర్టిఫికెట్ తప్పనిసరి. నేల సారవంతతకు, పోషక నిర్వహణకు జీవ పదార్థాలనే వాడాలి. ఎక్స్‌పోతో రైతులకు మార్కెట్‌కు అనుసంధానం ఏర్పడింది.

లక్కీ ప్లాంట్‌లకు మంచి డిమాండ్ ఉంది.



జరీనా అఫ్జల్, హార్టీకల్చరిస్ట్, మైరోగార్డెన్స్, సహ వ్యవస్థాపకురాలు

జేడ్, లక్కీ ప్లాంట్‌లు మా ఫార్మ్‌లో పెంచుతాము. డాలర్‌ప్లాంట్, ఫికస్ బోన్సాయి, మూన్ లాక్టస్ మా ఉత్పత్తుల్లో ప్రధానమైనవి. పాశ్చాత్య దేశాల్లో ఈ తరహా మొక్కలకు డిమాండ్ ఉంది. ఇంటికి అందంతో పాటు వాతావరణాన్ని మెరుగుపర్చడంలో ఇవి తోడ్పడతాయి.

శిల్పారామం, హైటెక్ సిటీ తొలి అందాలు మావే



డి.రాజ్‌కుమార్, రాజ్‌కమార్ నర్సరీ, కడియపులంక

నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ ల్యాండ్ స్కేపింగ్‌లో నా మొక్కలు వినియోగించారు. పర్యావరణానికి మేలు చేసే మొక్కల పెంపకంపై ఆసక్తితో ఈ రంగంలోకి వచ్చాను. హైదరాబాద్ శిల్పారామం, హైటెక్ సిటీలకు ల్యాండ్ స్కేపింగ్ మేమే చేశాం.



నేలకు జీవకళ తీసుకువద్దాం

● రాష్ట్రస్థాయి ప్రథమ సేంద్రీయ, నర్సరీ ఎక్స్‌పోలో వక్తల ఉద్ఘాటన

చేవ తగ్గిన నేలకు జీవకళ తీసుకువద్దామంటూ శాస్త్రవేత్తలు, వ్యవసాయ, ఉద్యాన వన శాఖాధికారులు, రైతులు ప్రతిన పూనారు. రాష్ట్ర స్థాయి ప్రథమ సేంద్రీయ, నర్సరీ ఎక్స్‌పోలో భాగంగా బుధవారం సేంద్రీయ వ్యవసాయం, నర్సరీల పెంపకంపై పలు సదస్సులు నిర్వహించరు. రాష్ట్ర ఉద్యానవన శాఖ, సీఐఐ, ఇంటర్నేషనల్ కాంపిటెన్స్ ఆఫ్ ఆర్గానిక్ అగ్రికల్చర్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ప్రథమ సేంద్రీయ వ్యవసాయం, నర్సరీ ఎక్స్‌పో రైతులు, వినియోగదారులను అమితంగా ఆకట్టుకుంటోంది. సేంద్రీయ వ్యవసాయం చేస్తున్న రైతులు, నర్సరీల నిర్వాహకులతో బయ్యర్స్, సెల్లర్స్ మీట్ నిర్వహించారు. ప్రపంచ ప్రఖ్యాత టెర్రాగ్రీన్స్, ఫాలో, యూనికార్న్, ఆర్గానిక్ స్టాట్‌సి, బిగ్ బాస్కెట్, సుసాఅగ్రి సంస్థల ప్రతినిధులు రైతులతో చర్చలు జరిపారు. గ్రీన్ హౌస్ షేడ్ నెట్ టెక్నాలజీపై ఉద్యాన వన శాస్త్రవేత్త ఎం.రవీంద్ర బాబు అవగాహన కల్పించారు. నర్సరీలపై నిర్వహించిన సదస్సులో అపెడా డీజీఎం టి.సుదాకర్, వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం విస్తరణ విభాగం డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి.ఎస్.కె.రెడ్డి, ఎన్.ఐ.పి.హెచ్.ఎం (పెస్ట్ సర్వైలెన్స్) అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎల్లాగౌడ్, అంబాజీపేట పి.ఐ.పథ్ శాస్త్రవేత్త డాక్టర్ స్నేహలతారాణి, ఎన్.హెచ్.బి. డిప్యూటీ డైరెక్టర్ ఎస్.హెచ్. లక్ష్మణ్‌సింగ్, నెటాఫర్మ్ అగ్రానమిస్ట్ సుబ్బారావు, వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం డైరెక్టర్ డాక్టర్ జె.దిలీప్‌బాబు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సును ఉద్యాన వన శాఖ డిప్యూటీ డైరెక్టర్ వి.ఎస్.ధర్మజ సమన్వయం చేశారు. మరో సదస్సులో సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులకు ముందుగానే ధ్రువీకరణ పత్రం తీసుకోవాల్సిన ఆవశ్యకతపై ఇంటర్నేషనల్ కాంపిటెన్స్ సెంటర్ ఇన్ ఆర్గానిక్ అగ్రికల్చర్ (ఐఐఓఏఏ) ప్రతినిధులు ప్రసంగించారు. అపెడా పూర్వ సలహాదారు డాక్టర్ పి.వి.ఎస్.ఎం.గౌరి, నిపుణుడు పురుషోత్తం, ఉద్యాన వన శాఖ రాష్ట్ర కమిషనర్ చిరంజీవిచౌదరి, సీఐఐ ఏపీ హెడ్, డైరెక్టర్ ఎస్.జ్యోతికుమార్, ఐసిసివోఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోజ్‌కుమార్‌మీనన్ పలు సూచనలు చేశారు. ఎక్స్‌పో కన్వీనర్ సీఐఐ విజయవాడ రీజియన్ అధ్యక్షుడు జి.వెంకటేశ్వరరావు, ఎక్స్‌పో కో కన్వీనర్ ఎఫ్‌ట్రానిక్స్ అధినేత దాసరి రామకృష్ణ, మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టీకల్చర్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పావులూరి విజయలక్ష్మి, హార్టీకల్చర్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి.హనుమంతరావు, విజయవాడ ఏడీహెచ్ వి.సుజాత, ఏపీ మైక్రోఇరిగేషన్ ప్రాజెక్ట్ కృష్ణాజిల్లా పి.డి రవికుమార్ తదితరులు ఎక్స్‌పోను పర్యవేక్షించారు.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్/మొగల్రాజపురం

టీటీడీకి పది టన్నుల కూరగాయలు అందజేత

లబ్బీపేట : తిరుమల శ్రీవారి అన్నదాన పథకానికి తమ వంతుగా కూరగాయలను అందించే మహత్తర అవకాశం రావడం సంతోషంగా ఉందని మండవ సాయి, డాక్టర్ లలిత అన్నారు. పారిశ్రామికవేత్త మండవ కుటుంబరావు ఆధ్వర్యంలో విశ్వశాంతి 1988 అలూమ్ని అసోసియేషన్ పూర్వ విద్యార్థుల బృందం సహకారంతో పది టన్నుల కూరగాయలను బుధవారం టీటీడీ అన్నదాన పథకానికి అందజేశారు. కూరగాయల లారీని ఎ కన్వెన్షన్ హాల్ నుంచి విశ్వశాంతి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఛైర్మన్ ఎం.సుబ్రహ్మణ్యేశ్వర శర్మ, మండవ సాయి, డాక్టర్ లలిత జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఈ మహాపథకానికి అందరూ విరాళాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.మురళీ, డాక్టర్ ప్రవీణ్ (యూకె), డాక్టర్ ప్రసాద్, లక్ష్మీకాంత్, రమాకాంత్, ప్రసాద్ పాల్గొన్నారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్

అభివృద్ధి కార్యక్రమాలు భేష్

● మినిస్టరీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ అసిస్టెంట్ సెక్రటరి కృష్ణతేజ

విద్యాధరపురం : విజయవాడ నగర పాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు, సిటిలైవల్ హుడ్ సెంటర్ పనితీరు, నిరాశ్రయుల ఆవాస కేంద్రం నిర్వహణ విధానం బాగున్నాయని మినిస్టరీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ అసిస్టెంట్ సెక్రటరి మైలవరపు కృష్ణతేజ సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఎం.కృష్ణతేజ బుధవారం పరిశీలించారు. బీసెంట్ రోడ్డులో విక్రయదారులతో సీపీ ఆర్ స్కూల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వ్యాపారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కృష్ణతేజ మాట్లాడుతూ వ్యాపారులు ఒక గ్రూపుగా చేరితే ప్రభుత్వ పరంగా అనేక పథకాలు ఉపయోగించుకునే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే అనేక మంది విక్రయదారులకు గుర్తింపు కార్డులను అందించామన్నారు. గుర్తింపు కార్డులు లేని వారందరికి కార్డులను మంజూరు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. గ్రూపులకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. హనుమాన్‌పేట నిరాశ్రయుల అవాస కేంద్రాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి అక్కడ మౌలిక సదుపాయాలు, వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ సత్యనారాయణ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమాల వివరాలు తెలుసుకుంటున్న కృష్ణతేజ

స్టాండింగ్ కమిటీ నామినేషన్

● అదనపు కమిషనర్‌కు పత్రాలు అందజేసిన సభ్యులు
● నేడు ఖరారు కానున్న అభ్యర్థులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

స్టాండింగ్ కమిటీ నూతన సభ్యుల ఎంపిక దాదాపు ఖరారయింది. ఎంపిక చేసిన అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను అదనపు కమిషనర్ (జనరల్)డి.చంద్రశేఖర్ రావుకు బుధవారం అందజేశారు. నియోజకవర్గానికి ఇద్దరు చొప్పున మూడు నియోజకవర్గాల నుంచి ఆరుగురు సభ్యులు నామినేషన్ పత్రాలు అందించారు. అభ్యర్థుల పేర్లను పరిశీలించి 17, 18 తేదీల్లో ఖరారు చేసి, ఈ నెల 28న ఆరుగురు సభ్యుల పేర్లను అధికారికంగా ప్రకటించనున్నారు. అనంతరం నెలాఖరులోపు ఆ కమిటీ మొదటి సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గత కమిటీ కాలం ముగిసి పదిహేను రోజులు గడుస్తున్న నేపథ్యంలో నెలాఖరుకు మొదటి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని మేయర్ కోనేరు శ్రీధర్ నిర్ణయించారు. పత్రాలు అందజేసిన సమయంలో మేయర్ కోనేరు శ్రీధర్, ఫ్లోర్ లీడర్ గుండారపు హరిబాబు, కార్పొరేటర్లు హబీబుల్లా, ఉమ్మడి వెంకటేశ్వర్రావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ పత్రం అందజేస్తున్న దేవినేని అపర్ణ

స్టాండింగ్ కమిటీ సభ్యుల వివరాలు

దేవినేని అపర్ణ, కొత్త రమాదేవి (తూర్పు నియోజకవర్గం) ఆత్కూరి రవికుమార్ బుగత ఉమామహేశ్వరి (మధ్య నియోజకవర్గం) యేదుపాటి రామయ్య కొణపర్తి వెంకటేశ్వర్రావు(పశ్చిమ నియోజకవర్గం).

దేశభక్తిని రగిల్చిన స్వతంత్ర భారతి

విజయవాడ కల్చరల్ : స్వతంత్ర భారతి పేరిట సూరవరపు రమేష్ బృందం ప్రదర్శించిన రూపకం దేశభక్తిని రగిల్చింది. సత్యనారాయణపురం ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో బుధవారం ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక సమితి, సాంస్కృతిక చైతన్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఈ రూపకం ప్రదర్శించారు. స్వరాజ్య సమరం ప్రధానాంశంగా కథను రూపొందించి బ్రిటీష్ సామ్రాజ్యం ప్రారంభం నుంచి భరతఖండానికి స్వతంత్ర్యం వచ్చేంత వరకు తిరుగుబాటు విధానాన్ని ఆయా పాత్రల ద్వారా కళ్లకు కట్టారు. 1857 ప్రథమ స్వాతంత్ర్య పోరాటం, జలియన్‌వాలాబాగ్, సైమన్ గో బ్యాక్, ఝాన్సీలక్ష్మీభాయి పోరాటం, గాంధీజీ క్విట్ ఇండియా ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, భగత్‌సింగ్, చంద్రశేఖర ఆజాద్, సుభాష్‌చంద్రబోస్, టంగుటూరి ప్రకాశం, అల్లూరి సీతారామారాజు వంటి పోరాటాల సన్నివేశాలను వీరోచిత విశిష్టతను అద్భుతంగా ప్రదర్శించారు. గాంధీగా గోపాల్, అల్లూరిగా కుమార్, భగత్‌సింగ్‌గా శ్రీనివాస్, ఝాన్సీగా సాయిప్రియదర్శిని, నేతాజీగా హేమసుందర్‌లు పాత్రలు ధరించారు. కథ, దర్శకత్వం సూరవరపు రమేష్ వహించారు. అనంతరం గానకోకిల కుమార సూర్యనారాయణకు భరత కళాప్రపూర్ణ పోరాడ నరసింహారావు స్మారక పురస్కారాన్ని ప్రదానం చేశారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు తుర్లపాటి కుటుంబరావు, లోకనాధ్‌శర్మ, వరప్రసాద్, ఓంకారశాస్త్రి, పుట్టా రామకృష్ణ, సూరవరపు రమేష్ పాల్గొన్నారు



ఉప్పు సత్యాగ్రహంలో సన్నివేశం



స్వతంత్ర భారతి రూపకం

సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!
వెంగళప్ప : అవును
టీచర్ : వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.
వెంగళప్ప : నేను భయంతో దాక్కోలేదు.
టీచర్ : మరి!
వెంగళప్ప : మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియలం ▸ ....
2. ప్రయంళ ▸ ....
3. నయంన ▸ ....


- పత్తిపాక అంకిత, కోరుట్ల

కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?

చుక్కలు కలపండి





10,000 ఆమ్లెట్ ఫెస్టివల్

ఇంట్లో ఆమ్లెట్ రుచి చూడటం అందరూ చేసేదే. హోటల్‌కెళ్తే డబల్ ఎగ్ ఆమ్లెట్‌ను ఆర్డర్ చేస్తాం. కానీ ఏకంగా పది వేల కోడిగుడ్లతో ఆమ్లెట్ వేయడం ఎక్కడైనా చూశారా? బెల్జియంలోని మాల్‌మెడి పట్టణంలో నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవంలో అలా ఆమ్లెట్ వేశారు. కోడిగుడ్లలో ఫిప్రోనిల్ అనే విషపదార్థం ఉందంటూ వార్తలు రావడంతో ఆ భయాన్ని పోగొట్టేందుకు ఈ ఆమ్లెట్ ఉత్సవాన్ని నిర్వహించారు.

రోజూ గుడ్డు తినండి. ఆరోగ్యంగా ఉండండి అని టీవీల్లో చూస్తుంటాం. డాక్టర్లు సైతం కోడిగుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే యూరప్ దేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కోడిగుడ్లలో ప్రమాదకరమైన ఫిప్రోనిల్ అనే ఇన్‌సెక్టిసైడ్(పురుగులను చంపే రసాయన పదార్థం) ఉన్నట్లు తేలిందని వార్తలు వెలువడ్డాయి. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అలర్ట్ సిస్టమ్ ఈ విషయాన్ని ధృవీకరించింది. బెల్జియంతో పాటు నెదర్లాండ్, జర్మనీ వంటి దాదాపు 18 దేశాల్లో ఈ రకమైన రసాయనం ఉన్న గుడ్లు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇది ఆ నోట ఈ నోట జనాల్లోకి పాకిపోయింది. దాంతో ప్రజలు గుడ్లు తినడం మానేశారు. అయితే యూరప్



దేశాల్లో ఉత్పత్తి అయ్యే గుడ్లతో ఎలాంటి ప్రమాదం లేదని, హాంకాంగ్ నుంచి కల్తీ గుడ్లు వచ్చి చేరాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ప్రజలు కొన్ని లక్షల గుడ్లను నాశనం చేశారు. ఫిప్రోనిల్ ఉండే అవకాశం ఉన్న గుడ్లన్నింటినీ సూపర్‌మార్కెట్లలో నుంచి తొలగించారు. ఈ దెబ్బకు దాదాపు 180 పౌల్ట్రీ పరిశ్రమలు మూతపడ్డాయి.

ఆమ్లెట్ ఫెస్టివల్‌తో మళ్లీ కళకళ

ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆమ్లెట్ ఫెస్టివల్‌ను వేదికగా చేసుకోవాలని నిర్ణయించాయి వ్యాపార వర్గాలు. ఆమ్లెట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. రెండు దశాబ్దాలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'ఆమ్లెట్ ఫెస్టివల్‌ను 22 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇది సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు కోడిగుడ్లతో ప్రమాదం అని భయపడి ఫెస్టివల్ నిర్వహించకుండా ఉండలేం' అని బెల్జియంకు చెందిన ఒక కుటుంబం అభిప్రాయపడింది. నిర్వాహకులు సైతం వెనకంజ వేయకుండా ఆమ్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

ఆమ్లెట్ ఎలా వేశారంటే...!

ముందుగా నాణ్యమైన గుడ్లను వ్యాపారస్తుల నుంచి, సరఫరాదారుల దగ్గర నుంచి సేకరించారు. పట్టణంలోని సెంటర్‌లో కట్టెల పొయ్యి ఏర్పాటు చేశారు. 4 మీటర్ల వైశాల్యం ఉన్న ప్యాన్ పెట్టారు. అందులో కోడిగుడ్లను కొడుతూ బాగా కలియబెట్టారు. తరువాత ఆమ్లెట్‌లుగా వేస్తూ ఫెస్టివల్‌కు వచ్చిన వారందరికీ పంచారు. 'మా స్థానిక ఉత్పత్తులపై, మా సరఫరాదారులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మేం నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవానికి ఇంత మంది హాజరుకావడం కూడా ఆనందంగా ఉంది. ప్రజల్లో కొంత భయం మాట ఉన్న నిజం, అయితే ఇక్కడికి వచ్చిన వారి సంఖ్యను చూస్తే ముందున్నవి మంచి రోజులేనని అనిపిస్తోంది' అని కార్యక్రమానికి గ్రాండ్‌మాస్టర్‌గా పనిచేసిన గిల్లిస్ అన్నారు. గతంలోనూ బెల్జియంలో ఇలాంటి రూమర్ వ్యాపించింది. చికెన్, గుడ్లలో కార్సినోజన్‌గా పిలిచే డైఆక్సిన్ అనే విషపదార్థం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అప్పటి నుంచి ఏటా ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

టంగ్‌ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

రంగులు వేయండి



దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. UORF ▸ ....
2. RAGE ▸ ....
3. RWEA ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

జంతర్‌మంతర్ : 1. విలయం 2. ప్రళయం 3.నయనం
జంబ్లింగ్ వర్డ్స్ : 1.FOUR 2.GEAR 3.WEAR
కొంటె ప్రశ్న : నీళ్లే ఉంటాయి.

పండగ పేరుతో.. పైసా వసూల్

● చందాల మాటున బలవంతపు వసూళ్లు
● పోటాపోటీగా పందిళ్ల ఏర్పాటు
● భారమంతా స్థానికుల పైనే..
● వేలల్లో చందాలు
● జేబులో రూపాయి కదలకుండా నిర్వహణ

'అన్నా.. మన వీధిలో పందిరి వేస్తున్నాం.. అవునా.. వాళ్లెవరో కూడా వేస్తున్నట్లున్నారే.. అదంతా మాకెందుకన్నా.. ఈ సారి మేం కూడా వేస్తున్నాం. నీ చందా అదిరిపోవాలి. అదేంటి రూ.5 వేలా? ఏం సరిపోతాయన్నా.. సరే.. ఇవేం వద్దులే గానీ.. భోజనాలకు బియ్యం బస్తాలు పంపించు.. ఓ రూ.9 వేలు అవుద్ది అంతే.. ఉంటా.'

ఆంధ్రజ్యోతి, విజయవాడ: సాయం అంటే కదలరు గానీ.. భక్తి అంటే మాత్రం చాలామంది విరివిగా దానాలిస్తారు. వేలకు వేలు సమర్పిస్తూ.. భక్తిని చాటుతారు. ఇపుడు ఆ భక్తులనే బావురుమని పిస్తున్నారు కొందరు ఉత్సవ కమిటీ నిర్వాహకులు. పోటీలు పడి మరీ పందిళ్ల నిర్వహణకు లక్షల్లో ఖర్చు చేస్తూ, ఆ భారాన్ని స్థానికులపై మోపుతున్నారు.

గత ఏడాది 1500 పందిళ్లు

ఏ యేడుకాయేడు పందిళ్ల సంఖ్య నగరంలో భారీగా పెరుగుతోంది. పందిళ్ల ఏర్పాటుకు అధికారులు కూడా విరివిగా అనుమతులు మంజూరు చేస్తున్నారు. పదేళ్ల క్రితం వరకూ నగరంలో 30-40 పందిళ్లు మాత్రమే ఉండేది. అయితే ఆ సంఖ్య ప్రస్తుతం వందలకు చేరింది. 2015లో 1450 పందిళ్లు ఉండగా, 2016లో ఆ సంఖ్య 1500కు చేరింది. ఇక ఈ ఏడాది ఆ సంఖ్య మరింత పెరిగినా ఆశ్చర్యపోనక్కర్లేదు. అయితే ఇది నిజంగా భక్తి భావంతో జరుగుతుందా.. అంటే ఆలోచించాల్సిందే. తమ జేబులో రూపాయి కూడా ఖర్చు చేయని కొందరు ఉత్సవ కమిటీ నిర్వాహకులు స్థానికుల నుంచి వసూళ్లకు దిగుతుండటమే సమస్యకు కారణమవుతుంది. కొద్దిపాటి ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకోవాల్సిన స్థితిలో పందిళ్ల భారం ఇబ్బందుల పాలు చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు.

కొండంత వ్యయం

పందిళ్ల నిర్వహణ అనేది వ్యయప్రయాసలతో కూడుకున్నది. చవితి ముందు రోజు ప్రారంభమయ్యే హడావుడి విగ్రహం నిమజ్జనం వరకు కొనసాగుతూనే ఉంటుంది. విగ్రహం కొనుగోలు, పందిళ్ల ఏర్పాటు, విద్యుద్దీపాలంకరణ, సెట్టింగులు, సౌండ్ సిస్టమ్, ప్రతిరోజు పూజా ఏర్పాట్లు, చివరి రోజున భోజన ఏర్పాట్లు, నిమజ్జనం కోసం భారీగా వాహనాలు ఏర్పాట్లు, డప్పులు, తీన్‌మార్ మేళాలు, కోయ డ్యాన్సుల ఖర్చు ఇవన్నీ కలుపుకుంటపోతే కనీసం ఒక చిన్న పందిరికే రూ.7లక్షలు వరకు అవుతుందని అంచనా. ఇక పెద్ద పందిళ్ల నిర్వహణ వ్యయం గురించి చెప్పక్కర్లేదు. అయితే ఏళ్ల తరబడి నిర్వహించే కమిటీ నిర్వాహకులు ముందస్తు ఆర్థిక జాగ్రత్తలు తీసుకుంటుండగా, కొంత భాగాన్ని చందాల రూపేణా వసూలు చేస్తున్నారు. కొత్తగా వస్తున్న నిర్వాహకులు మాత్రం చందాలపైనే ఆధారపడుతూ స్థానికులను ఇబ్బందులపాలు చేస్తున్నారు.

'అరేయ్.. పక్క సందులో 9 అడుగుల విగ్రహం పెడుతున్నార్రా.. మనం కనీసం 11 అడుగులైనా పెట్టాల్సిందే. ఎవ్వరినీ వదలద్దు. అందరి దగ్గర చందాలు వసూలు చేయండి' ఇదీ నగరంలో కొందరు చవితి పందిళ్ల నిర్వాహకుల తీరు. చవితి మాటున చందాలు రాజ్యమేలుతున్నాయి. పందిళ్ల భారం సామాన్యుడి నడ్డి విరగ్గొడుతుంది. భక్తి కాస్తా భుక్తిగా మారుతున్న తరుణంలో సామాన్యుడిపై గుదిబండ పడుతుంది.

ఖర్చంతా చందా రూపంలోనే..

పందిళ్లను నిర్వహించాలనుకునే వాళ్లు ఖర్చులో కనీసం 60 శాతం వ్యయాన్ని భరించేందుకు సిద్ధంగా ఉండి, మిగిలింది చందాల రూపేణా సాధారణంగా వసూలు చేస్తుంటారు. అయితే నిర్వహణకు అయ్యే ప్రతి రూపాయిని చందాల రూపంలోనే వసూలు చేయాలని కొందరు నిర్వాహకులు కంకణం కట్టుకున్నారు. అందుకు తగ్గట్లే వసూళ్లకు దిగుతున్నారు. కేవలం పది పదిహేను అడుగుల దూరంలోనే పోటాపోటీగా విగ్రహాలను ఏర్పాటు చేస్తూ వసూళ్లకు దిగుతూ స్థానికులను ఇబ్బంది పెడుతున్నారు. ఒక్క సీతారామపురం సిగ్నల్స్ నుంచి చుట్టుగుంట సిగ్నల్స్ పరిధిలో ఈ ఏడాది కనీసం 15 విగ్రహాల ఏర్పాటు జరగచ్చున్నది స్థానికుల అంచనా.

గత ఏడాది రూ.9 వేలు, ప్రస్తుతం రూ.10 వేలు

గత ఏడాది రూ. 9 వేలు చందాగా ఇచ్చా. ఈ ఏడాది రూ.10 వేలంటున్నారు. రాను రాను పోటీ పరాకాష్టకు చేరుకుంటుంది తప్ప భక్తి భావం లేదు. స్థానికులం కావడంతో ఇవ్వకపోతే వచ్చే ఇబ్బందులు ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితి. పందిళ్ల నిర్వహణకు అంతా మేమే ఇస్తే వాళ్లు చేసేదేంటి? అజమాయిషీ చేసేందుకు మేము చందాలు ఇవ్వాలా?

- యూ.సురేశ్ నగర వాసి

చైనా వస్తువులు బహిష్కరించండి



లెనిన్ సెంటర్‌లో మానవహారం

విజయవాడ సెంట్రల్: భారతీయులంతా చైనా వస్తువులను బహిష్కరిస్తే చైనాపై ఆర్థికంగా కోలుకోలేని దెబ్బపడుతుందని ప్రిపేర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ కో-ఆర్డినేటర్ వెల్లంకి టిల్లు పేర్కొన్నారు. చైనా వస్తువులు బహిష్కరించాలని కోరుతూ బుధవారం గవర్నర్ పేటలోని బీసెంట్ రోడ్డు మహంతి చేపల మార్కెట్ సెంటర్‌లో మానవ హారం, లెనిన్ సెంటర్‌లో ప్రదర్శన నిర్వహించారు. చైనా వస్తువులు బహిష్కరించండి వంటి నినాదాలు రాసిన బ్యానర్లు, ప్లకార్డులు చేతపట్టి యువత చైనాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వెల్లంకి మాట్లాడుతూ చైనా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తేగానీ చైనా, పాకిస్తాన్‌లకు తగిన బుద్ధి చెప్పినవారమవుతామ ని అన్నారు. కార్యక్రమంలో ప్రిపేర్ ఇండియా సభ్యులు రవితేజ, గడ్డం సాయి, షేక్ సలీం, కేతన అమరనాథ్, శివసాయి పాల్గొన్నారు.

అదనపు షాపింగ్ కాంప్లెక్సుల లీజు టెండరు పొడిగింపు

● 18 నుంచి 23కు పొడిగింపు
● కమిషనర్ నివాస్ వెల్లడి

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

కార్పొరేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అదనపు షాపింగ్ కాంప్లెక్సుల లీజు టెండరును పొడిగిస్తున్నట్లు నగర కమిషనర్ జె.నివాస్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గాంధీనగర్లోని వాటర్ రిజర్వాయర్ వద్ద ఉత్తరం వైపు నిర్మించిన 16 షాపులు, తూర్పు వైపు ఉన్న 22 షాపులు, జక్కంపూడి కమర్షియల్ కాంప్లెక్సు, జక్కంపూడి చేపల మార్కెట్ బి.వి.ఆర్ కమర్షియల్ కాంప్లెక్సుకు సంబంధించి టెండరు కం బహిరంగ వేలం ద్వారా లీజుకిచ్చేందుకు టెండరు షెడ్యూల్‌ను కార్పొరేషన్ గతంలో ప్రకటించింది. ఈ టెండరు షెడ్యూల్ స్వీకరించేందుకు ఈ నెల ఏడవ తేదీ నుంచి 18వ తేదీ వరకు ప్రకటించగా, ఆ తేదీని కమిషనర్ ఈ నెల 23 వరకు పొడిగించారు. అలాగే 24వ తేదీ మూడు గంటల్లోపు టెండర్ షెడ్యూల్ సమర్పించేందుకు, సమర్పించిన టెండర్లను అదేరోజు సాయంత్రం నాలుగు గంటలకు బహిరంగ వేలం జరుగుతుందని ఎస్టేట్ ఆఫీసర్ కృష్ణమూర్తి తెలియజేశారు. పూర్తి సమాచారం కోసం సర్కిల్-2 కార్యాలయంలోని ఎస్టేట్ విభాగంలో సంప్రదించాల్సిందిగా ఆయన తెలిపారు.

రోడ్లపై చెత్త పడేయకుండా చూడండి

● నగర పర్యటనలో అధికారులకు కమిషనర్ సూచనలు



సిబ్బందికి సూచనలిస్తున్న కమిషనర్ నివాస్

ఆంధ్రజ్యోతి, విజయవాడ: నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ తీరు, మస్తరు విధానాన్ని మునిసిపల్ కమిషనర్ జె.నివాస్ బుధవారం పరిశీలించారు. నగర పర్యటనలో భాగంగా బుధవారం ఆయన మాచవరం డౌన్, ఆంజనేయస్వామి గుడి, ఎస్ఆర్ఆర్ కళాశాల, బెంజిసర్కిల్, స్క్రూ బ్రిడ్జి, వెన్యూ కల్యాణ మండపం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా ఐదో డివిజన్లోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కుప్పలు కుప్పలుగా వ్యాపారులు రోడ్లపై పడేసిన చెత్తపై స్థానికులు ఫిర్యాదు చేయగా, చెత్తను రోడ్లపై పడేయకుండా డస్ట్ బిన్లలోనే వేసేలా చర్యలు తీసుకోవాలని అధికారు లకు సూచించారు. అనంతరం మసీదు వీధి, కుటుంబరావు వీధి, ఆంధ్రాబ్యాంక్ వీధుల్లో మైక్రో పిన్‌పాయింట్ ప్రకారం జరుగుతున్న ఇంటింటి చెత్త సేకరణ విధానాన్ని పరిశీలించారు. మాచవరం డౌన్‌లోని హిందూ, క్రిస్టియన్ శ్మశానవాటికలను కమిషనర్ పరిశీలించి, హిందూ శ్మశానవాటికలో దహన సంస్కారాలకు అనువుగా ప్లాట్‌ఫాం ఏర్పాటు చేయడంతో పాటు సీసీ రోడ్డును నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ప్రకాశం వీధి, అనుమోలు శేషగిరిరావు వీధిలో జరుగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణాలను పరిశీలించి, నాణ్యత లోపించకుండా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో హెల్త్‌ఆఫీసర్ డా.రామకోటేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నారాయణమూర్తి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీల్లో జిల్లాకు పతకాలు

లబ్బీపేట స్పోర్ట్స్: కాకినాడలో ఈ నెల 11 నుంచి 13 వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్స్ చాంపియన్‌షిప్‌లో కృష్ణా జిల్లా క్రీడాకారులు పలు విభాగాల్లో పతకాలు సాధించినట్లు జిల్లా సమాఖ్య కార్యదర్శి ఎస్‌కేఎల్వీ శాస్త్రీ ఒక ప్రకటనలో తెలిపారు. బాలికల అండర్-10 విభాగంలో జిల్లా జట్టు(ఎస్.ఐశ్వర్యా, ఎస్.కీర్తనా, కె.సరయూ, సిహెచ్.అక్షితా) టీమ్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారన్నారు. అండర్-10 బాలికల వ్యక్తిగత విభాగంలో ఎస్.ఐశ్వర్య మొదటి, ఎస్.కీర్తనా రెండో స్థానంలో నిలిచారని తెలిపారు. అండర్-10 బాలుర వ్యక్తిగత విభాగంలో డి.అరవింద్‌దత్తా మూడో స్థానంలో నిలిచాడన్నారు. సీనియర్ మహిళల వ్యక్తిగత విభాగంలో ఎస్.కె.యాసిన్ మొదటి స్థానంలో, ఆల్‌రౌండ్ విభాగంలో రెండో స్థానంలో నిలిచిందన్నారు. కె.లతాశ్రావణి అనీవెన్ బార్స్‌లో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. పతకాలు సాధించిన క్రీడాకారులు మొగల్రాజపురంలోని సిద్ధార్థ పబ్లిక్ స్కూల్లోని సాయి ట్రైనింగ్ సెంటర్‌లోని సాయి కోచ్ పి.అంజనాదేవి వద్ద శిక్షణ పొందుతున్నారన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను ఎకేఎల్వీ శాస్త్రీ, అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

సౌత్‌సెంట్రల్ జోన్ బ్యాడ్మింటన్ పోటీలు నేటి నుంచి

ఎల్ఐసీ మచిలీపట్నం డివిజన్ ఆధ్వర్యంలో గురు, శుక్రవారాల్లో సౌత్ సెంట్రల్ జోన్ బ్యాడ్మింటన్, టేబుల్‌టెన్నిస్ పోటీలు నిర్వహించనున్నట్లు మేనేజర్ ఎల్.తారకరామ్ తెలిపారు. బీసెంట్ రోడ్డులోని ఎల్ఐసీ భవ న్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోటీ లను దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. ఏపీ, తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాల నుంచి 17 డివిజన్‌ల కింద 65 మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు. ప్రారం భోత్సవానికి శాప్ వైస్ చైర్మన్, ఎండీ ఎస్.బంగార్రాజు ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. సమావేశంలో సేల్స్ మేనేజర్ బిఎస్.చక్రవర్తి, మార్కె టింగ్ మేనేజర్ డిఆర్‌కెఆర్ఎం శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

'టూరిజం'లో కలసి సాగుదాం!

● సీఎంతో మంగోలియాలో భారత రాయబారి సురేశ్‌బాబు భేటి

ఆంధ్రజ్యోతి, అమరావతి : పర్యాటక రంగంలో ఏపీతో కలసి పని చేసేందుకు మంగోలియా ఆసక్తి చూపుతోందని సీఎం చంద్రబాబుకు ఆ దేశంలోని భారత్ రాయబారి డాక్టర్ టి.సురేష్‌బాబు చెప్పారు. వెలగపూడి సచివాలయంలో బుధవారం సీఎంను కలిసిన ఆయన పర్యాటక రంగంలో పరస్పర సహకారం కోసం కొన్ని ప్రతిపాదనలు చేశారు. సుందర ప్రదేశాలకు నెలవైన మంగో లియా తెలుగు సినిమా షూటింగ్‌లకు అత్యంత అనువైనదని వివరించారు. బౌద్ధులకు అత్యంత ఇష్టమైన అమరావతితో ఆ దేశ ప్రజలు స్నేహ సంబంధాలు కోరుకుంటున్నారని తెలిపారు. మంగోలియాను సందర్శించాలని ఆయన సీఎంను కోరారు. ఈడీబీ బృందంతో అధ్యయనం జరి పించిన తర్వాతే మంగోలియాను సందర్శిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

'ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన' ముఖ్య ఉద్దేశం?

1. 2020, 2024, 2028 ఒలింపిక్స్‌లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?
ఎ) పుల్లెల గోపీచంద్ బి) వీరేన్ రస్కిన్హ
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా

2. భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కౌల్

3. కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?
ఎ) ఉహూరు కెన్యాట్టా బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమో కెన్యాట్టా డి) మవాయి కిబాకి

4. 2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13

5. కేంద్ర సెన్సార్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహలని డి) అదూర్ గోపాలకృష్ణన్

6. 2017లో లండన్ వేదికగా జరిగిన 'ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్' జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?
ఎ) నీరజ్ చోప్రా బి) దవిందర్‌సింగ్ ఖాంగ్
సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్

7. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?
ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9

8. పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను 'నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్' ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?
ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ

9. పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే 'ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన(పిఎంబిజెపి)' కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?
ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యానా

10. 2017 నవంబరు 28న జరిగే 'ప్రపంచ భాగస్వామ్య సదస్సు'కు ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
సి) మద్రాస్ డి) హైదరాబాద్

11. మసూమా ఎబ్తేకర్, మౌలావర్ది అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?
ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్

12. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సేథి
సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్

13. కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం 'ఈ-శక్తి' అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?
ఎ) స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బి) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
డి) నేషనల్ బ్యాంక్ ఫర్ రూరల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్

14. 'BIMSTEC' కి సంబంధించి సరైనది?
ఎ) బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్
బి) 1997 జూన్ 6న ప్రారంభం
సి) సభ్యదేశాలు - బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, థాయిలాండ్, భూటాన్, నేపాల్, శ్రీలంక డి) పైవన్నీ

15. 2017 ఆగస్టు 8న 'BIMSTEC' దేశాలు తమ తొలి విపత్తు నిర్వహణ విన్యాసాలను ఏ నగరంలో ప్రారంభించాయి?
ఎ) థింపు(భూటాన్)
బి) జయవర్ధనపుర కొట్టె(శ్రీలంక)
సి) నేపిడా(మయన్మార్)
డి) న్యూఢిల్లీ(ఇండియా)

16. అయోధ్య వివాదానికి సంబంధించి అన్ని కేసుల పరిశీలనకు సుప్రీం కోర్టు ఇటీవల నియమించిన ముగ్గురు జడ్జీల కమిటీకి నేతృత్వం వహిస్తున్నది?
ఎ) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ కురియన్ జోసఫ్
డి) జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్

17. 2017కి గాను UEFA సూపర్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్
బి) యునైటెడ్ మాంచెస్టర్స్ క్లబ్
సి) బార్సిలోన క్లబ్ డి) మిలాన్ క్లబ్

18. 2017 ఆగస్టులో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' సందర్భంగా 'గజయాత్ర' ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. 'ఏనుగుల దినోత్సవం' ఎప్పుడు?
ఎ) ఆగస్టు 16 బి) ఆగస్టు 9
సి) ఆగస్టు 8 డి) ఆగస్టు 12

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



19. అంగారక గ్రహంపై మేఘాల దృశ్యాలను చిత్రీకరించిన 'క్యూరియాసిటీ' రోవర్ ఏ దేశానికి చెందింది?
ఎ) జపాన్ బి) రష్యా సి) ఇండియా డి) అమెరికా

20. 2017 అక్టోబరు 19 నుంచి 29 వరకు రష్యా, భారత్ సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) వరుణ బి) గరుడ సి) ఇంద్ర డి) మిత్రశక్తి

21. పదవికి రాజీనామా చేసిన గురుదీప్‌సింగ్ సప్పాల్ స్థానంలో నియమితులైన రాజ్యసభ టి.వి. నూతన సిఇఒ?
ఎ) సూర్యప్రకాశ్ బి) వెంపటి శశిశేఖర్
సి) శోభాసేన్ డి) మృదులాసిన్హా

22. 2017 ఆగస్టు 9, 10 తేదీల్లో 'ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్'ను నిర్వహించిన నగరం?
ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
సి) అలహాబాద్ డి) కోల్‌కతా

23. 'భారత్-ఆసియాన్ దేశాల యువసదస్సు'కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) భోపాల్(మధ్యప్రదేశ్)
బి) మాండలే(మయన్మార్)
సి) కంపాంగ్ చామ్(కంబోడియా)
డి) సిసిలి(ఇండోనేషియా)

24. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇటీవల రూపొందించిన మూకీ(సంజ్ఞలు) భాషలో 'జనగణమన'కు దర్శకత్వం వహించింది?
ఎ) మధుర్ బండార్కర్ బి) అభిషేక్ చాబే
సి) గోవింద్ నిహలాని డి) అలంక్రిత్ శ్రీవాస్తవ్

25. 2017 ఆగస్టులో భారత కోస్ట్‌గార్డ్ దళం ప్రవేశపెట్టిన తీరగస్తీ నౌక?
ఎ) ఐఎన్ఎస్ మిత్ర బి) ఐఎన్ఎస్ మౌర్య
సి) ఐఎన్ఎస్ శౌర్య డి) ఐఎన్ఎస్ సుచిత్ర

26. 2017కి గాను 'ద హ్యూగో అవార్డు' పొందిన నవల 'ద ఒబిలిస్క్ గేట్' రచయిత?
ఎ) ఎన్.పి.ఉల్లేఖ్ బి) నోరా.కె.జెమిసిన్
సి) జేవియర్ మోరో డి) అనురాధ రాయ్

27. 2017 నవంబరులో జరగాల్సిన అండర్ 19 క్రికెట్ ఆసియా కప్ ఆతిథ్య వేదికను బెంగళూరు నుంచి ఎక్కడికి మార్చారు?
ఎ) శ్రీలంక బి) మలేషియా
సి) బంగ్లాదేశ్ డి) పాకిస్థాన్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

28. కుష్టు వ్యాధి నివారణ కోసం పోరాడి ఇటీవల మరణించిన 'రూత్‌ఫౌని' ఏ దేశంలో మరో 'మదర్ థెరిసా'గా వ్యవహరిస్తున్నారు?
ఎ) పాకిస్థాన్ బి) కజకిస్థాన్
సి) శ్రీలంక డి) నేపాల్

29. కజకిస్థాన్ రాజధాని ఆస్తానా వేదికగా ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మహేశ్వరి చౌహాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) ఆర్చరీ బి) బాక్సింగ్ సి) టెన్నిస్ డి) షూటింగ్

30. 'దీనదయాళ్ అంత్యోదయ యోజన'లో భాగంగా కేంద్రం ప్రారంభించిన 'ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన' ముఖ్య ఉద్దేశం?
ఎ) అసహాయ వర్గాలకు పెన్షన్ అందించడం
బి) వ్యవసాయ రంగంలో ఉచిత ట్రాక్టర్లు అందించడం
సి) గ్రామీణ ప్రాంతాల్లో రవాణా స్వయం సహాయక సంఘాలు నిర్వహించడం
డి) బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ పరపతిని పెంచడం

31. ఎడిస్ ఈజిప్ట్ ద్వారా సంక్రమించే జికా వైరస్ క్యూలెక్స్ దోమల ద్వారా సంక్రమిస్తుందని ఏ దేశ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడించాయి?
ఎ) కెనడా బి) సెనెగల్ సి) పెరూ డి) బ్రెజిల్

32. SATH(సస్టైనబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్) కార్యక్రమంలో భాగంగా 'నీతి ఆయోగ్' ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) కర్ణాటక బి) అస్సాం సి) హర్యానా డి) ఉత్తరప్రదేశ్

33. SATH కార్యక్రమంలో భాగంగా 'నీతి ఆయోగ్' విద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) బీహార్ బి) ఒడిశా సి) జార్ఖండ్ డి) మధ్యప్రదేశ్

34. ఏ కార్యక్రమం 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మోదీ నూతన భారత నిర్మాణం కోసం 'సంకల్ప్ సే సిద్ధి' అనే ప్రచారానికి పిలుపునిచ్చారు?
ఎ) చంపారన్ ఉద్యమం
బి) క్విట్ ఇండియా ఉద్యమం
సి) సహాయ నిరాకరణ ఉద్యమం
డి) శాసన ఉల్లంఘన ఉద్యమం

35. ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురిలో లేనివారు?
ఎ) స్మృతి ఇరాని బి) అహ్మద్ పటేల్
సి) శంకర్ సింఘ్ వాఘేలా డి) అమిత్‌షా

36. ఇటీవల మరణించిన కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత అజ్మీర్ ఎం.పి. సన్వర్‌లాల్ జాట్ ఏ పార్టీకి చెందినవారు?
ఎ) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సిపి)
బి) భారతీయ జనతాపార్టీ(బిజెపి)
సి) ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్ఎల్‌డి)
డి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సి)

37. ఆసియా సొసైటీ నుంచి 2017కి గాను 'ఆసియా గేమ్ చేంజర్స్ అవార్డు'కి ఎంపికైనది?
ఎ) నరేంద్ర మోదీ బి) రవీంద్ర జడేజా
సి) జాక్ మా డి) దేవ్ పటేల్

38. 17 దేశాలు పాల్గొన్న 'హార్ట్ ఆఫ్ ఆసియా' 8వ సమావేశానికి 2017 ఆగస్టులో ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) ఆస్తానా(కజకిస్థాన్) బి) ఇస్తాంబుల్(టర్కీ)
సి) బాకు(అజర్‌బైజాన్) డి) న్యూఢిల్లీ(ఇండియా)

39. ప్రపంచ యువజన దినోత్సవంగా ఆగస్టు 12ని ఐక్యరాజ్య సమితి ఎప్పటి నుంచి నిర్వహిస్తుంది?
ఎ) 2000 బి) 1975 సి) 2002 డి) 1989

40. భారత్‌లో తొలిసారి 'విపత్తు నిర్వహణ సంస్థ'ను రైల్వే శాఖ ఏ గ్రామంలో ఏర్పాటు చేస్తుంది?
ఎ) హెజ్జాల(బెంగళూరు) బి) బీకనూర్(తెలంగాణ)
సి) యలమంచలి(ఆంధ్రప్రదేశ్)
డి) గుర్‌గావ్(హర్యానా)

41. 2016 గణాంకాల ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వెలువరించిన నివేదిక ప్రకారం 2021 నాటికి ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న నగరం?
ఎ) ఢిల్లీ(ఇండియా) బి) హనోయ్(వియత్నాం)
సి) టోక్యో(జపాన్) డి) ముంబై(ఇండియా)

42. యు ట్యూబ్‌కు పోటీగా 2017 ఆగస్టు 10న ఫేస్‌బుక్ ప్రారంభించిన చానల్?
ఎ) బీ మై ఐస్ బి) వెర్వ్ సి) వాచ్ డి) లిటిల్ వండర్

43. ఒలింపిక్ పతకం సాధించే సత్తా కలిగిన క్రీడాకారుల సహాయం కోసం ప్రారంభించిన 'టార్గెట్ ఆన్ ఒలింపిక్ పోడియం'లో చోటు పొందిన అతి పిన్న వయస్కుడు(15 ఏళ్లు) శపథ్ భరద్వాజ్ ఏ క్రీడాకారుడు?
ఎ) బ్యాడ్మింటన్ బి) స్విమ్మింగ్
సి) బాక్సింగ్ డి) షూటింగ్

44. భారత్‌తో సహా 80 దేశాలకు వీసా రహిత ప్రవేశానుమతి ఇస్తున్నట్లు ప్రకటించిన దేశం?
ఎ) సౌదీఅరేబియా బి) టర్కీ సి) ఫిజి డి) ఖతార్

సమాధానాలు

1) సి	7) బి	13) డి	21) బి	29) డి	37) డి
2) బి	8) డి	14) డి	22) ఎ	30) సి	38) డి
3) ఎ	9) సి	15) డి	23) ఎ	31) డి	39) ఎ
4) డి	10) డి	16) బి	24) సి	32) సి	40) ఎ
5) ఎ	11) ఎ	17) ఎ	25) సి	33) ఎ	41) ఎ
6) బి	12) బి	18) డి	26) బి	34) బి	42) సి
		19) డి	27) బి	35) సి	43) డి
		20) సి	28) ఎ	36) బి	44) డి

ఉద్యోగాలు

ఎన్‌హెచ్‌ఎఐ

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఎఐ)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 18
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: బిఇ/ బిటెక్(సివిల్) ఉత్తీర్ణతతోపాటు రోడ్ & హైవే వర్క్స్‌లో ఏడాది అనుభవం ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.50,000
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Chief General Manager(Tech) & Regional Officer, Chennai National Highways Authority of India Regional Office - Chennai SRI Tower, 3rd Floor, DP - 34(SP), Industrial Estate, Guindy, Chennai, Tamil Nadu - 600032 **వెబ్‌సైట్:** www.nhai.org

ఆర్మీ వార్ కాలేజ్

మధ్యప్రదేశ్, మహౌలోని ఆర్మీ వార్ కాలేజ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 10
పోస్టులు: ఎల్‌డిసి 3, సివిలియన్ మోటార్ డ్రైవర్ 2, కుక్ 1, సూపర్‌వైజర్ 3, ఫాటిగ్‌మన్ 1
అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్/ ఇంటర్ ఉత్తీర్ణత + నిమిషానికి 30 పదాల టైపింగ్ వేగం+ ఏడాది అనుభవం ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 27
చిరునామా: The Presiding Officer, Civilian Direct Recruitment(Scrutiny of Applica tions) Board, Junior Command Wing, Army War College, Mhow, Madhya Pradesh - 453441

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64

2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5

3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27

4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం

5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం

6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బొర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ

7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్

8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అసోం డి) పశ్చిమ బెంగాల్

9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు

10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ

11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు

12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950

13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ

14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్

15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక

16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ



17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు

18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983

19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68

20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002

21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ

22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు

23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి

24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి

25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్

27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో

28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్

29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి

30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్వాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున

31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్

32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) ఝుం

33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు

34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప

35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు

36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ

37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప

38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గ్
సి) అరబిక్ డి) కెంట్స్

39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్

40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి	7) బి	13) డి	19) సి	27) డి	35) సి
2) డి	8) సి	14) బి	20) బి	28) బి	36) బి
3) సి	9) సి	15) డి	21) ఎ	29) ఎ	37) బి
4) డి	10) డి	16) బి	22) బి	30) సి	38) సి
5) డి	11) సి	17) ఎ	23) డి	31) డి	39) డి
6) సి	12) డి	18) సి	24) డి	32) ఎ	40) ఎ
			25) సి	33) డి	
			26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియొమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజీఎన్‌టీయు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజీఎన్‌టీయు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసీఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

భలే ఛాన్స్..

- ఆక్రమణ భూముల క్రమబద్ధీకరణకు చర్యలు
- వందగజాల ప్రభుత్వ భూమి ఉచితం
- జిల్లాలో 50 వేల మంది లక్ష్యం
- సీఎం చేతుల మీదుగా పట్టాలు పంపిణీకి ఏర్పాట్లు
- మండలాల వారీగా జాబితాల సేకరణ

ఆంధ్రజ్యోతి, మచిలీపట్నం : ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ, పోరంబోకు భూములను క్రమబద్ధీకరించనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం జీవోలు జారీ చేయగా, ఆ ప్రక్రియ అమలు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

వందగజాల వరకు ప్రభుత్వ భూమిని ఆక్రమణదారులకు ఉచితంగా అందజేయనున్నారు. జిల్లాలో 50 వేల మందికి పట్టాలు పంపిణీ చేయాలనే లక్ష్యంతో అధికారులున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా అందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మండలాల వారీ ఆక్రమణదారుల జాబితాలు సేకరిస్తున్నారు. ఏదేమైనప్పటికీ ఆక్రమణదారులకు ఆ భూములను క్రమబద్ధీకరించడమంటే భలే ఛాన్స్‌గా భావిస్తున్నారు. ప్రభుత్వ, పోరంబోకు భూముల్లో నివాసాలుంటూ ఇబ్బందులు పడుతున్న వారికి ఇకపై మంచి రోజులు రానున్నాయి. ఇందుకు సంబంధించి ఈ ఏడాది మార్చిలో 135 జీవోను విడుదల చేయగా, దానికి అనుబంధంగా గత నెల 17న మరో జీవో 299 విడుదల చేసిన విషయం తెలిసిందే. 135 జీవో ప్రకారం మండలాల్లో ఆక్రమణల గుర్తింపు జరుగుతుంది. 299 జీవో ద్వారా మునిసిపాలిటీల్లో క్రమబద్ధీకరణ చేస్తారు.

50 వేల మంది లక్ష్యం...

క్రమబద్ధీకరణలో భాగంగా జిల్లాలో 50 వేల మందికి పట్టాలు పంపిణీ చేయాలనే లక్ష్యంతో అధికారులు ఉన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటివరకు 547 దరఖాస్తులు వచ్చాయి. క్రమబద్ధీకరణకు అర్హులైన వారు తమ వివరాలతో మీసేవ ద్వారా దరఖాస్తు సమర్పించాలి. ఈ ప్రక్రియ ఇప్పటికే మండలాల్లో ప్రారంభం కాగా, మునిసిపాలిటీల్లో కసరత్తు జరుగుతోంది.

2014కు ముందున్న ఆక్రమణలే...

క్రమబద్ధీకరణకు సిద్ధమైన ప్రభుత్వం దాన్ని అమలుజేసేందుకు నియమనిబంధనలు జీవోలో సూచించింది. దానిపై స్పష్టమైన సూచనలు విడుదల కావాల్సి ఉంది. మార్చిలో జారీ చేసిన జీవో ప్రకారం ఆక్రమణదారులు 2014 జనవరి ఒకటో తేదీకి ముందు నుంచి ఆయా భూములు తమ ఆధీనంలో ఉన్నట్టు ధృవీకరించాలి. ఆ భూముల్లో నివాసం ఉండే వారంతా దారిద్ర్యరేఖకు దిగువన (బీపీఎల్) జీవిస్తున్న వారై ఉండాలి. అలాంటి వారికి భూములను క్రమబద్ధీకరిస్తూ పట్టాలు పంపిణీ చేస్తారు. ఈ నిబంధనలతోపాటు భూములకు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాకుండా ఉండాలి. ఇందుకు సంబంధించిన అనుమతులను మండల స్థాయిలో తహసీల్దార్లు, మునిసిపాలిటీల్లో కమిషనర్లు ధ్రువీకరించాలి. ఎలాంటి అభ్యంతరాలున్నా ఆ భూములను క్రమబద్ధీకరించే అవకాశం లేదు. ఇందుకోసం కొన్ని నిర్ణీత అంశాలు పరిగణలోకి తీసుకున్నారు. పార్కు భూములు, రోడ్డు పోరంబోకులు, కాల్వగట్లు, అధికవిస్తీర్ణంలోని ఖాళీ భూములను క్రమబద్ధీకరణ నుంచి మినహాయించారు.

రైతు సేవలో సహకార సంఘాలదే అగ్రస్థానం

● రూ.900 కోట్లు రుణ పరపతి లక్ష్యం ● ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని

నున్న (విజయవాడ రూరల్) : రైతులకు అందుబాటులో ఉండేది సహకార బ్యాంకులేనని ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు అన్నారు. సహకార బ్యాంకులు సేవలందించడంలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో, జాతీయ స్థాయిలో మూడో స్థానంలో నిలవడమే నిదర్శనమన్నారు. విజయవాడ రూరల్ మండలంలో ప్రధాన గ్రామమైన నున్నలో రూ.1.05 కోట్లతో నిర్మించనున్న గోదాము, రైతు శిక్షణా కేంద్ర భవనాలకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు నున్న సొసైటీ అధ్యక్షుడు పోలారెడ్డి సాంబిరెడ్డి అధ్యక్షత వహించారు. సభలో ఆప్కాబ్ చైర్మన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో రూ.900 కోట్ల రుణ పరపతి రైతులకు అందించాలన్న లక్ష్యంతో ఉన్నామన్నారు. రైతు మిత్ర ఎస్‌హెచ్‌జి గ్రూపులకు ఇప్పటికే రూ.350 కోట్లు రుణాలు అందించామన్నారు. కార్యక్రమంలోరూరల్ జడ్పీటీసీ సభ్యురాలు కందిమళ్ల అంజనీ కుమారి, ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు, కేడీసీసీ వైస్ చైర్మన్ వి.రాంబాబు, సీఈవో సుబ్రహ్మణ్యం, బ్యాంకు డైరెక్టర్లు పుండరీక వరదవర్మ, కరుణాకర్, మాజీ ఎంపీపీ వై.నాగిరెడ్డి, తెలుగుదేశం జిల్లా కార్యదర్శి పి.సాంబిరెడ్డి పాల్గొన్నారు.

ఆప్కాబ్ టర్నోవర్ రూ.10 కోట్లు

వీరులపాడు : ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలు కలిసి ఉన్నప్పుడు అప్కాబ్ టర్నోవర్ రూ.14వేల కోట్లు ఉంటే విడిపోయిన తరువాత రాష్ట్రంలో 10,700 కోటక్లు తీసుకెళ్లినట్లు చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. వీరులపాడు మండలం చౌటపల్లిలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ 2015 ఏప్రిల్‌లో తెలంగాణ నుంచి ఆప్కాబ్ విడిపోయిందని పేర్కొన్నారు. అప్పట్లో రెండు బ్రాంచ్‌లు మాత్రమే ఉండగా 15 బ్రాంచ్‌ల కోసం ఆర్‌బీఐకు దరఖాస్తు చేశామనీ, ఆ మేరకు అన్ని శాఖలకు అనుమతి ఇచ్చిందన్నారు. ప్రస్థుతం దేశంలో అప్కాబ్ మొదటి స్థానంలో ఉందని, నికర లాభం 108 కోట్లకు చేరుకుందన్నారు.

వ్యాపారాన్ని విస్తృత పరిచేందుకు కో ఆపరేటీవ్ షుగర్ ఫ్యాక్టరీలతోపాటు గృహ నిర్మాణాలకు 9శాతం, వాహన రుణాలకు 9.5 శాతం వడ్డీతో రుణాలందిస్తున్నామన్నారు. గతంలో అప్కాబ్ అంటే డీసీబీలకు రుణాలు ఇవ్వడానికి ఉండేదని, ప్రస్తుతం ఆలాకాక వ్యాపార రంగాన్ని విస్తృత పరిచామన్నారు.



నున్నలో సహకార గోదాము నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఆప్కాబ్ చైర్మన్ వెంకటేశ్వరరావు



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీకాంతం, జేసీ గంధం చంద్రుడు

కొల్లేరు అనధికార చేపల వేటపై కఠిన చర్యలు

● కలెక్టర్ లక్ష్మీకాంతం

విజయవాడ : కొల్లేరు అభయారణ్యంలో అనధికార చేపల వేట కొనసాగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధికారులను ఆదేశించారు. కొల్లేరులో అనధికార చెరువుల నిర్వాహణపై అందిన పిర్యాదులపై క్యాంపు కార్యాలయంలో బుధవారం అటవీశాఖ వైల్డ్ లైఫ్, రెవెన్యూ, పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదో కాంటూర్ లోపల అక్రమ చెరువుల నిర్మాణాలు, చేపల సాగు, పక్షుల వేట జరగకుండా అటవీశాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టాలన్నారు. కొల్లేరు సరస్సుకు సంబంధించిన ఫిర్యాదులపై సమగ్ర పరిశీలన చేసి సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. అటవీ, మత్స్యశాఖ, పోలీసు అధికారులు క్షేత్రస్థాయి విచారణ చేసి రెండు రోజుల్లో నివేదికలు అందజేయాలన్నారు. కొల్లేరు అభయారణ్యంపై అక్రమ చేపల వేట సాగించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, డీఆర్వో ఎం.వేణుగోపాల్‌రెడ్డి, మత్స్యశాఖ జేడీ యాకూబ్, అటవీశాఖ డీఎఫ్‌వో వి.సాయిబాబా, పర్యావరణ కంట్రోల్ బోర్డ్, ఇరిగేషన్, పోలీస్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.



ఉల్లిపాలెం-భవానిపురం బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న ఉపసభాపతి బుద్ధప్రసాద్

ఉల్లిపాలెం-భవానీపురం బ్రిడ్జి ప్రారంభం అక్టోబర్‌లో

● సీఎం చంద్రబాబు రాక

కోడూరు : ఉల్లిపాలెం-భవానీపురం బ్రిడ్జి ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అక్టోబర్‌లో దివిసీమకు రానున్నట్లు ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. జాతీయ విపత్తు నివారణ సంస్థ రూ.77.50 కోట్ల నిధులతో నిర్మిస్తున్న ఉల్లిపాలెం - భవానీపురం బ్రిడ్జి నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ దివిసీమ అభివృద్ధికి తన వంతు శక్తివంచన లేకుండా పనిచేస్తానని, నాగాయలంక మండలం ఎదురుమొండి వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ బ్రిడ్జిలు పూర్తయితే దివిసీమ వాసుల చిరకాల కోరిక నెరవేరుతుందని అభిప్రాయపడ్డారు. ఆయన వెంట దివి రోటరీక్లబ్ అధ్యక్షుడు ప్రభుదాసు, ఎంపీపీ మాచర్ల భీమయ్య, మాజీ ఎంపీపీ భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యులు బడే వీరబాబు, జి.మురళీకృష్ణ, వెంకటేశ్వరస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ పద్మావతి వరప్రసాద్, డీఎస్పీ ఖాదర్‌బాషా ఉన్నారు.

మెట్రో రైల్ కన్సల్టెంట్‌గా యూఎంటీసీఎల్

● కేంద్రం పాత ఆదేశాలకు రాష్ట్రం జీవో

ఆంధ్రజ్యోతి, వియవాడ : మెట్రో రైల్ ప్రాజెక్టుకు అనుబంధంగా ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ (ఐపీటీ), నాన్ మోటరైజ్డ్ ట్రాన్స్‌పోర్ట్ (ఎన్ఎంటీ) డీపీఆర్ రూపకల్పనకు కన్సల్టెంట్‌గా నియమించిన అర్బన్ మాస్ ట్రాన్సిస్ట్ కంపెనీ లిమిటెడ్ (యూఎంటీసీఎల్)కు అధీకృత ఆదేశాలు ఇవ్వడంలో జరిగిన జాప్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం బుధవారం సరిచేసింది. ప్రత్యేకంగా జీవోఆర్‌టీ 572ను జారీ చేసి ఆ సంస్థకు చెల్లింపులు జరిపే విషయంలో ఉన్న అడ్డంకులు తొలగించింది.

నగరంలో మెట్రో రైల్ ప్రాజెక్టులో భాగంగా ఏలూరు, ఎంజీ రోడ్డు కారిడార్లను ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఈ కారిడార్లలో మెట్రోస్టేషన్లకు వివిధ ప్రాంతాల నుంచి ప్రయాణికులను చేరవేయడానికి ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ (ఐపీటీ) ప్లాన్‌ను రూపొందించడానికి, 500 మీటర్ల పరిధిలో నడక, సైక్లింగ్ విధానాల్లో మెట్రోస్టేషన్లకు చేరుకోవడానికి తగిన నాన్ మోటరైజ్డ్ ట్రాన్స్‌పోర్ట్ (ఎన్ఎంటీ) ప్లాన్ రూపకల్పనకు కన్సల్టెంట్‌గా యూఎంటీసీఎల్‌ను కేంద్రం నియమించింది. యూఎంటీసీఎల్ వాటికి సంబంధించిన డీపీఆర్‌లు పూర్తి చేసింది. కన్సల్టెంట్‌గా నియమించిన కేంద్రం చర్యలను రాష్ట్రం ఆమోదించాల్సి ఉంది. అందుకు ప్రత్యేకంగా జీవో ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరిగింది. ఈ క్రమంలో మెట్రో రైల్ ప్రాజెక్టు అంశం మీమాంసలో పడింది. రాష్ట్రం ప్రత్యామ్నాయ రవాణా వ్యవస్థలపై దృష్టి సారించింది. మెట్రోస్థానంలో లైట్ రైల్ వైపు ఆసక్తి చూపిస్తోంది. కేంద్ర ప్రభుత్వ నియామకాన్ని ఆమోదిస్తూ రాష్ట్రం తరపున బుధవారం జీవో జారీ చేసి చెల్లింపులకు మార్గం సుగమం చేసింది. లైట్ రైల్ ప్రాజెక్టుకు ఇదే విధమైన సర్వే నిర్వహించాలి. సర్వేకు కేంద్రం ఆమోద ముద్ర వేయాలి.

దసరా ఉత్సవాల్లో భక్తులు వేచి ఉండేందుకు

మహామండపంలో ఏర్పాట్లు

● దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక వాహనం

ఆంధ్రజ్యోతి, విజయవాడ : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం రానున్న దసరా ఉత్సవాల నిర్వాహణ ఏర్పాట్లలో నిమగ్నమయింది. మరో 35 రోజుల్లో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. వాటికి తెలుగు రాష్ట్రాల నుంచే కాక, ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు కూడా అధిక సంఖ్యలో వస్తారు. అందుకోసం దేవస్థానం మహామండపంలోని 3, 4 అంతస్థుల్లో ఏర్పాట్లు చేస్తోంది. చంటిబిడ్డల తల్లులు, వృద్ధులు వేచి ఉండేందుకు అవకాశం ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. వాస్తవంగా అమ్మవారి దర్శనం అనంతరం కొండమీద వేచి ఉండే అవకాశం లేదు. వృద్ధులు, దివ్యాంగులకు ఈసారి ప్రత్యేకంగా వాహనాన్ని కేటాయించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాల్లో నిర్వహించే నగరోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కొత్త టెక్నాలజీ వినియోగించుకునేందుకు దేవస్థానం ఆలోచన చేస్తోంది.

దేవస్థానంలో పాతభవనాలను పడగొట్టిన ప్రాంతంలో హోమశాల, ఇతరత్రా అవసరమైన నిర్మాణాలు చేపట్టాలని చూస్తున్నారు. దీంతోపాటు షాపుల నిర్మాణం చేయాలని కూడా ఆలోచన చేస్తున్నారు. దేవస్థానం వ్యవసాయ భూముల్లో ఆదాయం వచ్చే పంటలు వేయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.

మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి పోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సినిమా గైడ్

అలంకార్	నేనేరాజు నేనేమంత్రి
అన్నపూర్ణ	నేనేరాజు నేనేమంత్రి
అప్సర	జయ జానకి నాయక
శ్రీదుర్గాకళామందిర్	ఆది
జయరామ్	జయ జానకి నాయక
కళ్యాణచక్రవర్తి	యోగి
కపర్ది	ఫిదా
నవరంగ్	లై
నీలిమ	నేనే రాజు నేనే మంత్రి
రాజ్	జయ జానకి నాయక/ నేనేరాజు నేనేమంత్రి/లై
రామ్‌గోపాల్	నేనేరాజు నేనేమంత్రి
రాజకుమారి	లై
రాఘవేంద్ర	లై
స్వర్ణప్యాలెస్	ఫిదా
శకుంతల	లై
శైలజ	లై
శ్రీనివాసమహల్	నేనేరాజు నేనేమంత్రి
స్వాతి	లై
సౌమ్య	జయ జానకి నాయక
వెంకటేశ్వరప్యాలెస్	గౌతమ్‌నంద
వెంకటస్వర్ణప్యాలెస్	నేనేరాజునేనేమంత్రి
యువరాజ్	జయ జానకి నాయక/ నేనేరాజు నేనే మంత్రి/లై
పాయకాపురం	
రవీంద్ర సినిమాస్	జయజానకినాయక/ నేనేరాజు నేనేమంత్రి/లై
స్వర్ణలక్ష్మి	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వరడీలక్స్	జయజానకినాయక
పటమట	
దుర్గామహల్	నేనేరాజు నేనేమంత్రి
రామకృష్ణ	ఫిదా
వినాయక్	లై
విజయలక్ష్మి (కానూరు)	లై
పోరంకి	
బాలాజీ సినీవిల్లా	లై
వెంకటకృష్ణ	నేనేరాజు నేనేమంత్రి
శ్రీనివాస	జయ జానకి నాయక
కంకిపాడు	
శ్రీవిజయలక్ష్మి	లై
శ్రీచంద్ర	జయ జానకి నాయక
శ్రీరామచంద్ర	నేనేరాజు నేనేమంత్రి
గన్నవరం	
శాంతి	లై
శ్రీవెంకటేశ్వర	నేనేరాజు నేనేమంత్రి
ఇబ్రహీంపట్నం	
బాలాజీ	లై
శ్రీవెంకటేశ్వరడీలక్స్	నేనేరాజునేనేమంత్రి
శివకృష్ణ(కొండపల్లి)	జయ జానకి నాయక

ఊర్వశి ఐనాక్స్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, టాయ్‌లెట్
మీరజ్ సినిమాస్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై
ఓ స్క్రీన్స్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై
పీవీఆర్ సినిమాస్:జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, టాయ్‌లెట్, ఫిదా
క్యాపిటల్ సినిమాస్:జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, టాయ్‌లెట్, ఫిదా, ఎమోజీమూవీ
ఎల్ఈపీఎల్ఐనాక్స్:జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, టాయ్‌లెట్, ఫిదా

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)		వెన్‌కాబ్ (రూపాయల్లో)	
బ్రాయిలర్ బర్డ్	83, 90, 100	ఫారం ధర	78
చికెన్ విత్ స్కిన్	160	రిటైల్ ధర	92
చికెన్ స్కిన్‌లెస్	170	చికెన్ విత్ స్కిన్	129
		చికెన్ స్కిన్‌లెస్	152

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.59

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.2,98,400
బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా)	రూ.27,700
వెండి (కిలో)	రూ.40,000
వెండి (10 గ్రా)	రూ.400

న్యాయపరిపాలనలో శిక్షణకు 22 లోగా దరఖాస్తు చేసుకోవాలి

మచిలీపట్నం : జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అర్హులైన ఎస్సీ న్యాయశాస్త్ర పట్టభద్రులకు న్యాయపరిపాలనలో మూడేళ్ళ శిక్షణ ఉచితంగా ఇస్తారని జేడీ పి.ఎస్.ఎ. ప్రసాద్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 22వ తేదీ లోగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయానికి దరఖాస్తు పంపుకోవాలన్నారు. న్యాయ పరిపాలనలో శిక్షణ కోసం మొత్తం 8 సీట్లు ఉన్నాయని, ఎంపికైన అభ్యర్థులకు 36 నెలలు పాటు శిక్షణ ఇస్తారన్నారు.

కృష్ణా యూనివర్సిటీ ఫస్ట్ దివ్యశ్రీ

మచిలీపట్నం : కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలో జరిగిన డిగ్రీ ఫోర్త్ సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో బందరు హిందూ కళాశాల విద్యార్థిని తిరుమలశెట్టి దివ్యశ్రీ ప్రథమ స్థానంలో నిలిచింది. జంతు శాస్త్ర విభాగంలో 75 మార్కులకు దివ్యశ్రీ 74 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ వెలగపూడి ఉషారాణి తెలిపారు. బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో దివ్యశ్రీని ప్రిన్సిపాల్ తదితరులు అభినందించారు.

మహాలక్ష్మికి లక్ష గాజులతో అలంకారం రేపు

జగ్గయ్యపేట: శ్రీమహాలక్ష్మి వెండి దేవాలయంలో శ్రావణమాసం ఆఖరి శుక్రవారం పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అత్తులూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం గం.6ల నుంచి విశేష పూజలు, లక్ష గాజులతో విశేషార్చన, అలంకారం, సామూహిక కుంకుమపూజలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అమ్మవారి పూజకు, అలంకరణకు గురువారం సాయంత్రం లోపు గాజులు అందజేయవచ్చని ఆయన తెలిపారు.

సిటీ డైరీ

ధర్నా

విషయం :ఫిట్‌మెంట్ సాధన కోసం గెజిటెడ్ అధ్యాపకుల సంఘం ధర్నా
సమయం :మధ్యాహ్నం 12 గంటలకు
వేదిక :ధర్నా చౌక్

దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు రేపటి వరకు

● ఇగ్నో ప్రాంతీయ కేంద్ర సంచాలకుడు రామాంజనేయ శర్మ

వన్‌టౌన్ : ఇగ్నోలో 2017 జూలై సెమిస్టర్‌కు జరుగుతున్న ప్రవేశాలకు దరఖాస్తులు ఈనెల 18వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో (ww-w.-i-gno-v.a-c.in) పూర్తి చేయవచ్చునని ఇగ్నో విజయవాడ ప్రాంతీయ కేంద్ర సంచాలకుడు డాక్టర్ డి.రామాంజనేయశర్మ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశం వినియోగించుకొని ఆసక్తి వున్న విద్యార్థులు డిప్లొమో, డిగ్రీలు, పోస్ట్ గ్రాడ్యుయేట్, ప్రోగ్రామ్‌లు, ప్రస్తుతం అందుబాటులో వున్న పలు ప్రోగ్రామ్‌లకు దరఖాస్తులు పంపవచ్చన్నారు. మరిన్ని వివరాలు కోసం కొత్తపేటలోని హిందూహైస్కూల్ ప్రాంగణంలోని ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో స్వయంగాని, 0866-2565253, 2565959, 94419 29218 నెంబర్లను సంప్రదించాలన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విజయవాడ, ఆంధ్రజ్యోతి : విద్యుత్‌లైన్ల మరమ్మతుల కారణంగా సూర్యారావుపేట సెక్షన్ పరిధిలో గురువారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ మురళీమోహన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎస్ఐ కాంపౌండ్, గోపాలరెడ్డిరోడ్డు, ప్రకాశంరోడ్డు, కాళేశ్వరరావురోడ్డు, నక్కలరోడ్డు ప్రాంతాల్లో సరఫరా ఉండదు. ఉదయం 9 నుంచి 3 గంటల వరకు ఊర్మిళానగర్, ఏకలవ్యనగర్, రెడ్డికాలనీల్లో కవర్డ్ కండక్టర్ల మార్పు కారణంగా సరఫరా నిలిపి వేస్తున్నట్టు ఆయన తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామారావు



విద్యార్థుల పిరమిడ్ భంగిమలు

యోగా విద్యార్థుల ప్రతిభ

పటమట : శ్రీలంక దేశంలో ఈనెల ఆరు నుంచి 12వ తేదీ వరకు జరిగిన సాంస్కృతిక వేడుకల్లో నగరానికి చెందిన ఏడు గురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారని జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు వి.వి.రామారావు పేర్కొన్నారు. పటమట యోగా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీలంకలో జరిగిన వేడుకల్లో పాల్గొని తిరిగి వచ్చిన విద్యార్థులను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ శ్రీలంకలో జరిగిన సాంస్కృతిక వేడుకల్లో నగరానికి చెందిన యోగా విద్యార్థులను ప్రదర్శనలు ఇవ్వవలసిందిగా ఆహ్వానం అందినట్లు తెలిపారు. విజయవాడ కార్పొరేషన్ ఆర్థిక సహాయంతో జిల్లా యోగా అసోసియేషన్ తరపున ఏడుగురు విద్యార్థులను అక్కడకు పంపామని, రిథమిక్ యోగాలో పలు ప్రదర్శనలు ఇచ్చి ఆకట్టుకున్నారని వివరించారు. శ్రీలంక వెళ్లిన విద్యార్థుల్లో టి.అమృత, కె.హర్షరిని, కె.జాహ్నవి, ఉమామహేశ్వరి, జి.ఇందు, పి.అపర్ణ, పి.స్వాతి ఉన్నారు. కోచ్ జి.సూర్యచంద్ర కుమారి నేతృత్వంలో వారు శ్రీలంక పర్యటనలో పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు జగ్గయ్యపేట విద్యార్థులు

జగ్గయ్యపేటరూరల్ : విజయవాడలో నిర్వహించిన జిల్లా స్థాయి సౌత్‌జోన్ అథ్లెటిక్స్ పోటీల్లో రాంకో సిమెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేతురామ్మామల్ విద్యా మందిర్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ నారాయణి తెలిపారు. అండర్ 14 బాలికల విభాగంలో హైజంప్‌లో ఎస్.నాగధాత్రి ప్రథమ స్థానం, అండర్-14 బాలుర విభాగంలో హైజంప్‌లో శ్రీనివాస్ ప్రథమస్థానం, అండర్-16 బాలికల విభాగంలో మూడు కిలోమీటర్ల నడకతో ప్రథమ స్థానంలో నాగతేజశ్రీ, అండర్-16 400 మీటర్ల రన్నింగ్‌లో బాలుర విభాగంలో కె.గోపాలకృష్ణ రెండో స్థానం, అండర్-16 బాలికల విభాగంలో ఎం.మేఘన, బాలుర విభాగంలో ఎస్.కె.అస్మీన్ ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారని ఆమె తెలిపారు.



చీపుర్లు పట్టిన రైల్వే అధికారులు

రైల్వేలో పరిశుభ్రతా ఉద్యమం

● స్వచ్ఛ రైల్, స్వచ్ఛ భారత్‌ను ప్రారంభించిన డీఆర్‌ఎం ధనుంజయులు

రైల్వేస్టేషన్ : 'రండి... పరిశుభ్రత కోసం ఉద్యమం చేద్దాం... విజయవాడ రైల్వేను నెంబర్ వన్ స్థానంలో ఉంచుదాం... అని విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్ ఆర్.ధనుంజయులు పిలుపునిచ్చారు. 'స్వచ్ఛ రైల్ - స్వచ్ఛ భారత్ స్వచ్ఛతా పక్వాడ' కార్యక్రమాన్ని డీఆర్‌ఎం ధనుంజయులు బుధవారం ప్రారంభించారు. స్వచ్ఛభారత్‌లో విజయవాడ రైల్వేస్టేషన్‌కు ఇటీవల నాలుగో స్థానం లభించిందని, మరికొన్ని స్టాండర్స్ పాటించి పరిశుభ్రతపై దృష్టి పెడితే నెంబర్ వన్ స్థానం దక్కుతుందని, అందుకు మనందరం కృషి చేద్దాం అని పేర్కొన్నారు. నిత్యం వందలాది రైళ్లు, లక్షలాది మంది ప్రయాణికుల రాకపోకలతో అత్యంత రద్దీగా ఉండే విజయవాడ జంక్షన్‌ను పరిశుభ్రంగా ఉంచే విషయంలో ప్రయాణికుల సహకారం కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. రైల్వేస్టేషన్‌లు, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచటానికి దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ధనుంజయులు తెలిపారు. అనంతరం విజయవాడ రైల్వే స్టేషన్‌ను స్వయంగా చీపర్లు పట్టుకుని ఊడ్చారు. ఒక ఉద్యమంలా 15 రోజుల పాటు స్వచ్ఛ రైల్వే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్‌ఎం వేణుగోపాల్, సీనియర్ డీఈఎన్ సత్యనారాయణరెడ్డి, ఎస్.ఆర్.గాంధీ, సీనియర్ డీపీవో నెహెమియా, ఏసీఎం రాజశేఖర్ స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

పీపీపీ తప్పని సరి

● మెట్రో రైల్‌కు కేంద్రం కొత్త విధానం

● ప్రణాళిక దశలో విజయవాడ, వైజాగ్ మెట్రోలు

● ప్రత్యామ్నాయ రవాణాపై కూడా దృష్టి పెట్టాలని సూచన

ఆంధ్రజ్యోతి, న్యూఢిల్లీ : రాష్ట్రాల మెట్రో రైల్ కలలను నెరవేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ బుధవారం కొత్త మెట్రో రైల్ విధానానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మెట్రో రైల్ ప్రాజెక్టులకు ఇప్పటి వరకూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే నిధులను సమకూరుస్తున్నాయి. ఈ కొత్త విధానంలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ)ని కేంద్రం తప్పనిసరి చేసింది. మెట్రో రైల్ ప్రాజెక్టు భారీ వ్యయంతో కూడుకున్నదని, ప్రత్నామ్నాయ రవాణా వీలు కాదనుకున్నపుడు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాలు మెట్రోపై దృష్టి సారించాలని కూడా సూచించింది. తమ నగరాల సామర్థ్యానికి అనుగుణంగా బీఆర్‌టీఎస్, లైట్ రైల్, ట్రామ్‌వేస్‌లాంటి రవాణా మార్గాలపై కూడా దృష్టి సారించాలని సలహా ఇచ్చింది. ఎటువంటి రవాణా వ్యవస్థకైనా కేంద్రం మూడు విధాలుగా సాయం చేస్తుందని, అందులో తమకు ఏది కావాలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించుకోవచ్చని కొత్త మెట్రో రైల్ విధానంలో కేంద్రం స్పష్టం చేసింది. అర్బన్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ(యుఎంటిఏ)ని రాష్ట్రాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని పేర్కొంది. అలాగే కొత్త మెట్రో విధానంలో రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక నిర్ణయాలలో కేంద్రం వెసులుబాటు కల్పించింది. ధరల నిర్ధారణలో కూడా రాష్ట్ర ప్రభుత్వాలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవచ్చని తెలిపింది. ఈ కొత్త విధానంలో 10శాతం గ్రాంట్‌గా నిధులు ఇవ్వడానికి లేదా 50శాతం ఈక్విటీకి లేదా ప్రాజెక్టు పూర్తి చేయడానికి నిధుల లోటు ఏర్పడితే భర్తీ చేయడానికి కేంద్రం సిద్ధంగా ఉంటుంది. ఈ మూడు ప్రత్యామ్నాయాలలో రాష్ట్ర ప్రభుత్వం దేన్నైనా ఎంచుకోవచ్చు. ప్రస్తుతం హైదరాబాద్, నాగ్‌పూర్, అహ్మదాబాద్ తదితర నగరాల్లో 537 కిమీల మేర మెట్రో పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయని, విజయవాడ (26.03 కిమీ), విశాఖపట్నం(42.55 కిమీ) మెట్రో ప్రాజెక్టులకు ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయని కేంద్రం తెలిపింది.

టేబుల్ టెన్నిస్‌లో నగర క్రీడాకారులకు పతకాలు

లబ్బీపేట స్పోర్ట్స్ : గుంటూరులో ఈ నెల 13 నుంచి 15 వరకు ఎన్టీఆర్ మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో జరిగిన నాల్గవ టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ చాంపియన్ షిప్‌లో నగర క్రీడాకారులు పలు పతకాలు సాధించారు. మహిళల, యూత్ బాలికల విభాగాల్లో శైలునూర్ బాషా చాంపియన్‌గా నిలిచింది. జూనియర్ బాలికల విభాగంలో నజీరాబి నూర్‌బాషా కాంస్యం, క్యాడెట్ విభాగంలో ఎస్.దోహదపతి కాంస్య పతకాలు సాధించారు. మినీ క్యాడెట్ బాలుర విభాగంలో వంశీ సంజయ్, చాంపియన్‌గా నిలిచాడు. పతకాలు సాధించిన క్రీడాకారులు పటమట చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో కోచ్ వై.దామోదర్‌రెడ్డి వద్ద శిక్షణ పొందుతున్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను రాష్ట్ర టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.సుల్తాన్, ఉపాధ్యక్షులు విశ్వనాధ్, జిల్లా టిటి సంఘం అధ్యక్షులు ప్రకాష్, కార్యదర్శి కరణం బలరాం తదితరులు అభినందించారు.


ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రిఫరీస్ బోర్డు కన్వీనర్‌గా మడకా

గుడివాడ (రాజేంద్రనగర్): ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రిఫరీస్ బోర్డు కన్వీనర్‌గా గుడివాడ ఎస్.పి.ఎస్. మున్సిపల్ ఉన్నత పాఠశాల పీఈటీ మడకా ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో బుధవారం పాఠశాలలో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠ శాల హెచ్‌ఎం షేక్ జానీసాహెబ్ మాట్లాడుతూ మడకా ప్రసాద్‌ను రిఫరీ బోర్డు కన్వీనర్‌గా ఎంపికచేయడం గుడివాడకే గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఉపాధ్యాయులు అభినందించారు.

ఆక్టోపస్ అదరహో



ఆపరేషన్‌లో శత్రువుల కదలికలను గుర్తించడం కీలకం. ఈ 'స్పాటర్'తో వారి కదలికలను గుర్తిస్తూ.. స్వాట్‌లో తమ కమెండోలకు వైర్‌లెస్‌లో ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తారు.



ఇవి పిల్లల బొమ్మలు కాదు. శత్రు స్థావరాల్లోకి వెళ్లి అక్కడి రహస్యాలు పసిగట్టే ఫైబర్ ఆప్టికల్ స్పెక్ నిఘా పరికరాలు.

•గురి తప్పదు



ఆక్టోపస్ వద్ద ఉన్న స్నిపర్ రైఫిల్‌ను పరిశీలిస్తున్న సీఎం. పక్కనే... ఆక్టోపస్ దళపతి సురేంద్ర బాబు. దీనికి అమర్చిన బైనాక్యులర్ కిలోమీటరు దూరంలోని లక్ష్యాన్ని కూడా చూపిస్తుంది.

•పట్టిందంటే ఫట్



ఈ జాగిలాలు వెరీ స్పెషల్. ఉగ్రవాదులపై విరుచుకుపడతాయి. పైగా... ఆయుధం పట్టుకున్న చేతినే తొలుత పట్టుకుంటాయి.



•తూనీగ.. తూనీగ





తూనీగలా రయ్యుమని దూసుకుపోతుంది. వ్యూహాత్మక ప్రాంతాలను చిత్రీకరిస్తుంది.



ఇది బాంబులను నిర్వీర్యం చేసే సిబ్బంది వాడే అత్యాధునిక సూట్. దీని బరువు 28 కిలోలు. దీనిని అరగంటకు మించి ధరించడం దాదాపు అసాధ్యం.

ఉగ్రవాదుల ఏరివేతలో ప్రత్యేక శిక్షణ పొందిన 'ఆక్టోపస్' సిబ్బంది వీరు. బుధవారం మంగళగిరిలో ఏపీ పోలీస్ ప్రధాన కార్యాలయం ప్రారంభం సందర్భంగా తాము వాడే అత్యాధునిక ఆయుధాలను, పలు విన్యాసాలను ప్రదర్శించారు. ఆక్టోపస్ చీఫ్ సురేంద్ర బాబు వాటి గురించి సీఎంకు వివరించారు.

•ఎమైనా ధూమ్‌ధామ్!



ఏ రైఫిల్ అయినా... సూటిగా ఉన్న టార్గెట్‌నే హిట్ చేస్తుంది. ఈ 'కార్నర్ షూట్' మోడల్‌తో ఆయుధంతో అటూ ఇటూ ఉన్న లక్ష్యాలనూ ఛేదించవచ్చు.

ఆధునిక ఆయుధాలతో ఆక్టోబస్ బలగాలు చేస్తున్న విన్యాసాలు ఇవి.

విధ్వంసం కాదిది.. విస్తరణం





బందరు రోడ్డు విస్తరణలో భాగంగా శరవేగంగా సాగుతున్న పోరంకి - తాడిగడప మధ్య రోడ్డు వెంబడి భవనాల తొలగింపు పనులు

టీవీఎస్ ఎక్స్‌ఎల్ 100.. సరికొత్త రంగులో..

విజయవాడ : సామాన్య, మధ్య తరగతి ప్రజలకు, వ్యాపారస్తులకు ఉపయోగకరంగా రూపొందించిన టీవీఎస్ ఎక్స్‌ఎల్ 100సీసీ ద్విచక్రవాహనం 18 నెలల వ్యవధిలో 10లక్షల వినియోగదారుల మైలురాయిని దాటిందని టీవీఎస్ యుటిలిటీ ప్రొడక్ట్స్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.వైద్యనాథన్ అన్నారు. నూతన కలర్ డిజైన్ కలిగిన టీవీఎస్ ఎక్స్‌ఎల్ 100 ద్విచక్రవాహనాన్ని బుధవారం ఆయన మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబ అవసరాలకనుగుణంగా టీవీఎస్ ఎక్స్‌ఎల్ 100ను మరింత మెరుగైన టెక్నాలజీతో వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. 2016-17 ఆర్థిక సంవత్సరానికిగాను ద్విచక్ర వాహన రంగంలో అత్యధిక అమ్మకాలు జరిగే కంపెనీల్లో టీవీఎస్ ఎక్స్‌ఎల్ టాప్-5లో కొనసాగుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం విధించిన భద్రతా నియమాలను అనుసరిస్తూ, ఇంధన సామర్థ్యం, ఫోర్ స్ట్రోక్ ఇంజన్, పవర్ పికప్‌లతో డిజైన్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో టీవీఎస్ మోటార్స్ ప్రతినిధులు విజయశాంత్ రెడ్డి, విష్ణుప్రస్, నరేంద్రకృష్ణ, సురభి పాల్గొన్నారు.



నూతన కలర్ టీవీఎస్ ఎక్స్‌ఎల్ 100ను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్న ప్రతినిధులు



ఏదీ సం'రక్షణ'..?

- మా ఇంటి మహాలక్ష్మిపై నిర్లక్ష్యం
- నీరుగారుతున్న పథకం లక్ష్యం
- పునర్వైభవం తేవాలని తల్లిదండ్రుల వినతి

ఉంగుటూరు : బాలికా సంరక్షణకు ప్రభుత్వం ప్రకటించిన 'మా ఇంటి మహాలక్ష్మి' పథకం లక్ష్యం అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారుతోంది. ఆడపిల్లలు కన్నవారికి భారం కాకూడదని విడతల వారీగా బాలికల ఖాతాలోకి నగదు జమ చేసేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ఫలాలు ఆడపిల్లల తల్లిదండ్రులకు చేరడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన 'బంగారుతల్లి' పథకం కింద రూ.2500తో బాండ్ రూపంలో వారి ఖాతాలో జమ చేసేవారు. ఐదేళ్ల వరకు సంవత్సరానికి రూ.1500, ఒకటి నుంచి 5వ తరగతి వరకు రూ.2వేలు, 6నుంచి 8 తరగతుల వరకు రూ.2,500. 9, 10 తరగతులకు రూ.3వేలు, ఇంటర్‌లో రెండేళ్లకు కలిపిరూ.7వేలు, డి గ్రీలో రూ.3వేలు బ్యాంక్ ఖాతాలో జమచేస్తారు. తరువాత సంవత్సరానికి రూ.4వేలు చెల్లిస్తుంది. 21ఏళ్లు దాటిన తరువాత ఇంటర్‌లో చదువు ఆపేస్తే రూ.50వేలు. డిగ్రీ పూర్తయిన వారికి వివాహఖర్చుల కోసం రూ.లక్ష ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ పథకం కొన్నాళ్లు సజావుగానే సాగింది. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత బంగారుతల్లి పేరు మార్చి 'మా ఇంటి మహాలక్ష్మి'గా నామకరణం చేసింది. 2015 జూన్ నుంచి అప్పటివరకు పథకం బాధ్యతలు నిర్వహిస్తున్న వెలుగు ప్రాజెక్టు తప్పించి ఐసీడీఎస్‌కు బాధ్యతలు అప్పగించింది. ఆ తర్వాత పథకం గురించి పట్టించుకున్నాథుడే లేరు. ఐసీడీఎస్ అధికారులకు పథకంపై పూర్తి అవగాహన లేకపోవడం దరఖాస్తు చేసే విధానం కూడా తెలియక పోవడంతో ఆడపిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బాలికల బంగారు భవిష్యత్ కోసం ప్రవేశపెట్టిన 'మాఇంటి మహాలక్ష్మి' పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని కోరుతున్నారు.

900 మంది నమోదు

బంగారుతల్లి పథకం ప్రవేశ పెట్టిన నాటి నుంచి 2015 జూన్‌వరకు మండలంలో 900మంది బాలికలు నమోదయ్యారు. 'మా ఇంటి మహాలక్ష్మి'గా మార్చిన తరువాత బాధ్యతలను ఐసీడీఎస్‌కు అప్పగించడంతో పథకం క్రమేణా మందగించింది.



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ కోటేశ్వరరావు

సమస్యల పరిష్కారానికే మీ ఇంటికి మీ భూమి

సూరంపల్లి(గన్నవరం) : రైతుల భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం 'మీ ఇంటికి మీభూమి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని సర్పంచ్ దేవరపల్లి కోటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని సూరంపల్లి పంచాయతీ కార్యాలయంలో మీ ఇంటికి మీ భూమి సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రికార్డులు సక్రమంగా ఉంటే 15 నిమిషాల్లో మీ సేవా కేంద్రం ద్వారా పాస్‌బుక్, టైటిల్ డీడ్ పొందవచ్చని చెప్పారు. అనంతరం రైతులు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. డిప్యూటీ తహసీల్దారు శ్రీలత , ఆర్‌ఐ సునీల్‌కుమార్, మండల సర్వేయర్ విజయవర్మ, పంచాయితీ కార్యదర్శి నామేశ్వరరావు, విఆర్వోలు మురళీ, అట్లూరి సునీల్, సుబ్బారావు, నగీనా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గుండె రవి

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఉంగుటూరు : టీడీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని మండల పార్టీ అధ్యక్షుడు గుండె రవి కుమార్ అన్నారు. ఉంగుటూరులో ఎమ్మెల్యే వంశీ ఇంటిలో మండల టీడీపీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా గుండె రవి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధిపనులు సక్రమంగా జరగాలంటే 2019లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు. మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే అమరావతి రాజధాని పూర్తవుతుందన్నారు. ఎంపీపీ గుదె ఇందిర, మండల ఎంపిటీసీల సంఘం అధ్యక్షుడు పొట్లూరి గోపిచంద్, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు సుంకర రాజేంద్ర ప్రసాద్, ఆయా గ్రామపార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

చెన్నకేశవ స్వామికి విశేష పూజలు

పోరంకి (పెనమలూరు) : పోరంకిలోని శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో స్వామి వారికి బుధవారం విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం విస్వక్సేనపూజ పుణ్యాహవాచనం, ఉక్తహోమాలతో స్వామివారి దంపతులకు 108 కలశాలతో పంచామృత అభిషేకం నిర్వహించారు. పుణ్య దంపతులకు విశేష అలంకారం, పూర్ణాహుతి నీరాజన, మంత్రపుష్పం తీర్థప్రసాదాలు సమర్పించారు. మూడురోజులుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గ్రామ కులదైవంగా పూజించే చెన్నకేశవస్వామి వారికి ప్రతి ఏటా శ్రావణ మాసంలో మహోత్సవాలు నిర్వహిస్తుంటారు. ప్రధాన అర్చకులు స్వామివారికి కన్నుల పండుగగా పూజలు జరిపించారు. సాయంత్రం స్వామి వారికి గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

పెనమలూరులో విద్యుత్ కోత నేడు

పెనమలూరు : విద్యుత్ లైన్ల మరమ్మతులకుగాను నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఏఈ దేవినేని దుర్గాప్రసాద్ తెలిపారు. గురువారం ఉదయం తొమ్మిది గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ నిలుపుదల చేస్తున్నమన్నారు. పెనమలూరు ప్రధాన రహదారి, పల్లిపేట, మహిళా మండలి కట్ట, హైస్కూల్ రోడ్డు, మండల కార్యాలయం రోడ్డు, పశువుల హాస్పటల్ ఏరియా, పెద్దగుడి, చిన్నగుడి సెంటర్, దళితవాడలు, చెరుకవీధి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు.

గోతులకు మరమ్మతులు

కానూరు (పెనమలూరు రూరల్): అశోక్‌నగర్ ప్రాంతంలో బందరు రోడ్డు నుంచి మన కళ్యాణ మండపం, పంటకాల్వ రోడ్డులోకి వెళ్లే మార్గానికి అడ్డంగా గోతులు ఏర్పడి రహదారి ధ్వంసమైంది. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ప్రమాదాలకు గురవుతుండటంతో ఈ నెల 14న ఈ గొయ్యి

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

పూడ్చరూ... శీర్షికన ప్రచురితమైన కథనానికి కానూరు పంచాయతీ అధికారులు స్పందించారు. గోతులు పడ్డ రహదారిని పూడ్చి మరమ్మతు పనులు చేపట్టారు.



కథనం ప్రచురించక ముందు



ప్రచురించిన తరువాత

సాంస్కృతిక పోటీలు రేపు

ఉయ్యూరు: యువజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువజనోత్సవాల్లో భాగంగా రెవెన్యూ డివిజన్ స్థాయి సాంస్కృతిక పోటీలు ఈనెల 18న నూజివీడు ఐఐఐటీ కళాశాల ఎన్‌ఏసీ భవన్‌లో నిర్వహిస్తున్నట్టు ఉయ్యూరు ఎంపీడీవో కె.ఝాన్సీరాణి తెలిపారు. 15నుంచి 29 సంవత్సరాల లోపు వయసు కలిగి వివిధ కళారంగాల్లో ప్రావీణ్యం ఉన్నవారు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. జాతీయ స్థాయి వ్యక్తిగత అంశాలతో హిందూస్థాని, సితార, వీణ, తబల, ఫ్లూట్, మృదంగం, హార్మోనియం,గిటార్, కూచిపూడి, భరతనాట్యం, కథక్, ఒడిస్సీ వ్యకృత్వ పోటీలు. గ్రూపు అంశాల్లో జానపద నృత్యం, జానపద గీతాలు, పోటీలు ఉంటాయన్నారు.

నష్టపరిహారం అందించరూ..

- రెండవ నోటిఫికేషన్ అవార్డు పాస్ చేయాలంటున్న బాధితులు
- తహసీల్దార్ కార్యాలయంలో అందజేస్తున్న స్థల వివరాల డాక్యుమెంట్లు, బ్యాంక్ అకౌంట్లు
- తాడిగడప కాల్వ కట్ట వాసులకు త్వరలో అందనున్న నష్టపరిహారం

పెనమలూరు : బందరు రోడ్డు విస్తరణలో భాగంగా పోరంకి పరిధిలో రెండవ నోటిఫికేషన్ అవార్డుపాస్ కోసం బాధితులు ఎదురుచూస్తున్నారు. అవార్డుపాస్ అయ్యి అధికారులు నిర్ణయించిన ధర ప్రకారం నష్టపరిహారం అందిస్తే తామే స్వచ్ఛందం గా తొలగిపోతామంటూ తహసీల్దార్ కార్యాలయం లో వారి స్థలం డాక్యుమెంట్లు బ్యాంక్ అకౌంట్లు అందజేస్తున్నారు. మొదటి విడతగా ఒకటవ నోటిఫికేషన్ కింద మొత్తం 283 మంది మూడు నెలల క్రితమే నష్టపరిహారం చెక్కులు పొందారు. నిరాకరించిన కొందరి నిర్మాణాలను విధించిన గడువు వరకు అధికారులు వేచిచూసి బలవంతంగా తొలగింపు చర్యలు చేపట్టారు. దీంతో మెట్టు దిగొచ్చిన బాధితులు ఇప్పుడు నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేయాలం టూ రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. బాధితుల పేరిట నష్టపరిహారం కోర్టులో జమ చేశామని కోర్టు ద్వారా తీసుకోవాలని అధికారులు చెబుతున్నారు. రెండవ నోటిఫికేషన్‌లో 39 మంది బాధితులున్నారు. వీరికి అవార్డుపాస్ అవ్వగానే వారికి నష్టపరిహారం చెక్కులు పంపిణీ చెస్తామని అధికారులు అంటున్నారు. వివాదాస్పదంగా మారిన పోరంకి బందరురోడ్డు విస్తరణ బాధితులకు త్వరలోనే న్యాయం జరగనుంది.

తాడిగడప కట్ట వాసులకు త్వరలోనే పరిహారం

బందరురోడ్డు వెంట కాల్వ కట్టపై తాడిగడప వసంత నగర్ వాసులు భూమిని ఆక్రమించుకొని నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. వారికి



స్వచ్ఛర్ (నిర్మాణం) విలువతో కూడిన నష్టపరిహారం రూ. 30 వేలు నుంచి లక్ష వరకు మొత్తం 130 నివాసాలకు రూ. 91 లక్షలు నేషనల్ హైవే అధికారులు నిధులు మంజూరు చేస్తారని వాటిని లబ్ధిదారులకు అందజేసి నివాసాలు తొలగించనున్నట్లు తహసీల్దార్ వి.మురళీకృష్ణ తెలిపారు.





బాపులపాడులో వెంచర్ వేసిన ప్లాట్లు; అంపాపురంలో అమ్మకానికి సిద్ధంగా ప్లాట్లు

భవనాలకే డిమాండ్!

● బాపులపాడులో తగ్గిన రియల్ వ్యాపారం
● కట్టిన ఇళ్లనే కొనుగోలు చేసేందుకు మక్కువ

హనుమాన్‌జంక్షన్ రూరల్ : బాపులపాడు మండలంలో భవన నిర్మాణాలకు డిమాండ్ పెరిగింది. దీంతో ఇక్కడ రియల్ వ్యాపారం తిరిగి పుంజుకుంటుందని ఆశగా ఎదురుచూసిన వారికి చుక్కెదురైంది. దినదినాభివృద్ధి చెందుతోన్న హనుమాన్‌జంక్షన్, బాపులపాడు మండలపరిధిలోని మల్లవల్లిలో ఫుడ్‌పార్క్ ఏర్పాటులో భాగంగా అక్కడి భూములను ప్రభుత్వం ముస్తాబుచేస్తోంది. దీంతో రాబోయేరోజుల్లో ఈ ప్రాంతంలో ప్లాట్లకు, నివేశనాస్థలాలకు డిమాండ్ ఏర్పడుతుందని రియల్టర్లు ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే మండలంలో ఇటీవల భవనాలకు డిమాండ్ పెరుగుతోంది. సీఆర్‌డీఏ పరిధిలోకి బాపులపాడు మండలాన్ని చేర్చడంతో భవననిర్మాణ అనుమతులు పొందాలంటే నిబంధనలు కఠినతరంగా మారాయి. దీంతో మధ్యతరగతి వర్గాలు కట్టిన భవనాలను కొనుగోలు చేసేందుకే మక్కువ చూపుతున్నారు.

● ల్యాండ్ కన్వర్షన్ చేస్తున్నాం : తహసీల్దార్

బాపులపాడు మండలంలో వ్యవసాయభూమిని వాణిజ్యభూమిగా మార్పు చేస్తున్నట్టు తహసీల్దార్ కె.గోపాలకృష్ణ తెలిపారు. అనుమతుల కోసం దరఖాస్తు చేసుకుంటే ఆర్డీవో అప్రూవల్‌తో వాణిజ్యభూమిగా మార్పిడి చేస్తామన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వేలేరు విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు వేలేరు విద్యార్థులు

హనుమాన్‌జంక్షన్ రూరల్: రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు బాపులపాడు మండలం వేలేరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్టు బుధవారం పీఈటీ వెంకటేశ్వరరావు తెలిపారు. 11వ తేదీన నిడమానూరు జిల్లాపరిషత్ పాఠశాలలో 15 సంవత్సరాల్లోపు బాలబాలికల ఎంపిక నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 18 నుంచి 20 వరకు కడపజిల్లా జమ్మలమడుగులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. నక్కా శ్రీనివాసరావు, కృష్ణవరపు వెంకటేశ్వరమ్మ, వీరవల్లి శివపార్వతి, జరపాల శ్రీదేవిలను హెచ్‌ఎమ్ వి.వరప్రసాద్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేముపల్లి శ్రీనివాసరావు, గ్రామసర్పంచ్ బి.కుమారి, ఉపసర్పంచ్ అవిర్నేని భవానీశంకర్, విద్యాకమిటీ చైర్మన్ పోలగాని నాగరాజు, పాతూరి కొండలరావు, సురేష్, లోకేశ్వరరావు, నాగరాజు తదితరులు విద్యార్థులను అభినందించారు.

ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించండి

-ఏఐఎస్‌ఎఫ్ డిమాండ్



గన్నవరం : విద్యార్థులకు ప్రయివేటు రంగంలోనూ రిజర్వేషన్‌లు కల్పించాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి రాజేంద్రబాబు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక వెంకటేశ్వర కళాశాలలో సంఘం ఆధ్వర్యంలో 'ప్రయివేటు రంగంలో రిజర్వేషన్‌లు-విద్యార్థుల పాత్ర' అంశంపై సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేటు రంగంలో రిజర్వేషన్‌లు లేకపోవటం వలన లక్షలాది మంది యువత నిరుద్యోగులుగా మారుతున్నా పాలకులు పట్టించుకోవటం లేదన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఉన్నం అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా వితరణ

కేసరపల్లి(గన్నవరం) : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అవసరమని జడ్పీటీసీ సభ్యురాలు మరీదు లక్ష్మీదుర్గ అన్నారు. మండల పరిధిలోని కేసరపల్లి హైస్కూల్‌కు రూ.7వేల విలువైన బీరువాను మాజీ ఎమ్మెల్యే మూల్పూరి బాలకృష్ణారావు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీదుర్గ మాట్లాడుతూ దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. హెచ్‌ఎం ఏవిజె ప్రసునాంబ, ఎంపిటీసీ సభ్యురాలు నీలం స్వరూపరాణి, మాజీఎంపిటీసీ మరీదు రాంబాబు పాల్గొన్నారు.



బీరువా అందజేస్తున్న బాలకృష్ణారావు

తెంపల్లిలో కృష్ణాష్టమి వేడుకలు



తెంపల్లి(గన్నవరం) : మండల పరిధిలోని తెంపల్లి గ్రామంలో కృష్ణాష్టమి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. కృష్ణుడి విగ్రహాన్ని ప్రత్యేకంగా తయారు చేయించి పూజలతోపాటు సాయంత్రం అంగరంగ వైభవంగా గ్రామోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు నెరుసు సతీష్, నాగనబోయిన గిరీష్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



దళిత సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో చేస్తున్న బాధితుడు

న్యాయం చేయరూ..!

● దళిత సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో

గన్నవరం : అనుమతులు లేవనే నెపంతో తన ఇంటిని కూల్చేందుకు పంచాయతీ కార్యదర్శి, అధికార పార్టీకి చెందిన కొందరు తెగబడ్డారని బాధితుడు గోగులమూడి వెంకటరత్నం ఆరోపించారు. దీనికి నిరసనగా బుధవారం ఆగిరిపల్లి రోడ్డులో దళిత సంఘాలతో కలసి రాస్తారోకో చేశారు. పంచాయతీ కార్యదర్శి రూ.1.50లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారని, ఇవ్వకపోవటంతో మంగళవారం అర్ధరాత్రి ఉపసర్పంచ్ జాస్తి శ్రీధర్, స్థానిక టీడీపీ నేతలతో వచ్చి ఎక్స్‌కవేటర్‌తో ఇంటి నిర్మాణాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. నిర్మాణానికి సంబంధించిన పత్రాలను ఈవోకు అందజేయడంతో పాటు అనుమతులకు దరఖాస్తు చేసినట్టు చెప్పారు. వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ధర్నాలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచేటి మురళీ, మాల మహానాడు నేతలు రవికుమార్, విజయకుమార్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



రైతు బజార్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఏఎంసీ చైర్మన్ పొట్లూరి బసవరావు

నిర్మాణాలు వేగవంతం చేయాలి

గన్నవరం : రైతుబజార్ షాపుల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేయాలని ఏఎంసీ చైర్మన్ పొట్లూరి బసవరావు అధికారులను ఆదేశించారు. స్థానిక ఏపీ సీడ్స్ ఆవరణలో రూ. 80లక్షలు మార్కెటింగ్ నిధులతో నిర్మిస్తున్న రైతు బజార్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బసవరావు మాట్లాడుతూ 64షాపులతో రైతుబజార్ నిర్మాణ పనులు వచ్చే నెలాఖరుకు పూర్తవుతాయన్నారు. ఎమ్మెల్యే వంశీ సహకారంతో రైతు బజార్ ఏర్పాటు అభినందనీయమన్నారు. కూరగాయలతో పాటు చేపలు, మాంసం మార్కెట్ ఏర్పాటుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్‌లు అంకాలు, వడ్లమూడి సుబ్బారావు, సర్పంచ్ నీలం ప్రవీణ్‌కుమార్ , టీడీపీ జిల్లా కార్యదర్శి దొంతు చిన్న, తదితరులు పాల్గొన్నారు.



రైతు సాధికార సంస్థ ఓఎస్‌డీకి వినతిపత్రం అందజేస్తున్న లక్ష్మణ స్వామి

రుణమాఫీ చేయండి

● కౌలురైతుల డిమాండ్

గన్నవరం : జెఎల్‌జి గ్రూపుల్లోని కౌలు రైతులకు వెంటనే రుణమాఫీ వర్తింపజేయాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టీవీ లక్ష్మణస్వామి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక రైతు సాధికారసంస్థ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతరుణాలతో సంబంధం లేకుండా కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ సాగులో 75శాతం భూమి కౌలుదారుల చేతుల్లో ఉందని వారికి బ్యాంకులు రుణాలివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. తీసుకున్న అప్పు తీరక, కొత్త అప్పు పుట్టక రైతులు అయోమయంలో ఉన్నారన్నారు. ముదినేపల్లి మండలం మోటూరులో 65 జెఎల్‌జి గ్రూపులకు రుణాలు ఇవ్వకుండా అగచాట్లకు గురిచేయటం దారుణమన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి ప త్రాన్ని రైతుసాధికార సంస్థ ఓఎస్‌డీ జి.సురేంద్రబాబుకు అందజేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధ కళాకారుడు మృతి



సుబ్బారావు (ఫైల్)

బల్లిపర్రు(గన్నవరం) : మండల పరిధిలోని బల్లిపర్రు గ్రామానికి చెందిన చెక్కభజన గురువు చిట్టూరు సుబ్బారావు(92) బుధవారం ఉదయం మృతి చెందారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో 30వేల మందికి పైగా ఆయన శిష్యులు వున్నారు. కోలాటం, చెక్కభజన కళాకారుడిగా గుర్తింపు పొందాడు. మృతదేహాన్ని సర్పంచ్ నిమ్మకూరి విజయ్‌కుమార్, పలువురు సందర్శించి నివాళులర్పించారు.

చిక్కవరంలో విగ్రహ పునఃప్రతిష్ఠ రేపు

చిక్కవరం(గన్నవరం) : మండల పరిధిలోని చిక్కవరం గ్రామంలో ఈనెల 17వ తేదీన ఉదయం 8.56 నిమిషాలకు గంగానమ్మ, పోతురాజు, నాగదేవతల నూతన విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 20వ తేదీ రాత్రి అన్నసమారాధన ఉంటుందని భక్తులు పాల్గొనాలని కోరారు.

సాంస్కృతిక పోటీలు రేపు

ఉయ్యూరు: యువజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువజనోత్సవాల్లో భాగంగా రెవెన్యూ డివిజన్ స్థాయి సాంస్కృతిక పోటీలు ఈనెల 18న నూజివీడు ఐఐటీ కళాశాల ఎన్ఏసీ భవన్‌లో నిర్వహిస్తున్నట్టు ఉయ్యూరు ఎంపీడీవో కె.ఝాన్సీరాణి తెలిపారు. 15నుంచి 29 సంవత్సరాల లోపు వయసు కలిగి వివిధ కళారంగాల్లో ప్రావీణ్యం ఉన్న వారు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. జాతీయ స్థాయి వ్యక్తిగత అంశాలతో హిందూస్థాని, సితార, వీణ, తబల, ఫ్లూట్, మృదంగం, హార్మోనియం,గిటార్, కూచిపూడి, భరతనాట్యం, కథక్, ఒడిస్సీ వ్యక్తృత్వ పోటీలు. గ్రూపు అంశాల్లో జానపద నృత్యం, జానపద గీతాలు, పోటీలు ఉంటాయన్నారు.

చెన్నకేశవ స్వామికి విశేష పూజలు

పోరంకి (పెనమలూరు) : పోరంకిలోని శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో స్వామి వారికి బుధవారం విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం విస్వక్సేనపూజ పుణ్యాహవాచనం, ఉక్తహోమాలతో స్వామివారి దంపతులకు 108 కలశాలతో పంచామృత అభిషేకం నిర్వహించారు. పుణ్య దంపతులకు విశేష అలంకారం, పూర్ణాహుతి నీరాజన, మంత్రపుష్పం తీర్థప్రసాదాలు సమర్పించారు. మూడురోజులుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గ్రామ కులదైవంగా పూజించే చెన్నకేశవస్వామి వారికి ప్రతి ఏటా శ్రావణ మాసంలో మహోత్సవాలు నిర్వహిస్తుంటారు. ప్రధాన అర్చకులు స్వామివారికి కన్నుల పండుగగా పూజలు జరిపించారు. సాయంత్రం స్వామి వారికి గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



కుర్చీలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ దేవినేని రాజా

వృద్ధులను గౌరవించటం మన బాధ్యత

కంకిపాడు : వృద్ధులను గౌరవించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని కంకిపాడు ఎంపీపీ దేవినేని రాజా అన్నారు. వీరమాచినేని సుధాకర్ (శివ) మొదటి వర్ధంతి సందర్భంగా పెనమలూరు మండలం గోసాలలోని వృద్ధాశ్రమంలో బుధవారం కుర్చీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజా మాట్లాడుతూ పెద్దలను భారంగా కాకుండా బాధ్యతగా ప్రేమతో చూసుకోవాలని సూచించారు.

ప్రభుత్వాలు, న్యాయస్థానాలు వృద్ధుల సంరక్షణకు అనేక చట్టాలను రూపొందిస్తున్నాయని వాటిని సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొబ్బా హరిశ్చంద్రప్రసాద్ (పండు) తదితరులు పాల్గొన్నారు.

పెనమలూరులో విద్యుత్ కోత నేడు

పెనమలూరు : విద్యుత్ లైన్ల మరమ్మతులకుగాను నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఏఈ దేవినేని దుర్గాప్రసాద్ తెలిపారు. గురువారం ఉదయం తొమ్మిది గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ నిలుపుదల చేస్తున్నమన్నారు. పెనమలూరు ప్రధాన రహదారి, పల్లిపేట, మహిళా మండలి కట్ట, హైస్కూల్ రోడ్డు, మండల కార్యాలయం రోడ్డు, పశువుల హాస్పటల్ ఏరియా, పెద్దగుడి, చిన్నగుడి సెంటర్, దళితవాడలు, చెరుకవీధి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు.

టీడీపీ కార్యకర్త మృతికి సంతాపం

కానూరు (పెనమలూరు రూరల్): కానూరు సనత్ నగర్‌కు చెందిన టీడీపీ కార్యకర్త షేక్ షుకుర్ (46) బుధవారం గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందడం పట్ల కానూరు టీడీపీ అధ్యక్షుడు దోనేపూడి రవికిరణ్ సంతాపాన్ని తెలిపారు. పార్టీ కార్యక్రమాలల్లో చురుగ్గా పాల్గొనేవాడని ఆయన మృతి పార్టీకి లోటన్నారు.

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు వేలేరు విద్యార్థులు

హనుమాన్‌జంక్షన్ రూరల్: రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు బాపులపాడు మండలం వేలేరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్టు బుధవారం పీఈటీ వెంకటేశ్వరరావు తెలిపారు. 11వ తేదీన నిడమానూరు జిల్లాపరిషత్ పాఠశాలలో 15 సంవత్సరాల్లోపు బాలబాలికల ఎంపిక నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 18 నుంచి 20 వరకు కడపజిల్లా జమ్మలమడుగులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. నక్కా శ్రీనివాసరావు, కృష్ణవరపు వెంకటేశ్వరమ్మ, వీరవల్లి శివపార్వతి, జరపాల శ్రీదేవిలను హెచ్‌ఎమ్ వి.వరప్రసాద్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేముపల్లి శ్రీనివాసరావు, గ్రామసర్పంచ్ బి.కుమారి, ఉపసర్పంచ్ అవిర్నేని భవానీశంకర్, విద్యాకమిటీ చైర్మన్ పోలగాని నాగరాజు, పాతూరి కొండలరావు, సురేష్, లోకేశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం అందించరూ..

- **రెండవ నోటిఫికేషన్ అవార్డు పాస్ చేయాలంటున్న బాధితులు**
- **తహసీల్దార్ కార్యాలయంలో అందజేస్తున్న స్థల వివరాల డాక్యుమెంట్లు, బ్యాంక్ అకౌంట్లు**
- **తాడిగడప కాల్వ కట్ట వాసులకు త్వరలో అందనున్న నష్టపరిహారం**

పెనమలూరు : బందరు రోడ్డు విస్తరణలో భాగంగా పోరంకి పరిధిలో రెండవ నోటిఫికేషన్ అవార్డుపాస్ కోసం బాధితులు ఎదురుచూస్తున్నారు. అవార్డుపాస్ అయ్యి అధికారులు నిర్ణయించిన ధర ప్రకారం నష్టపరిహారం అందిస్తే తామే స్వచ్ఛందంగా తొలగిపోతామంటూ తహసీల్దార్ కార్యాలయంలో వారి స్థలం డాక్యుమెంట్లు బ్యాంక్ అకౌంట్లు అందజేస్తున్నారు. మొదటి విడతగా ఒకటవ నోటిఫికేషన్ కింద మొత్తం 283 మంది మూడు నెలల క్రితమే నష్టపరిహారం చెక్కులు పొందారు. నిరాకరించిన కొందరి నిర్మాణాలను విధించిన గడువు వరకు అధికారులు వేచిచూసి బలవంతంగా తొలగింపు చర్యలు చేపట్టారు. దీంతో మెట్టు దిగొచ్చిన బాధితులు ఇప్పుడు నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేయాలంటూ రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. బాధితుల పేరిట నష్టపరిహారం కోర్టులో జమ చేశామని కోర్టు ద్వారా తీసుకోవాలని అధికారులు చెబుతున్నారు. రెండవ నోటిఫికేషన్‌లో 39 మంది బాధితులున్నారు. వీరికి అవార్డుపాస్ అవ్వగానే వారికి నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేస్తామని అధికారులు అంటున్నారు. వివాదాస్పదంగా మారిన పోరంకి బందరురోడ్డు విస్తరణ బాధితులకు త్వరలోనే న్యాయం జరగనుంది.

తాడిగడప కట్ట వాసులకు త్వరలోనే నష్టపరిహారం

బందరురోడ్డు వెంట కాల్వ కట్టపై తాడిగడప వసంత నగర్ వాసులు భూమిని ఆక్రమించుకొని నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. వారికి స్వచ్ఛర్ (నిర్మాణం) విలువతో కూడిన నష్టపరిహారం రూ. 30 వేలు నుంచి లక్ష వరకు మొత్తం 130 నివాసాలకు రూ. 91 లక్షలు నేషనల్ హైవే అధికారులు నిధులు మంజూరు చేస్తారని వాటిని లబ్ధిదారులకు అందజేసి నివాసాలు తొలగించనున్నట్లు తహసీల్దార్ వి.మురళీకృష్ణ తెలిపారు.



లచ్చన్న స్ఫూర్తి నేటి తరానికి అవసరం

ఎమ్మెల్సీ వై.వీ.బీ. రాజేంద్రప్రసాద్

ఉయ్యూరు: స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న నేటి తరానికి స్ఫూర్తిదాయకుడని ఎమ్మెల్సీ వై.వీ.బీ.రాజేంద్రప్రసాద్ అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న సేవా సమితి అధ్యక్షుడు కాగిత కొండ ఆధ్వర్యంలో బుధవారం లచ్చన్న 108వ జయంతి నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ , మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు పాల్గొని లచ్చన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం, రాజకీయ విలువలు కలిగిన లచ్చన్నను నేటి రాజకీయ నాయకులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. లచ్చన్న ఆశయాల సాధనకు బీసీలు ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. లచ్చన్నతో తనకున్న పరిచయాన్ని వడ్డేశోభనాద్రీశ్వరరావు గుర్తు చేశారు. ఆయన రాజకీయ జీవితం, గురువుకు తన పదవిని త్యాగంచేసిన వైనాన్ని వివరించారు. లచ్చన్నను యువత ఆదర్శంగా తీసుకోవాలని



ఉయ్యూరు లచ్చన్న జయంతిలో నేతలు

ఎన్‌ఆర్‌ఈజీఎస్ డైరెక్టర్ వి.గురుమూర్తి అన్నారు. గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు పలగాని సుధాకర్, టీడీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న

పెనమలూరు : బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండి వారి అభ్యున్నతికి కృషి చేసిన గౌతు లచ్చన్నని ఎన్నటికి ప్రజలు మరవరని రాష్ట్ర కల్లుగీత సంఘం అధ్యక్షుడు తాతా జయప్రకాష్ అన్నారు. గౌతు లచ్చన్న 108వ జయంతి సందర్భంగా పోరంకిలో ఆయన ఫొటోకి పూల దండలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో పుట్టిన గౌతు లచ్చన్న కల్లు గీత కార్మికులు కోసం పోరాటాలు చేశారన్నారు. స్వాతంత్రోద్యమాలు చేపట్టి జైలు జీవితం గడిపారన్నారు. బడుగులకు ఆశాజ్యోతిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోయా ఆనందప్రసాద్, వెలగపూడి శంకరబాబు, మంచినేని పరమేష్, బొర్ర కృష్ణ పాల్గొన్నారు.



పోరంకిలో లచ్చన్న జయంతి

గోతులకు మరమ్మతులు

కానూరు (పెనమలూరు రూరల్): అశోక్‌నగర్ ప్రాంతంలో బందరు రోడ్డు నుంచి మన కళ్యాణ మండపం, పంటకాల్వ రోడ్డులోకి వెళ్లే మార్గానికి అడ్డంగా గోతులు ఏర్పడి రహదారి ధ్వంసమైంది. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ప్రమాదాలకు గురవుతుండటంతో ఈ నెల 14న ఈ గొయ్యి

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

పూడ్చరూ... శీర్షికన ప్రచురితమైన కథనానికి కానూరు పంచాయతీ అధికారులు స్పందించారు. గోతులు పడ్డ రహదారిని పూడ్చి మరమ్మతు పనులు చేపట్టారు.



కథనం ప్రచురించక ముందు



ప్రచురించిన తరువాత

పాఠశాలకు బీరువా వితరణ

కేసరపల్లి(గన్నవరం) : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అవసరమని జడ్పీటీసీ సభ్యురాలు మరీదు లక్ష్మీదుర్గ అన్నారు. మండల పరిధిలోని కేసరపల్లి హైస్కూల్‌కు రూ.7వేల విలువైన బీరువాను మాజీ ఎమ్మెల్యే మూల్పూరి బాలకృష్ణారావు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీదుర్గ మాట్లాడుతూ దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. హెచ్‌ఎం ఏవిజె ప్రసునాంబ, ఎంపిటీసీ సభ్యురాలు నీలం స్వరూపరాణి, మాజీఎంపిటీసీ మరీదు రాంబాబు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి

5

పెనమలూరు

విజయవాడ • గురువారం 17 ఆగస్టు 2017

• పెనమలూరు • కంకిపాడు • ఉయ్యూరు



ఉయ్యూరు రైతు బజార్ ధరలు

టమాటా 39, వంకాయలు 24/20, బెండకాయలు 16, మిర్చి 26, కాకరకాయలు 13, బీరకాయలు 12, క్యాబేజి 18, క్యారెట్ 51, దొండకాయలు 14, బంగాళదుంపలు 14, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుడు 18, దోసకాయలు 12, సొర కాయ 6/5, పొట్లకాయ 10/8, అరటికాయ 8/7, చామ దుంపలు 25, మునగకాయ ఒకటి 6/5, కంద 24, ఆకుకూ రలు కట్ట 2, బీట్‌రూట్ 23, కీరదోస 19, బీన్స్ 57, క్యాప్సి కమ్ 47, చిలగడ దుంప 25, కొత్తిమీర కట్ట 10/5, పుదీనా 3/7, ముల్లంగి 8, బజ్జీమిర్చి 20, నిమ్మకాయలు డజను 14/12, కోడిగుడ్డు ఒకటి 3-75 (నిన్నటివి)

కష్టపడేవారికే పదవులు

ఎమ్మెల్సీ వై.వీ.బీ.రాజేంద్రప్రసాద్

ఉయ్యూరు: టీడీపీలో కష్టపడి పనిచేసేవారికి తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్సీ వై.వీ.బీ.రాజేంద్రప్రసాద్ అన్నారు. విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వరస్వామి ఆలయ పాలక మండలి చైర్మన్ యలమంచిలి గౌరంగబాబు, డైరెక్టర్ వెలగపూడి శంకరబాబు బుధవారం ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్‌ను ఆయన నివాసంలో కలిశారు. ఈసందర్భంగా ఇరువురిని రాజేంద్రప్రసాద్ ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడిపనిచేసే నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందన్నారు.

నవ్యాంధ్ర కోసం అహర్నిశలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు అండగా ఉండి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. చంద్రబాబు మీమీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుని ఆలయ అభివృద్ధికి, భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ముందుండాలని ఆయన చైర్మన్ గౌరంగబాబుకు సూచించారు. సీఎం ఇచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకుంటామని గౌరంగబాబు, శంకరబాబు అన్నారు. తమకు పదవులిచ్చిన ముఖ్యమంత్రికి కృతజ్ఞత తెలిపారు. ఉయ్యూరు నగర పంచాయతీ కౌన్సిలర్ ఖుద్దూస్, పార్టీ నాయకులు బి.పిచ్చిరెడ్డి, కూనపరెడ్డి వాసు, కె.రామారావు, కె.అంజిబాబు, ప్రవీణ్, బాబి తదితరులు పాల్గొన్నారు.



ఉయ్యూరులో గౌరంగబాబు, శంకరబాబును సన్మానిస్తున్న ఎమ్మెల్సీ రాజేంద్ర ప్రసాద్



ఫోటోలు తీస్తున్న కానిస్టేబుల్

ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే ఇంటికే ఈ చలానా

కంకిపాడు : ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించే వారి ఫోటోలు తీసి నేరుగా ఇంటికే ఈ చలానా పంపించే విధంగా పోలీసులు చర్యలు చేపట్టారు. ప్రధానంగా కంకిపాడు మూడు సింహాల సెంటర్, బస్టాండ్ సెంటర్‌లో ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించే వాహనదారుల సంఖ్య అధికంగా ఉంది. దీంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. ఇకపై ఈ రెండు ప్రాంతాల్లో పహరా కాసే ట్రాఫిక్ సిబ్బందికి రెండు కెమెరాలును విజయవాడ నగర పోలీసు శాఖ అందచేసింది. ఈ కెమెరాల ద్వారా తీసిన ఫోటోలను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసి ఇకపై ఇంటికి ఈ చలానా పంపించటం జరుగుతుందన్నారు. ఒకటి రెండు సార్లు ఫైన్ కట్టని వారిని గుర్తించి వారి వాహనాలు సీజ్ చేయటం అనంతరం వారి లైసెన్స్ రద్దు చేయటం వంటి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్సై హనీష్ బాబు చెప్పారు.

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

కోలవెన్ను (కంకిపాడు) : కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని పెనమలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కంచర్ల వీరాంజనేయులు అన్నారు. గుండెపోటుతో మృతి చెందిన గ్రేసమ్మ కుటుంబ సభ్యులకు బుధవారం చంద్రన్న బీమా పథకం ద్వారా వచ్చిన రూ. ఐదువేలు ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబానికి కోలవెన్ను నీటి సంఘం అధ్యక్షుడు తుమ్మల జగదీష్‌తో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను కార్మికులకు చేరవ చేయాల్సిన అవసరముందన్నారు. కేవలం కోలవెన్నులోనే రెండు రోజుల్లో ముగ్గురు అనారోగ్యంతో మృతి చెందడం జరిగిందన్నారు. సహజ మరణం కావడంతో చంద్రన్న బీమా రూ. ఐదు వేలు అంద జేశామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లోకాస్, బీమా మిత్ర ఉమాదేవి, వీఏవోలు జి. రజని, ఎస్ రమాదేవి, నాయకులు పాల్గొన్నారు.



బీమా సొమ్ము అందజేస్తున్న కంచర్ల

ఎస్సీలంటే టీడీపీకి చిన్న చూపు

కంకిపాడు : ఎస్సీల పట్ల టీడీపీ నాయకులు చేస్తున్న విమర్శలు సిగ్గు చేటని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి బండి నాంచారయ్య అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి సైతం ఎస్సీలను కించ పరిచే విధంగా మాట్లాడారని, అదే విధంగా ప్రస్తుతం మంత్రి ఆదినారాయణరెడ్డి ఎస్సీల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయటం దురదృష్టకరమన్నారు. ఎన్నికల్లో ఎస్సీలు, ఎస్టీలు వైసీపీ వెంట ఉన్నారన్న అక్కసుతో అధికార పార్టీ నాయకులు ఇష్టానుసారం దూషిస్తున్నారని ఆరోపించారు. నంద్యాల ఎన్నికల్లో ఓటమి భయంతోనే అధికార పార్టీ నాయకులు అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. గెలుపు వైసీపీదేనని అన్నారు. ఈ సమావేశంలో మేడంద్రావు కుటుంబరావు, మాదు వసంతరావు, బాకి బాబు, కలపాల వజ్రాలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాంచారయ్య

గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

ఉయ్యూరు: గ్రామీణ తపాల ఉద్యోగులు బుధవారం నుంచి నిరవధిక సమ్మె చేపట్టినట్లు విజయవాడ పోస్టల్ డివిజన్ ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఉపాధ్యక్షుడు ఎన్.వి.ఎల్.నరసింహారావు తెలిపారు. డిమాండ్ల సాధన, సమస్యల పరిష్కారం కోరుతూ ఉయ్యూరు పోస్టాఫీసువద్ద బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలేష్‌చంద్ర కమిటీ సిఫార్సులు అమలు చేసి, గ్రామీణ డాక్ సడక్‌లకు ఎనిమిది గంటలు పనికల్పించి అందరిని రెగ్యులర్ చేయాలన్నారు. ఏడవ వేతన కమిటీని గ్రామీణ డాక్‌సడక్‌కు అమలు చేయాలన్నది ప్రధాన డిమాండ్లుగా పేర్కొన్నారు. ఉయ్యూరు సబ్‌డివిజన్ పరిధిలో అన్ని బ్రాంచి పోస్టాఫీసులు సమ్మెలో పాల్గొంటున్నాయని తెలిపారు. నాగేంద్రరావు, బ్రహ్మాచారి, ఆంజనేయులు, కె.వెంకటేశ్వరరావు, ప్రసాద్, పవన్‌కుమార్ తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

జూనియర్ అసిస్టెంట్ నాగేశ్వరికి అభినందన

కంకిపాడు : కంకిపాడు మండల పరిషత్ కార్యాలయంలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ జె. నాగేశ్వరిని ఎంపీపీ దేవినేని రాజా, డిప్యూటీ సీఈవో ఎం. కృష్ణ మోహన్ బుధవారం అభినందించారు. మంగళవారం విజయవాడలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో నాగేశ్వరి ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. దీంతో ఆమెను బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో వేమూరి వెంకట రామకృష్ణ, సిబ్బంది అభినందించారు.

నిర్మాణాలు వేగవంతం చేయాలి

గన్నవరం : రైతుబజార్ షాపుల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేయాలని ఏఎంసీ చైర్మన్ పొట్లూరి బసవరావు అధికారులను ఆదేశించారు. స్థానిక ఏపీ సీడ్స్ ఆవరణలో రూ. 80లక్షలు మార్కెటింగ్ నిధులతో నిర్మిస్తున్న రైతు బజార్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బసవరావు మాట్లాడుతూ 64షాపులతో రైతుబజార్ నిర్మాణ పనులు వచ్చే నెలాఖరుకు పూర్తవుతాయన్నారు. ఎమ్మెల్యే వంశీ సహకారంతో రైతు బజార్ ఏర్పాటు అభినందనీయమన్నారు. కూరగాయలతో పాటు చేపలు, మాంసం మార్కెట్ ఏర్పాటుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్లు అంకాలు, వడ్లమూడి సుబ్బారావు, సర్పంచ్ నీలం ప్రవీణ్‌కుమార్ , టీడీపీ జిల్లా కార్యదర్శి దొంతు చిన్న, తదితరులు పాల్గొన్నారు.



రైతు బజార్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఏఎంసీ చైర్మన్ పొట్లూరి బసవరావు



దళిత సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో చేస్తున్న బాధితుడు

న్యాయం చేయరూ..!

● దళిత సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో

గన్నవరం : అనుమతులు లేవనే నెపంతో తన ఇంటిని కూల్చేందుకు పంచాయతీ కార్యదర్శి, అధికార పార్టీకి చెందిన కొందరు తెగబడ్డారని బాధితుడు గోగులమూడి వెంకటరత్నం ఆరోపించారు. దీనికి నిరసనగా బుధవారం ఆగిరిపల్లి రోడ్డులో దళిత సంఘాలతో కలసి రాస్తారోకో చేశారు. పంచాయతీ కార్యదర్శి రూ.1.50లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారని, ఇవ్వకపోవటంతో మంగళవారం అర్ధరాత్రి ఉపసర్పంచ్ జాస్తి శ్రీధర్, స్థానిక టీడీపీ నేతలతో వచ్చి ఎక్స్‌వేటర్‌తో ఇంటి నిర్మాణాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. నిర్మాణానికి సంబంధించిన పత్రాలను ఈవోకు అందజేయడంతో పాటు అనుమతులకు దరఖాస్తు చేసినట్లు చెప్పారు. వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ధర్నాలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచేటి మురళీ, మాల మహానాడు నేతలు రవికుమార్, విజయకుమార్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బైక్ ఢీకొని మహిళకు గాయాలు

కానూరు (పెనమలూరు) : కామయ్యతోపు బందరురోడ్డుపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ గాయపడింది. పోలీసుల కథనం ప్రకారం చల్లపల్లికి చెందిన మద్దేటి ఈశ్వరమ్మ తన కూతురు కానూరులో ఉండగా వచ్చి నాలుగు రోజుల ఉండి తిరిగి వెళ్లేందుకు కామయ్యతోపు సెంటర్ బస్టాప్ వద్దకు నడుచుకొంటూ వస్తుండగా బైక్ ఢీకొంది. ఈ సంఘటనలో ఆమె గాయపడింది. స్థానిక ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

వృద్ధ కళాకారుడు మృతి

బల్లిపర్రు(గన్నవరం) : మండల పరిధిలోని బల్లిపర్రు గ్రామానికి చెందిన చెక్కభజన గురువు చిట్టూరు సుబ్బారావు(92) బుధవారం ఉదయం మృతి చెందారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లోఆయన శిష్యులు ఉన్నారు.



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ గురువారం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ వెంకన్న గురువారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్
Click.. Post

వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే

అజిత్‌సింగ్‌నగర్ : అజిత్‌సింగ్‌నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేయనుండటంతో గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ మురళీమోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాత రాజరాజేశ్వరిపేట, న్యూరాజరాజేశ్వరిపేట, అరుణోదయనగర్, సుబ్బరాజునగర్, ఇందిరానాయక్‌నగర్, కంసాలిపేట పరిసరాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

మళ్లీ లీకుల కథ



మంచినీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేసి మూడు రోజులు కాకుండానే మళ్లీ లీకవ్వడం మొదలైంది. ఊర్మిళానగర్ ఏకలవ్యనగర్ వద్ద ప్రధాన రోడ్డుపై మంచినీరు వృథాగా పోతోంది. ఈ ప్రాంతంలో కొద్ది రోజుల క్రితం మంచినీటి పైప్‌లైన్ లీకైంది. దీనికోసం నీటి సరఫరా విభాగ అధికారులు గోతులు తవ్వి మూడు రోజుల క్రితం మరమ్మతులు చేశారు. అంతా బాగానే ఉంది అనుకున్నంతలో మళ్లీ పైప్‌లైన్‌కు లీకేజీ ఏర్పడింది. తూతూమంత్రంగా మరమ్మతులు చేయకుండా పూర్తిస్థాయిలో బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు. - కబేళా

నోట్ పుస్తకాలు, పెన్నుల పంపిణీ



భారత మహిళా మండలి బేటీ బచావో.. బేటీ పఢావో కార్యక్రమంలో భాగంగా బుధవారం పొదర్తి సుందరమ్మ బాలికల హైస్కూల్లో బాలికలకు నోట్ పుస్తకాలు, జామెట్రీ బాక్స్, పెన్సిల్ బాక్స్, పెన్నులను పంపిణీ చేశారు. మహిళా మండలి నగర ప్రెసిడెంట్ అనురాధ, సభ్యులు ఉమాదేవి, సంజీవిని కుమారి పాల్గొన్నారు. -వన్‌టౌన్

ఓటమి భయంతో..

చిట్టినగర్ : టీడీపీ ప్రభుత్వం ఓటమి భయంతో నంద్యాలలో ముస్లింలను మోసగించే యత్నాలు చేస్తున్నారని వైసీపీ నగర మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ గౌస్‌మొహియుద్దీన్ విమర్శించారు. నైజాంగేట్ మైనార్టీ కార్యాలయంలో బుధవారం విలేఖర్ల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ బీజేపీతో పొత్తుపెట్టుకున్న టీడీపీ.. ముస్లింలను ఓటు బ్యాంక్‌గా వాడుకుంటోందన్నారు. టీడీపీకి ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో మైనార్టీ నేతలు ఎండీ బాషా, పఠాన్ సర్దార్‌ఖాన్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

చిట్టడవిలా ఖాళీస్థలాలు



ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డులో.. ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు



రైతుబజార్ రోడ్డులో..

విద్యాధరపురం : భవానీపురంలో పలుచోట్ల ఖాళీ స్థలాలు చిట్టడవిని తలపిస్తున్నాయి. 28వ డివిజన్ పరిధి భవానీపురంలో ఖాళీస్థలాలు ఎక్కువగా ఉన్నాయి. వీటి యజమానులు పట్టించుకోపోవడంతో పిచ్చిమొక్కలు బాగా పెరిగాయి. వానాకాలం కావడంతో ఇవి మురుగు, వర్షం నీటితో నిండుతున్నాయి. దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి. చీకటి పడితే దోమలు పీక్కుతింటున్నాయని వ్యాధుల ప్రబలుతాయేమోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

పలువురు స్థానికులు ఆ ఖాళీస్థలాల్లో చెత్త, వ్యర్థాలు పడేస్తుండటంతో దుర్వాసన వస్తోంది. కొంతమంది ఈ సమస్యను 28వ డివిజన్ కార్పొరేటర్

భవానీపురంలో దోమల బాధ

యేదుపాటి రామయ్య దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వీఎంసీ అధికారులకు సమస్యను వివరించారు. గతేడాది సంబంధిత అధికారులు ఖాళీ స్థలాల వివరాలు, వాటి యజమానుల పేర్లు తెలుసుకుని, వారందరికి నోటీసులు జారీ చేసి, పిచ్చిమొక్కలను తొలగించి మెరక వేయించాలని సూచించారు. కొందరి వివరాలు లభించక వదిలేశారు. వర్షకాలం ప్రారంభంకావడంతో పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగాయి. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ పెంపు హర్షణీయం

చిట్టినగర్ : రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్‌ను రూ. 7వేల నుంచి 15వేలకు పెంచడం హర్షణీయమని స్వాతంత్ర్య సమరయోధురాలు రాంపిళ్ల నరసాయమ్మ అన్నారు. పెన్షన్ పెంపుదలపై హర్షం వ్యక్తం చేస్తూ పలువురు స్వాతంత్ర్య సమరయోధులు బుధవారం పాలప్రాజెక్టు సమీపంలోని సయ్యద్ అప్పలస్వామి కళాశాలలో స్వాతంత్ర సమరయోధులు రాంపిళ్ల సూర్యనారాయణ, కార్మికవీర సయ్యద్ అప్పలస్వామి విగ్రహాలకు పూలమాలలు వేసి మిఠాయి పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన సమరయోధులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించడం అభినందనీయమన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రాంపిళ్ల జయప్రకాష్ మాట్లాడుతూ సమరయోధుల పెన్షన్ పెంచాలని కొన్ని రోజుల క్రితం సీఎం చంద్రబాబును, ప్రభుత్వ సలహాదారుడు ప్రభాకర్‌ను కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. దీనిపై స్పందించిన సీఎం పెన్షన్ పెంచుతూ ప్రకటన చేయడం సంతోషకరమన్నారు. గాంధేయవాది ఉప్పులూరి మల్లికార్జున శర్మ మాట్లాడుతూ సమరయోధుల త్యాగాలు ఎనలేనివన్నారు. కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధులు చెరుకూరి నరసింహారావు, ఎర్నేని నాగేశ్వరరావు, నంబూరి నరసింహారావు, భూక్యానాయక్, సుందరి, ఎస్ఏఎస్ కళాశాల పి.డి. పి.డేవిడ్ రాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య సమరయోధురాలు రాంపిళ్ల నరసాయమ్మకు మిఠాయి తినిపిస్తున్న సమరయోధుల వారసుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రాంపిళ్ల జయప్రకాష్, చిత్రంలో నాగేశ్వరరావు, నరసింహారావు తదితరులు

కేటీ రోడ్డులో అన్నదానం



కృష్ణాష్టమి వేడుకల ముగింపు పురస్కరించుకొని యశోదానందన సేవా సమితి ఆధ్వర్యాన బుధవారం చిట్టినగర్ వీరాంజనేయ మార్కెట్ ఎదుట కేటీరోడ్డులో అన్నదానం చేశారు. కార్యక్రమంలో సమితి ఆర్గనైజర్ నమ్మి భానుప్రకాష్, పట్నాల అప్పన్న, కిలాని కామేష్, అయితా కృష్ణకిషోర్ తదిరులు పాల్గొన్నారు. - చిట్టినగర్

ప్రమాదకరంగా ఫ్యూజ్‌బాక్స్



స్థానిక 33వ డివిజన్ పరిధిలోని రాజులబజారులో ఫ్యూజ్‌బాక్స్ మూత పూర్తిస్థాయిలో లేదు. రోడ్డు మార్జిన్‌లో ఉండటంతో ప్రమాదకరంగా కనిపిస్తోంది. చుట్టూ రక్షణ లేకపోవడం, ఎత్తు ఎక్కువగా లేక ఏమాత్రం వాహనచోదకులు, పాదచారులకు తగిలినా ప్రమాదం జరిగే అవకాశముంది. అధికారులు స్పందించి రక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంది. - కబేళా

ప్రతిఒక్కరిలో సేవాగుణం ఉండాలి

సత్యనారాయణపురం : ప్రతిఒక్కరిలో సేవా గుణం ఉండాలని 46వ డివిజన్ కార్పొరేటర్ పిన్నంరాజు త్రిమూర్తిరాజు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విజయ జూబ్లీ ముత్యాలంపాడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు పాఠశాలకు బుధవారం ఎనిమిది వేల రూపాయల ప్రింటర్‌ను బహుమతిగా ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో విద్యార్థులు ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విజయజూబ్లీ అధ్యక్షుడు కాశేశ్వరరావు, మిరియాల వెంకటేశ్వరరావు, పూర్ణ చంద్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గం అభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే జలీల్‌ఖాన్



పాతబస్తీలో ఎమ్మెల్యే జలీల్‌ఖాన్‌ను శాలువాతో సత్కరిస్తున్న కార్పొరేటర్లు

వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ అన్నారు. స్టాండింగ్ కమిటీకి పశ్చిమ నుంచి ఎన్నికైన కార్పొరేటర్లు కె.వెంకటేశ్వరరావు, యేదుపాటి రామయ్య, ఫ్లోర్‌లీడర్ గుండారపు హరిబాబు నాయకత్వంలో బుధవారం ఎమ్మెల్యే జలీల్‌ఖాన్‌ను పాతబస్తీలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. నగరాభివృద్ధికి కార్పొరేటర్లు సహకరించాలని కోరారు.

ఘనంగా గంగానమ్మ విగ్రహ ప్రతిష్ఠ



కబేళా : ప్రియదర్శిని కాలనీలో గంగానమ్మ ఆలయంలో వ్యవస్థాపకుడు వాండ్రాసి కనకరావు ఆధ్వర్యాన బుధవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం ఆరు గంటలకు వినాయకుడికి పూజ చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. విగ్రహ ప్రతిష్ఠ, మహదాశీర్వాదం, పూర్ణాహుతి చేశారు. మధ్యాహ్నం వెయ్యి మంది అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో సురేంద్ర శ్రీనివాస్, స్థానికులు పాల్గొన్నారు.

కొబ్బరికాయల హోల్‌సేల్ షాపు ప్రారంభం



దుకాణాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పితాని సత్యనారాయణ

చిట్టినగర్ సర్కిల్-1 కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసి అమరావతి కోకోనట్ హోల్‌సేల్ షాపును బుధవారం కార్మికశాఖ మంత్రి పితాని సత్యనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకుడు సత్యనారాయణ, కార్పొరేటర్లు గుర్రం కనకదుర్గ, నాగోతి నాగమణి, టీడీపీ నేతలు గుర్రం కొండా, నాగోతి రామారావు తదితరులు పాల్గొన్నారు. - చిట్టినగర్

సీటు బెల్ట్ పెట్టుకోండి

వన్‌ట్రాఫిక్ ఏసీపీ మురళీకృష్ణ

వన్‌టౌన్ : కారుల్లో ప్రయాణించే వారు తప్పకుండా సీటుబెల్ట్ పెట్టుకోవాలని వన్‌ట్రాఫిక్ ఏసీపీ మురళీకృష్ణ సూచించారు. సీపీ గౌతమ్ సవాంగ్ ఆదేశాల మేరకు బుధవారం పాతబస్తీలోని దర్గా సమీపంలో, సీతమ్మవారి పాదాల వద్ద కార్లలో ప్రయాణించే వారికి సీటుబెల్ట్‌పై అవగాహన కల్పించారు.

సీటుబెల్ట్ ధరించని వారికి పోలీసు అధికారులు గులాబీలు ఇచ్చి నిబంధనలు తెలియజేశారు. ఏసీపీ మాట్లాడుతూ సీటు బెల్ట్ ధరిస్తే ప్రమాదాలు జరిగినప్పుడు రక్షణగా ఉండి స్వల్ప ప్రమాదాలతో బయట పడవచ్చని తెలిపారు.



దర్గా సమీపంలో గులాబీలు ఇస్తున్న ఏసీపీ మురళీకృష్ణ

డ్రైవర్‌తోపాటు మిగిలినవారు సీటుబెల్ట్‌ను ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్



సీతమ్మవారి పాదాల వద్ద కారులో వున్న వారికి సూచనలు చేస్తున్న సీఐ రాజేంద్రప్రసాద్

సి.ఐ. రాజేంద్రప్రసాద్, ఎస్సైలు మురళీకృష్ణ, మోహనరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిద్ధమవుతున్న గణనాథులు

వినాయకచవితికి గణనాథుల విగ్రహాలు సిద్ధమవుతున్నాయి. గట్టువెనక సితార సెంటర్ సమీపంలో బైపాస్ రోడ్డు వెంట రాజస్థాన్‌కు చెందిన కొందరు మూడు నెలల నుంచి వినాయక విగ్రహాలను తయారుచేస్తున్నారు. మూడు అడుగుల విగ్రహం రూ.4 వేలు, ఏడడుగుల విగ్రహం రూ.10 వేలు ఉంటుందని, సుమారు 150 పైగా విగ్రహాలు తయారుచేశామని వారు తెలిపారు. - కబేళా



విద్యార్థులకు ఎంఆర్ టీకాలు



టీకాలు వేస్తున్న కార్పొరేటర్ ఆదిలక్ష్మి

చిట్టినగర్ : తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల మధ్య పిల్లలకు తప్పకుండా ఎంఆర్ టీకా వేయించాలని 37వ డివిజన్ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి అన్నారు. బుధవారం 37వ డివిజన్ మహంతీపురం టాలెంట్ స్కూల్, గొల్లపాలెంగట్టు సాయి అరుణ హైస్కూల్లో విద్యార్థులకు తట్టు-రుబెల్లా టీకాలు వేశారు. కార్యక్రమంలో హెల్త్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

దాతల సాయం వినియోగించుకోండి



ఫీజు ఇస్తున్న ఐ.వెంకటేశ్వరరావు

చిట్టినగర్ : విద్యార్థులు దాతల సాయాన్ని వినియోగించుకుని ఎదగాలని సయ్యద్ అప్పలస్వామి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాంపిళ్ల జయప్రకాష్ అన్నారు. పాలఫ్యాక్టరీ సమీపంలోని సయ్యద్ అప్పలస్వామి కళాశాలలో బుధవారం 50మంది పేద విద్యార్థుల ఫీజులను వ్యాపారవేత్త ఐ.వెంకటేశ్వరరావు లక్ష రూపాయలను చెల్లించారు. ఆయన మాట్లాడుతూ కళాశాల వ్యవస్థాపకుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులకు ఉత్తమ విద్యా బోధనను అందిస్తున్నామన్నారు. పేద విద్యార్థులు రూపాయి చెల్లించకుండా దాతల సాయంతో వారికి ఉచిత విద్యను అందిస్తున్నామన్నారు. వ్యాపార వేత్త ఐ.వెంకటేశ్వరరావు విద్యార్థులకు చేయూతన్వివడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో దాత వెంకటేశ్వరావు, వారి కుటుంబ సభ్యులు భాస్కర ప్రసాద్, శివకుమార్, నళిని, శ్రావ్యమహతి, రాయన వెంకట్రావ్, శ్యామల, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ త్యాగరాజు, కళాశాల పీడీ డేవిడ్‌రాజు పాల్గొన్నారు.

పేరుకుపోయిన చెత్త

చనమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ పక్కన రామరాజ్య నగర్ ప్రాంతంలో అవుట్‌ఫాల్ డ్రెయిన్‌లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయాయి. తరచూ పూడికలు తీయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.



- రామరాజ్యనగర్ (గొల్లపూడి)

ఆ వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం

● టీడీపీ అర్బన్ ఎస్సీ సెల్

విద్యాధరపురం : దళితుల గురించి రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని టీడీపీ అర్బన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జి.వి.నరసింహారావు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఆయన వ్యాఖ్యలను టీడీపీ సమర్థించదని తెలిపారు. దళితుల అభివృద్ధికి సీఎం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కోరారు. పేదల అభ్యున్నతే టీడీపీ లక్ష్యమని ఆయన తెలిపారు.



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు గురువారం నగరంలో ఉండరు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థికి ప్రచారం నిమిత్తం అక్కడ ఉన్నారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న గురువారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్ Click.. Post

సింగ్‌నగర్, పాయకాపురం, సత్యనారాయణపురం, గాంధీనగర్, మధురానగర్, గవర్నర్‌పేట, సూర్యారావుపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు.
మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 8885972333 -సత్యనారాయణపురం

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే

అజిత్‌సింగ్‌నగర్ : అజిత్‌సింగ్‌నగర్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేయనుండటంతో గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ డీఈ మురళీమోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాత రాజరాజేశ్వరిపేట, న్యూరాజరాజేశ్వరిపేట, అరుణోదయనగర్, సుబ్బరాజునగర్, ఇందిరానాయక్‌నగర్, కంసాలిపేట పరిసరాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఆరు లక్షలతో ఫెన్సింగ్



డాక్టర్స్ కాలనీలో ప్రభుత్వ ఖాళీ స్థలం చుట్టూ ఫెన్సింగ్

పాయకాపురం : ప్రభుత్వ ఖాళీ స్థలాలకు రక్షణ కల్పిస్తున్నారు. డాక్టర్స్‌కాలనీలోని ప్రభుత్వ ఖాళీ స్థలానికి నగరపాలక సంస్థ అధికారులు ఆరు లక్షల రూపాయలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు. ఇరవై రోజులుగా జరుగుతున్న పనులు మరో రెండు రోజుల్లో పూర్తికానున్నాయి. రాజీవ్‌నగర్ కరకట్టను ఆనుకుని డాక్టర్స్‌కాలనీలో సుమారు రెండెకరాల ప్రభుత్వ స్థలం ఉంది. ఇక్కడ కొంత భాగంలో రెండేళ్ల క్రితం యూజీడీ సంప్ నిర్మించారు. కొన్నిరోజుల తర్వాత ఓ వ్యక్తి దీనిలో పడి మృతిచెందాడు. అనంతరం సంప్ పరిసరాల్లో ప్రభుత్వ స్థలాలపై ఆక్రమణదారుల కన్నుపడింది. దీంతో ముందస్తు చర్యల్లో భాగంగా నగరపాలకసంస్థ అధికారులు ఖాళీస్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ద్వారాలు అమర్చే పనులు చేపట్టారు.

రూ.1.20కోట్లతో యూజీడీ పనులు



యూజీడీ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ తులసి

పాయకాపురం : పాయకాపురం 58వ డివిజన్‌లో రూ.1.20 కోట్లతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ (యూజీడీ) పనులు బుధవారం ఉడాకాలనీలో మొదలయ్యాయి. స్థానిక కార్పొరేటర్ పైడి తులసి పనులను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ డివిజన్‌లోని డాక్టర్స్‌కాలనీ, ఉడాకాలనీ, విశాలాంధ్ర కాలనీల్లో రూ.1.20కోట్లతో యూజీడీ పనులు చేపడుతున్నట్టు తెలిపారు. ఇప్పటికే డాక్టర్స్‌కాలనీ, విశాలాంధ్రకాలనీల్లో పనులు జరుగుతున్నాయని ఇప్పుడు ఉడాకాలనీలో ప్రారంభించినట్టు చెప్పారు. త్వరలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

పార్కింగ్ పరేషాన్

- 'సెంట్రల్'లో ఇష్టమొచ్చినట్లు వాహనాల పార్కింగ్
- సమస్య పరిష్కారంపై దృష్టి సారించని పాలకులు

విజయవాడ సెంట్రల్ : నియోజకవర్గంలో గవర్నర్‌పేట, సూర్యారావుపేట, గాంధీనగర్, సత్యనారాయణపురంలో రోడ్లు విశాలంగా లేకపోయినా కొందరు వాహనచోదకులు ఇష్టమొచ్చినట్లు రహదారులపై వాహనాలు నిలుపుతున్నారు. సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో పార్కింగ్ సమస్య అధికంగా ఉంది. పార్కింగ్ జోన్లు లేక అవస్థలు పడుతున్నారు. దుకాణాలు ఎదుట పార్కింగ్ వసతి లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చాలా షాపులకు సెల్లార్లు కనిపించవు. పార్కింగ్ సమస్య తీవ్రంగా ఉండటంతో గవర్నర్‌పేట, సూర్యారావుపేట, గాంధీనగర్, సత్యనారాయణ పురం లాంటి ప్రాంతాల్లో కార్లలో వెళ్లలేని పరిస్థితి నెలకొంది. షాపులు, హాస్పటళ్లు, సినిమా హాళ్లు, హోటల్స్ యాజమాన్యాలు పార్కింగ్



కోర్టుల సెంటర్‌లో డీజీపీ కార్యాలయం సమీపంలో..



రాజగోపాలాచారి వీధిలో నిలిపిన వాహనాలు

కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నట్లు కనిపించడం లేదు. షాపులు, ఆస్పత్రులు, హోటళ్ల బోర్డుల రోడ్లపైనే దర్శనమిస్తుంటాయి. మామూళ్లు దండుకుంటున్న కొందరు అధికారులు వీరిపై చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించవు.

వాహనాలమయం.. జంక్షన్లు

సెంట్రల్‌లో ప్రధానంగా గవర్నర్‌పేట, సూర్యారావుపేట, గాంధీనగర్ చౌరస్తాల్లో పార్కింగ్ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. ప్రధానంగా రాజగోపాలాచారి వీధి, గోపాలరెడ్డి రోడ్డు, ఎన్టీఆర్ కాంప్లెక్స్, నక్కలరోడ్డు, డోర్నకల్ రోడ్డు, పుష్పాహోటల్ సెంటర్, ఆస్పత్రుల జంక్షన్లు, సివిల్ కోర్టులు, తహసీల్దార్ కార్యాలయం జంక్షన్‌లో పార్కింగ్ సమస్య ఉంది. ఈ ప్రాంతాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు రోడ్లపైనే వాహనాలు నిలుపుచేసి ఉంటాయి. సాయంత్రం వేళల్లో పాదచారులు వెళ్లలేని పరిస్థితి. ఏ షాపునకు సెల్లార్లు ఉన్నట్టు కనిపించవు. కొన్ని కాంప్లెక్సుల్లో ఉన్నా వాహనాలు పెట్టుకునేలా ఉండదు. సెల్లార్లు షాపుల సామగ్రితో నిండిపోయి కనిపిస్తాయి.

దృష్టి సారించని అధికార యంత్రాంగం..

పార్కింగ్ సమస్య పరిష్కారంపై స్థానిక ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్, పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయిలో దృష్టి సారించడం లేదు. గుర్తుకు వచ్చినప్పుడు మాత్రమే చర్యలు తీసుకుంటున్నారు. నగరంలో ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేస్తామని ప్రకటనలు చేయడం మినహా ఆచరణలో కనిపించకపోవడం గమనార్హం. మహంతి చేపల మార్కెట్ తొలగించి వాహనాల పార్కింగ్ కోసం బహుళ అంతస్తుల భవనం నిర్మిస్తామని ప్రకటించినా అది చేతల్లో కానరావడం లేదు.

సత్వర పరిష్కారం అవసరం

కోట్లాది రూపాయలను నగరాభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని చాటుకునే అధికార పార్టీ నేతలు తీవ్రస్థాయిలో ఉన్న పార్కింగ్ సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టకపోవడం విమర్శలకు తావిచ్చినట్లు అవుతోంది. సత్వరమే ఈ సమస్యపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రత్యామ్నాయం చూపాలని పలువురు కోరుతున్నారు.



నవరంగ్ థియేటర్ రోడ్డుపై వాహనాల మరమ్మతులు

లెక్చరర్స్ కాలనీ పార్కుకు మరమ్మతులు చేయండి

- నగరపాలక సంస్థ కమిషనర్‌కు కార్పొరేటర్ లేఖ



పార్కును పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఆత్కూరి రవికుమార్, ఉద్యానవన సిబ్బంది

మధురానగర్ : స్థానిక లెక్చరర్స్ కాలనీలో ముత్తవరపు పార్కుకు మరమ్మతులు చేయాలని కార్పొరేటర్ ఆత్కూరి రవికుమార్ వీఎంసీ కమిషనర్ నివాస్‌కు లేఖ రాశారు. బుధవారం ఆయన పార్కును పరిశీలించారు. ప్రహరీ పడిపోవడం, లోపల మట్టి దిబ్బలు, ఆట పరికరాలు పాడవడం గుర్తించారు. కొందరు స్థానికులు పార్కు ప్రహరీ పడిపోవడంతో ఆకతాయిలు రాత్రి పూట లోపలకు చేరి నానా యాగీ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఉద్యానవన సిబ్బంది పనితీరును పరిశీలించడానికి అక్కడకు వచ్చిన సూపర్‌వైజర్‌కు పార్కును చూపించారు. అనంతరం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ డివిజన్‌లో ఏకైక పార్కు ఇదేనని దీన్ని కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయిస్తానని తెలిపారు.

పూడుకుపోయిన కాల్వలు



సింగ్‌నగర్‌లో వడ్డెరకాలనీ, వైఎస్సార్ కాలనీల్లో పలుచోట్ల సైడ్ కాల్వలు పూడుకుపోయాయి. డ్రెయిన్లలో మట్టి పేరుకుపోయి, పిచ్చిమొక్కలు అధికమవడంతో నీరు కదలడంలేదు. దీంతో దోమలు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. పారిశుధ్య సిబ్బంది పూడిక తీయడం లేదని, చాలాకాలంగా డ్రెయిన్ల నిర్వహణ ఇలాగే ఉందని చెబుతున్నారు. అధికారులు స్పందించి కాల్వల్లో సిల్ట్ తీయించి పునరుద్ధరించాలని పలువురు కోరుతున్నారు.
- పాయకాపురం

సీటు బెల్ట్ పెట్టుకోండి

సత్యనారాయణపురం : సీటు బెల్టు పెట్టుకుంటే ప్రమాదం జరిగినప్పుడు కాపాడుతుందని సీఐ సీహెచ్ మురళీకృష్ణ అన్నారు. సత్యనారాయణపురం బీఆర్టీఎస్‌రోడ్డులో సీతన్నపేట జంక్షన్ వద్ద బుధవారం సాయంత్రం కారులో సీట్ బెల్ట్ పెట్టుకోనివారికి గులాబీలు ఇచ్చి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా బె ల్టు పెట్టుకోవాలని సూచించారు. మొదటిసారిగా గులాబీలు ఇస్తున్నామని తర్వాత కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ డ్రైవ్‌లో ఎస్సై బోస్ సిబ్బంది పాల్గొన్నారు.



చేతి పంపులు మట్టిపాలు



న్యూఆర్ఆర్‌పేటలో పీఎస్ వద్ద చేతిపంపు

సింగ్‌నగర్ ప్రాంతంలో పలు చోట్ల చేతిపంపులు నిరుపయోగంగా కనిపిస్తున్నాయి. లక్షలాది రూపాయలతో ఏర్పాటు చేసిన అనేక చేతిపంపులు మట్టిలో కలిసిపోతున్నాయి. చిన్నపాటి మరమ్మతులు కూడా చేయించలేక నగరపాలకసంస్థ అధికారులు వాటిని మట్టిపాలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి వేసవిలో అనేకచోట్ల చేతిపంపులు ఏర్పాటు చేయడం ఆనకవాటిని గాలికి వదిలేయడం ఆనవాయితీగా మారిందని పలువురు విమర్శిస్తున్నారు. సింగ్‌నగర్ షాదీఖానా వద్ద, ఫ్లైఓవర్ దిగువన, న్యూ రాజరాజేశ్వరిపేట, కృష్ణాహోటల్ సెంటర్, లూనాసెంటర్ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా తలలు లేని చేతిపంపులు, నేలలో సగం పూడిపోయిన చేతిపంపులే దర్శనమిస్తున్నాయి. వేసవిలోనే కాకుండా మామూలు రోజుల్లోనూ మంచినీటి సరఫరా లేని సమయాల్లో ఈ చేతిపంపులు తమను ఆదుకునేవని, అలాంటి వాటి విషయంలో అధికారులు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని పలువురు విమర్శిస్తున్నారు. ప్రజా అవసరాల దృష్ట్యా అధికారులు చేతిపంపులను బాగు చేయించాలని కోరుతున్నారు. - పాయకాపురం



సింగ్‌నగర్ పాత ఆంధ్రాబ్యాంకు ప్రాంతంలో చేతిపంపు దుస్థితి



షాదీఖానా వద్ద..

బుడమేరును పూడ్చేస్తున్నారు...!



పాయకాపురం : న్యూ రాజరాజేశ్వరిపేట, సింగ్‌నగర్ ప్రాంతాల మధ్య బుడమేరు కుచించుకుపోతోంది. ఆక్రమణదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల పుణ్యమాఅని ఇప్పటికే సగమైపోయింది. ప్రస్తుతం స్థానికంగా నిర్మాణాలు చేపడుతున్న బిల్డర్లు బుడమేరు కాల్వలో భవనాలు పగలగొట్టగా వచ్చిన రాళ్ళను, మట్టిని ట్రాక్టర్‌లతో తెచ్చి పడేస్తున్నారు. భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో ఎగువ ప్రాంతాలనుంచి వచ్చే వరదనీరు బుడమేరు నుంచి దిగువకు వెళ్లిపోతుంది. స్థానికంగా కొందరు బుడమేరు కాల్వను పూడుస్తుండటంతో భవిష్యత్తులో వరదనీరు దిగువకు వెళ్లాలంటే ఇబ్బందే. సంబంధిత అధికారులు స్పందించి బుడమేరును రక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రతిఒక్కరిలో సేవాగుణం ఉండాలి

సత్యనారాయణపురం : ప్రతిఒక్కరిలో సేవా గుణం ఉండాలని 46వ డివిజన్ కార్పొరేటర్ పిన్నంరాజు త్రిమూర్తిరాజు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విజయ జూబ్లీ ముత్యాలంపాడు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు పాఠశాలకు బుధవారం ఎనిమిది వేల రూపాయల ప్రింటర్‌ను బహుమతిగా ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో విద్యార్థులు ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విజయజూబ్లీ అధ్యక్షుడు కాళేశ్వరరావు, మిరియాల వెంకటేశ్వరరావు, పూర్ణ చంద్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ పెంపు హర్షణీయం

చిట్టినగర్ :
రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్‌ను రూ. 7వేల నుంచి 15వేలకు పెంచడం హర్షణీయమని స్వాతంత్ర్య సమరయోధురాలు రాంపిళ్ల నరసాయమ్మ అన్నారు. పెన్షన్ పెంపుదలపై హర్షం వ్యక్తం చేస్తూ పలువురు స్వాతంత్ర్య సమరయోధులు బుధవారం పాలఫ్యాక్టరీ సమీపంలోని సయ్యద్ అప్పలస్వామి కళాశాలలో స్వాతంత్ర సమరయోధులు రాంపిళ్ల సూర్యనారాయణ, కార్మికవీర సయ్యద్ అప్పలస్వామి విగ్రహాలకు పూలమాలలు వేసి మిఠాయి పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన సమరయోధులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించడం అభినందనీయమన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రాంపిళ్ల జయప్రకాష్ మాట్లాడుతూ సమరయోధుల పెన్షన్ పెంచాలని కొన్ని రోజుల క్రితం సీఎం చంద్రబాబును, ప్రభుత్వ సలహాదారుడు ప్రభాకర్‌ను కలసి విజ్ఞప్తి చేశామన్నారు. దీనిపై స్పందించిన సీఎం పెన్షన్ పెంచుతూ ప్రకటన చేయడం సంతోషకరమన్నారు. గాంధేయవాది ఉప్పులూరి మల్లికార్జున శర్మ మాట్లాడుతూ సమరయోధుల త్యాగాలు ఎనలేనివన్నారు. కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధులు చెరుకూరి నరసంహారావు, ఎర్నేని నాగేశ్వరరావు, నంబూరి నరసింహారావు, భూక్యానాయక్, సుందరి, ఎస్ఏఎస్ కళాశాల పి.డి. పి.డేవిడ్ రాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర సమరయోధురాలు రాంపిళ్ల నరసాయమ్మకు మిఠాయి తినిపిస్తున్న సమరయోధుల వారసుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రాంపిళ్ల జయప్రకాష్, చిత్రంలో నాగేశ్వరరావు, నరసింహారావు

చురుగ్గా పైప్‌లైన్ల పనులు



తాడంకి వారి వీధిలో యూజీడీ పైప్‌లైన్ ఏర్పాటు

సత్యనారాయణపురం : ఎట్టకేలకు తాడంకి వారి వీధిలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సమస్యకు పరిష్కారం లభించింది. చిన్న వాన వచ్చినా కాల్వలో నీరు పొంగేది. ఈ సమస్యను పరిష్కరించడానికి తాడంకి వారి వీధిలోని యూజీడీ పైపులైన్‌ను వ్యాకరణం వారి వీధిలోని పైపునకు కలుపుతున్నారు. అక్కడ నుంచి జీఎస్‌రాజు రోడ్డులోని మెయిన్ లైన్‌లోకి నీరు వెళ్లడం వల్ల వర్షం వచ్చినప్పుడు సమస్య తలెత్తదని అధికారులు చెబుతున్నారు. వారం నుంచి పైపులైన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. మరో రెండురోజుల్లో పూర్తి అవుతాయి.

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు



చిట్టినగర్ : తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల మధ్య పిల్లలకు తప్పకుండా ఎంఆర్ టీకా వేయించాలని 37వ డివిజన్ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి అన్నారు. బుధవారం 37వ డివిజన్ మహంతీపురం టాలెంట్ స్కూల్, గొల్లపాలెంగట్టు సాయి అరుణ హైస్కూల్లో విద్యార్థులకు తట్టు-రుబెల్లా టీకాలు వేశారు.

దాతల సాయం వినియోగించుకోండి

చిట్టినగర్ : విద్యార్థులు దాతల సాయాన్ని వినియోగించుకుని ఎదగాలని సయ్యద్ అప్పలస్వామి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాంపిళ్ల జయప్రకాష్ అన్నారు. పాలఫ్యాక్టరీ సమీపంలోని సయ్యద్ అప్పలస్వామి కళాశాలలో బుధవారం 50మంది పేద విద్యార్థుల ఫీజులను వ్యాపారవేత్త ఐ.వెంకటేశ్వరరావు లక్ష రూపాయలను చెల్లించారు. ఆయన మాట్లాడుతూ కళాశాల వ్యవస్థాపకుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులకు ఉత్తమ విద్యా బోధనను అందిస్తున్నామన్నారు.

పేద విద్యార్థులు రూపాయి చెల్లించకుండా దాతల సాయంతో వారికి ఉచిత విద్యను అందిస్తున్నామన్నారు. వ్యాపార వేత్త ఐ.వెంకటేశ్వరరావు విద్యార్థులకు చేయూతన్విడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో దాత వెంకటేశ్వరావు, వారి కుటుంబ సభ్యులు భాస్కర ప్రసాద్, శివకుమార్, నళిని, శ్రావ్యమహతి, రాయన వెంకట్రావ్, శ్యామల, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ త్యాగరాజు, కళాశాల పీడీ డేవిడ్‌రాజు పాల్గొన్నారు.



ఫీజు ఇస్తున్న ఐ.వెంకటేశ్వరరావు

ఘనంగా గంగానమ్మ విగ్రహ ప్రతిష్ఠ

కబేళా : ప్రియదర్శిని కాలనీలో గంగానమ్మ ఆలయంలో వ్యవస్థాపకుడు వాండ్రాసి కనకరావు ఆధ్వర్యాన బుధవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం ఆరు గంటలకు వినాయకుడికి పూజ చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. విగ్రహ ప్రతిష్ఠ, మహదాశీర్వాదం, పూర్ణాహుతి చేశారు. మధ్యాహ్నం వెయ్యి మంది అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో సురేంద్ర శ్రీనివాస్, స్థానికులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే డైరీ

గద్దె రామ్మోహన్ గురువారం హైదరాబాద్‌లో ఉంటారు. కార్యాలయంలో అందుబాటులో ఉండరు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న గురువారం పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

ముమ్మరంగా పూడిక తొలగింపు

భారతీనగర్ : రమేష్ ఆస్పత్రి జంక్షన్‌నుంచి రామవరప్పాడు రింగ్‌వరకు డ్రెయినేజీపై కొందరు ఆక్రమంగా చప్టాలు వేయడం తో చిన్నపాటి వర్షానికే రోడ్లు జలమయమవుతున్నాయి. దీనిపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి భారతీనగర్ సర్వీస్ రోడ్డులో డ్రెయినేజీలపై చప్టాలు తొలగించి పూడిక తీస్తున్నారు. కాలినీ సమీపంలో డ్రెయినేజీలో విద్యుత్ స్తంభం అడ్డ రావడం తో పనులకు అంతరాయం ఏర్పడుతోంది. దీంతో ఆ ప్రాంతాన్ని వదిలి పక్కనుంచి పనులు చేయిస్తున్నామని, స్తంభం పక్కకు ఏర్పాటు చేస్తే పనులు త్వరగా జరిగే అవకాశం వుందని అధికారులు అంటున్నారు.



శ్రీనగర్‌కాలనీ సమీపంలో డ్రెయినేజీలో పూడిక తొలగింపు



భారతీనగర్‌లో డ్రెయినేజీలో అడ్డంగా వున్న విద్యుత్ స్తంభం

750 మంది బాలలకు రుబెల్లా టీకా

విజయవాడ, ఆంధ్రజ్యోతి : జిల్లాలో రుబెల్లా టీకా వేసే కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. అందులో భాగంగా బుధవారం లబ్బీపేటలోని సెయింట్ జాన్స్ స్కూల్‌లో 750 మంది బాలలకు ఈ టీకా వేశారు. పిల్లల తల్లిదండ్రులకు దీనిపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కార్పొరేటర్ చెన్నుపాటి గాంధి హాజరయ్యారు. డాక్టర్ శోభ ఆధ్వర్యంలో సిబ్బంది ఈ టీకాను బాలలకు వేసి, తగిన సూచనలు చేశారు.



విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్య అధికారులు

గౌతు లచ్చన్నకు ఘననివాళి

పటమట : స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయ వేత్తగా దేశానికి, ప్రజలకు సేవలందించిన గౌతు లచ్చన్న జయంతిని బుధవారం పటమటలో నిర్వహించారు. ఎన్ఎస్ఎం రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. టీడీపీ నేత వీరంకి నాగేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మాగాంధీతో కలసి ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్త్ర బహిష్కరణ ఉద్యమాల్లో ఆయన పాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేత వీరంకి గోపాలరావు, మాజీ కార్పొరేటర్ చిట్టిబొమ్మ కోటేశ్వరరావు, గౌడ సంఘం నేతలు జోగి నాగేశ్వరరావు, పోరంకి మునేశ్వరరావు, కొనకళ్ల రెడ్డమ్మ, కొండలరావు పాల్గొన్నారు.



వినాయక పూజలో పాల్గొన్న వైసీపీ నేత భవకుమార్

వినాయక పందిరి ఏర్పాటు

పటమట : వినాయక చవితి సందర్భంగా 12వ డివిజన్ దర్శిపేటలో బుధవారం చలువ పందిరి ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి వైసీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొప్పన భవకుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా వినాయక పూజలు నిర్వహించారు.

ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పండుగను జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో కల్లూరి కోటి, సుబ్బరాజు, తాడేపల్లి నవీన్, బద్దెపూడి రాము, బాజి, రంగలక్ష్మి, రజని, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

నష్టపరిహారం అందించరూ..

- రెండో నోటిఫికేషన్ అవార్డు పాస్ చేయాలంటున్న బాధితులు
- తహసీల్దార్ కార్యాలయంలో అందజేస్తున్న స్థల వివరాల డాక్యుమెంట్లు,బ్యాంక్ అకౌంట్లు
- తాడిగడప కాల్వ కట్ట వాసులకు త్వరలో అందనున్న నష్టపరిహారం

పెనమలూరు : బందరు రోడ్డు విస్తరణలో భాగంగా పోరంకి పరిధిలో రెండో నోటిఫికేషన్ అవార్డుపాస్ కోసం బాధితులు ఎదురుచూస్తున్నారు. అవార్డుపాస్ అయి అధికారులు నిర్ణయించిన ధర ప్రకారం నష్టపరిహారం అందిస్తే తామే స్వచ్ఛందంగా తొలగిపోతామంటూ తహసీల్దార్ కార్యాలయంలో వారి స్థలం డాక్యుమెంట్లు, బ్యాంక్ అకౌంట్లు అందజేస్తున్నారు. మొదటి విడతగా ఒకటో నోటిఫికేషన్ కింద మొత్తం 283 మంది మూడు నెలల క్రితమే నష్టపరిహారం చెక్కులు పొందారు. నిరాకరించిన కొందరి నిర్మాణాలకు విధించిన గడువు వరకు అధికారులు వేచిచూసి బలవంతంగా తొలగింపు చర్యలు చేపట్టారు. దీంతో మెట్టు దిగొచ్చిన బాధితులు ఇప్పుడు నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేయాలంటూ రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. బాధితుల పేరిట నష్టపరిహారం కోర్టులో జమ చేశామని కోర్టు ద్వారా తీసుకోవాలని అధికారులు చెబుతున్నారు. రెండో నోటిఫికేషన్‌లో 39 మంది బాధితులున్నారు. వారికి అవార్డుపాస్ కాగానే వారికి నష్టపరిహారం చెక్కులు పంపిణీ చెస్తామని అధికారులు పేర్కొన్నారు. వివాదాస్పదంగా మారిన పోరంకి బందరురోడ్డు విస్తరణ బాధితులకు త్వరలోనే న్యాయం జరగనుంది.

తాడిగడప కట్ట వాసులకు త్వరలోనే నష్టపరిహారం

బందరురోడ్డు వెంట కాల్వ కట్టపై తాడిగడప వసంతనగర్ వాసులు భూమి ఆక్రమించుకొని నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. వారికి స్ట్రక్చర్ (నిర్మాణం) విలువతో కూడిన నష్టపరిహారం రూ.30 వేలు నుంచి లక్ష వరకు మొత్తం 130 నివాసాలకు రూ.91 లక్షలు జాతీయ రహదారి అధికారులు నిధులు మంజూరు చేస్తారని వాటిని లబ్ధిదారులకు అందజేసి నివాసాలు తొలగించనున్నట్లు తహసీల్దార్ వి.మురళీకృష్ణ తెలిపారు.



భవనాలు తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్ (పాత చిత్రం)

గోతులకు మరమ్మతులు

కానూరు (పెనమలూరు రూరల్) : అశోక్‌నగర్ ప్రాంతంలో బందరు రోడ్డు నుంచి మన కల్యాణ మండపం, పంటకాల్వ రోడ్డులోకి వెళ్లే మార్గానికి అడ్డంగా గోతులు ఏర్పడి రహదారి ధ్వంసమైంది. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ప్రమాదా లకు గురవుతుండడంతో ఈనెల 14న 'ఈ గొయ్యి పూడ్చరూ...' శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి కానూరు పంచాయతీ అధికారులు స్పందించారు. గోతులు పడిన రహదారిని పూడ్చి మరమ్మతులు చేశారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



'ఆంధ్రజ్యోతి'లో కథనానికి ముందు, తరువాత ఇలా...

చెన్నకేశవ స్వామికి విశేష పూజలు

పోరంకి (పెనమలూరు) : పోరంకిలోని శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో స్వామి కి బుధవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, ఉక్తహోమా లతో స్వామి, అమ్మవారికి 108 కలశాలతో పంచామృత అభిషేకం నిర్వహించారు.

విశేష అలంకారం, పూర్ణాహుతి నీరాజన, మంత్ర పుష్పం తీర్థప్రసాదాలు సమర్పించారు. మూడు రోజులుగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గ్రామ కులదైవంగా పూజించే చెన్నకేశవస్వామి వారికి ఏటా శ్రావణ మాసంలో మహోత్సవాలు నిర్వహిస్తుంటారు.

ప్రధాన అర్చకులు స్వామికి కన్నుల పండుగగా పూజలు జరిపించారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

ఆంధ్రజ్యోతి
5
విజయవాడ తూర్పు
గురువారం 17 ఆగస్టు 2017
మొగల్రాజపురం । ఆటోనగర్ । పటమట । కృష్ణలంక । లబ్బీపేట
। గుణదల । భారతీనగర్ ।బెంజ్‌సర్కిల్, మాచవరం

మహిళపై దాడి అమానుషం : ఐద్వా తూర్పు కార్యదర్శి లక్ష్మీ

పటమట : స్వాతంత్ర్యం వచ్చిన రోజునే మహిళపై దాడికి పాల్పడడం అమానుషమని అఖిల భారత ప్రజాతంత్ర (ఐద్వా) తూర్పు నగర కార్యదర్శి లక్ష్మీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సినిమాలో అవకాశం కల్పిస్తామంటు యువతిని డెరెక్టర్, హీరోలు మోసం చేసి కారులో అఘాయిత్యానికి పాల్పడడం దారుణమన్నారు. నిడమానురు వద్ద మంగళవారం రాత్రి జరిగిన కారు ప్రమాదంతో బయటపడిన ఈ ఘటనలో మహిళలలో అభద్రతా భావం పెరిగిందన్నారు. మహిళలు అర్ధరాత్రి బయటకు వచ్చి స్వేచ్ఛగా తిరగ గలిగినప్పుడే స్వాతంత్ర్యం వచ్చినట్లని మహాత్మాగాంధీ పేర్కొన్నారనీ, కానీ అందుకు విరుద్ధంగా నేటికీ మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. అధికారులు స్పందించి దాడులను నియంత్రించాలన్నారు. పరారీలో ఉన్న హీరోను అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సర్వీస్ రోడ్డులో బారికేడ్‌ల ఏర్పాటుతో నిలిచిపోనున్న రాకపోకలు

● అందోళనలో కాలనీల వాసులు

మొగల్రాజపురం : బెంజ్‌సర్కిల్ ఫ్లైవోవర్ పనులకు సంబంధించి నిర్మలాకాన్వెంట్ జంక్షన్ నుంచి రమేష్ ఆస్పత్రి వరకు స్టెల్లా కళాశాల వైపు ఉన్న సర్వీస్‌రోడ్డులో బారికేడ్‌ల ఏర్పాటుకు వేసిన మార్కింగ్ దాదాపు పది కాలనీవాసులకు ఆందోళన కలిగిస్తోంది. ఈ జంక్షన్ల మధ్య ఉన్న స్టెల్లా కళాశాల, ఎల్ఈపీఎల్ ఐనాక్స్, రెండు కల్యాణ మండపాలు, ద్విచక్ర వాహనాల షోరూంలతోపాటు ఆర్టీసీ, బ్యాంకు, ఏపీఐఐసీ కాలనీలు, 8, 9 డివిజన్‌ల్లోని పలు కాలనీవాసులకు ఈ రోడ్డు ఎంతో అవసరం. ప్రస్తుతం స్టెల్లా కళాశాల, ఎల్ఈపీఎల్ మధ్య జాతీయ రహదారిలో కలవడానికి ప్రత్యేక మార్గం ఉంది. దీంతో ఆ యా కాలనీవాసులకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగంగా ఉంది. ఫ్లైవోవర్ నిర్మాణంలో భాగంగా యంత్రసామాగ్రి ఏర్పాటు, తదితర పనుల నిమిత్తం ఈ రోడ్డును బారికేడ్‌లతో మూసేయడంతో కేవలం మూడు అడుగులు మాత్రమే మిగిలింది. కార్లు, ఇతర వాహనాలు వెళ్లేందుకు సమస్యగా మారనుంది. దీంతో సంబంధిత కాలనీ సంఘాల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ట్రాపిక్ పోలీసులు, కార్పొరేషన్‌తో మాట్లాడుతా
జాస్తి సాంబశివరావు, కార్పొరేటర్

సమస్య నా దృష్టికి వచ్చింది. దీనిపై ముందస్తుగా కాలనీ సంఘాల ప్రతినిధులకు పోలీసులు, కార్పొరేషన్ అధికారులు అవగాహన కల్పించాలి. బారికేడ్‌లు పెట్టే స్థలం సర్వీస్‌రోడ్డు వైపు కుదించేందుకు కుదురుతుందా లేదా అన్నది పరిశీలించాలి. ట్రాఫిక్ అధికారులను తీసుకొచ్చి పరిశీలన చేయిస్తా. ప్రత్యామ్నాయ మార్గాలకు చర్యలు తీసుకుంటా.



పటమట సాయిబాబా గుడి సర్వీస్‌రోడ్డులో ఫ్లైవోవర్ నిర్మాణ పనుల కోసం బారికేడ్‌లు పెట్టడానికి వేసిన మార్కింగ్ (పసుపుగీత), నీలిరంగు ఉన్నచోట లోపలకు వెళ్లే సర్వీస్‌రోడ్డు, వాహనాల రాకపోకలకు మిగిలిన స్థలం నలుపు గీత వరకు మాత్రమే

బుడమేరును పూడ్చేస్తున్నారు...!

పాయకాపురం : న్యూ రాజరాజేశ్వరిపేట, సింగ్‌నగర్ ప్రాంతాల మధ్య బుడమేరు కుచించుకుపోతోంది. ఆక్రమణదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల పుణ్యామాఅని ఇప్పటికే సగమైపోయింది. ప్రస్తుతం స్థానికంగా నిర్మాణాలు చేపడుతున్న బిల్డర్లు బుడమేరు కాల్వలో భవనాలు పగలగొట్టగా వచ్చిన రాళ్ళను, మట్టిని ట్రాక్టర్లతో తెచ్చి పడేస్తున్నారు. భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరదనీరు బుడమేరు నుంచి దిగువకు వెళ్లిపోతుంది. స్థానికంగా కొందరు బుడమేరు కాల్వను పూడుస్తుండటంతో భవిష్యత్తులో వరదనీరు దిగువకు వెళ్లాలంటే ఇబ్బందే.



సంబంధిత అధికారులు స్పందించి బుడమేరును రక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రతిఒక్కరిలో సేవాగుణం ఉండాలి

సత్యనారాయణపురం : ప్రతిఒక్కరిలో సేవా గుణం ఉండాలని 46వ డివిజన్ కార్పొరేటర్ పిన్నంరాజు త్రిమూర్తిరాజు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విజయ జూబ్లీ ముత్యాలంపాడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు పాఠశాలకు బుధవారం ఎనిమిది వేల రూపాయల ప్రింటర్‌ను బహుమతిగా ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో విద్యార్థులు ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విజయజూబ్లి అధ్యక్షుడు కాళేశ్వరరావు, మిరియాల వెంకటేశ్వరరావు, పూర్ణ చంద్ తదితరులు పాల్గొన్నారు.



బెజవాడకు మరో 'స్పా'...

ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీలైఫ్ :

పెళ్లిళ్లయితే బ్రైడల్ మేకప్స్... సమయం దొరికినప్పుడు బాడీ థెరఫీ... ఈ కల్చర్ బెజవాడలో కంచెపై పాదులా అల్లుకుపోతోంది. ఇప్పటివరకు మహిళలకు, పురుషులకు వేర్వేరు స్పాలు ఉన్నాయి. ఇప్పుడు పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన చుండ్రు సూర్యలక్ష్మి రోలన్స్ పేరుతో మహిళలు, పురుషులకు యూనిక్ సెలూన్‌ను ఏర్పాటు చేశారు. గురునానక్ కాలనీలో జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, కార్పొరేటర్ దేవినేని అపర్ణ, కార్పొరేషన్‌లో కో ఆప్షన్ సభ్యురాలు చెన్నుపాటి ఉషారాణి బుధవారం దీన్ని ప్రారంభించారు. ఫేస్‌మేకప్‌తోపాటు పెడిక్యూర్, మానిక్యూర్ ట్రీట్‌మెంట్‌ను వారంపాటు 30 శాతం డిస్కౌంట్‌తో అందజేస్తామని సూర్యలక్ష్మి వివరించారు.

టీడీపీ కార్యకర్త మృతికి సంతాపం

కానూరు (పెనమలూరు రూరల్): కానూరు సనత్ నగర్‌కు చెందిన టీడీపీ కార్యకర్త షేక్ షకుర్ (46) బుధవారం గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందడం పట్ల కానూరు టీడీపీ అధ్యక్షుడు దోనేపూడి రవికిరణ్ సంతాపాన్ని తెలిపారు. పార్టీ కార్యక్రమాలల్లో చురుగ్గా పాల్గొనేవాడని ఆయన మృతి పార్టీకి లోటన్నారు.

సీటు బెల్ట్ పెట్టుకోండి

సత్యనారాయణపురం : సీటు బెల్టు పెట్టుకుంటే ప్రమాదం జరిగినప్పుడు కాపాడుతుందని సీఐ సీహెచ్ మురళీకృష్ణ అన్నారు. సత్యనారాయణపురం బీఆర్టీఎస్‌రోడ్డులో సీతన్నపేట జంక్షన్ వద్ద బుధవారం సాయంత్రం కారులో సీట్ బెల్ట్ పెట్టుకోనివారికి గులాబీలు ఇచ్చి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా బె ల్టు పెట్టుకోవాలని సూచించారు. మొదటిసారిగా గులాబీలు ఇస్తున్నామని తర్వాత కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ డ్రైవ్‌లో ఎస్సై బోస్ సిబ్బంది పాల్గొన్నారు.





రోడ్డు మధ్యలో తెల్లరంగు గీతలు వేయిస్తున్న ఐలా చైర్మన్ దుర్గాప్రసాద్

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు

ఆటోనగర్ : జవహర్ ఆటోనగర్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఐలా పాలకవర్గం చర్యలు చేపట్టింది. నలభై అడుగుల రోడ్డును వ్యాపారులు ఆక్రమించి లారీ విడిభాగాలు ఏర్పాటు చేయడంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. దీనిపై ఆటోనగర్‌లోని పలు సంఘాల ఫిర్యాదు మేరకు ఐలా చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ డిస్పోజల్ సంఘం నేతలతో చర్చించి డ్రెయిన్ నుంచి ఎనిమిది అడుగులలోపు ఇరువైపులా వ్యాపారులు సామాను పెట్టుకునేందుకు కేటాయించారు. రోడ్డు ఎవరూ ఆక్రమించుకుండా తెల్లరంగు రేడియం లైన్లు ఇరువైపులా వేయించారు. దీంతో వాహనాల రాకపోకలకు ఆటంకం తీరింది.



రిక్షా అందజేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

రిక్షా అందజేత

పటమట : 11వ డివిజన్‌కు చెందిన నిరుపేద కార్మికుడు గుండు సూరిబాబుకు రూ.15వేలు విలువ జేసే రిక్షాను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సొంత నిధులతో అందజేశారు.

అశోక్‌నగర్ లోని టీడీపీ కార్యాలయంలో బుధవారం ఆయన రిక్షాను లబ్ధిదారునికి అందజేసి మాట్లాడుతూ రాజకీయాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుంటామన్నారు. కార్యక్రమం లో గొంది శివనాగేశ్వరరావు, పొట్లూరి రవీంద్ర, పేరేపి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి కొల్లు రవీంద్ర నుంచి అవార్డు అందుకుంటున్న డాక్టర్ రామకృష్ణ

ప్రభుత్వాసుపత్రి సిబ్బందికి అవార్డులు

ప్రభుత్వాసుపత్రి : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వాసుపత్రిలోని ముగ్గురు సిబ్బందికి ఆగస్టు 15న ఉత్తమ సేవా అవార్డులను మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ బి.లక్ష్మికాంతం చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. న్యూరాలజీ విభాగంలో రోగులకు మెరుగైన వైద్యసేవలందిస్తూ వివాదరహితునిగా పేరుపొందిన డాక్టర్ రామకృష్ణ మచిలీపట్నం పోలీసు పరేడ్‌గ్రౌండ్‌లో మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ వైద్యునిగా అవార్డు పొందారు. ఈ సందర్భంగా రామకృష్ణను పలువురు వైద్యులు అభినందించారు.